# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత మాస పత్రిక





Visit TFAS Home Page http://www.tfas.net ❀ June 2001 – July 2001


[redacted]

Bulk Rate
US Postage
[redacted]

Change Service Requested

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*




1096/997

తెలుగుజ్యోతి పాఠకులకు నమస్కారం .

ఏప్రిల్ 21 వ తేదీని తె.క.స. వారి ఉగాది కార్యక్రమం చాలా బాగా జరిగినది. మా ఆహ్వానం మన్నించి వచ్చి, మమ్మల్ని ప్రోత్సహించిన వారందరికి మా కృతజ్ఞతలు. 675 మందికి పైగా వచ్చిన ప్రేక్షకులందర్నీ చిన్నారుల డాన్సులు - అనిత కృష్ణ గారి కమనీయ సంగీతం, chefs-wanted నాటకం కడుపుబ్బ నవ్వించి మెప్పు పొందాయి. ఇంత చక్కని కార్యక్రమాలు- ప్రతిభావంతులయిన కళాకారులు మనకుండగా ప్రత్యేకించి ఇండియా నుంచి కళాకారులను తీసుకురావడం అనవసరమని పలువురు అభిప్రాయపడినారు.

తె.క.స. ప్రోత్సాహం తో జరిగిన 'కళాంజలి' నాట్య కళాశాల వార్షికోత్స వానికి 800 మందికి పైగా ప్రేక్షకులు వచ్చినప్పటికీ అందులో ఆంధ్రులు 5 శాతం కూడాలేకపోవడం చాలా శోచనీయం. కళాంజలి వార్షికోత్సవం మరియు Thinking-Tabala ప్రోగ్రాముల ద్వారా ఆంధ్రేతరులలో మన తె.క.స. గుర్తింపు పెరిగినది.

పాతికేళ్ళ ప్రవాసం తరవాత ప్రప్రథమం గా న్యూజెర్సీ ప్రాంతం నుంచి నలుగురు భారతీయులు అమెరికన్ రాజకీయలలోకి అడుగు పెడుతున్నారు. మన తెలుగు వాడు, తె.క.స. శ్రేయోభిలాషి శ్రీ చివుకుల ఉపేంద్ర (Mayor - Franklin township) రాష్ట్ర assembly కి పోటీ చేసి ప్రయిమరీ ఎన్నికలలో గెలుపొందారు. నవంబరులో జరుగబోయే ఎన్నికలలో ఆయన గెలుపు కోసం ఆంధ్రులందరూ ఇతోధికమయిన ధనసహాయం చెయ్యాలి. ఇది తోటి తెలుగువారిగా మన కర్తవ్యం కూడా. గుజరాతీయులందరూ పోటీలు పడి వారి అభ్యర్థులందరికీ వేలకొలదీ విరాళాలిస్తున్నారు.

జూన్ 20-30-జూలై 1 వ తేదీలలో ఫిలడెల్ఫియాలో జరిగిన తానా సభలకు 7000 మంది హజరైనారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో సంస్కృతి లోపించిందని కొందరు వాపోయినారు. తానా కార్యక్రమాలలో యువతరం కార్య కలాపాల నిర్వహణలో శ్రద్ధ బాగా లోపించినందున యువత లో నిరాసక్తత ప్రబలిందని, ఇక్కడ పెరుగుతున్న మన యువతరం ఆరోపించారు. శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణ గారు విశ్రాంతంగా శ్రమించి తానా సాహిత్య కార్యక్రమాలను రూపొందించినమాట వాస్తవం. శ్రీ గరికపాటి నరసింహారావు గారి త్రిగుణితష్టావధానం జయప్రదమై అందరి ప్రశంశలు పొందినది. కాని బహుముఖ ప్ర యాసలతో కూర్చిన "ఆగతానికి స్వాగతం" కార్యక్రమం జనాదరణకు నోచుకోకపోవడం మన దుర్దృష్టం. శ్రీ కిడాంబి రఘునాధ్ గారు రూపొందించిన తానా సావనీర్ తెలుగు పలుకు ప్రత్యేక సంచిక "సురభి" పదికాలాల పాటు పదిలంగా దాచుకోవలసిన పెన్నిధి. ప్రవాసాంధ్రులు అమెరికా వలస వచ్చి మూడు దశాబ్దాలు దాటుతున్నా స్వదేశాంధ్ర రచనలకే పెద్ద పీట వెయ్యడం కొందరిని నిరుత్సాహపరచింది.

చిన్మయామిషన్ వారి రజతోత్సవ సందర్భం గా జూలై 8-14 తేదీలలో న్యూజెర్సీ Raritan సెంటర్ లో భారీ ఎత్తున జరిగిన సప్తాహం, 4000 మంది ప్రేక్షకుల తో జయప్రదమయింది. చిన్మయా వాలంటీర్ల కార్యదీక్ష-క్రమ శిక్షణ నుంచి మనందరం చాలా నేర్చుకోవాలి.

త్రైరాష్ట్రములలో తెలుగువారందరికీ ఆహ్లాదకరంగా సెప్టెంబరు లో తె.క.స. ప్రత్యేకించి ఒక చక్కని లలిత సంగీత కార్యక్రమం (with live orchestra) జరపనున్నది. మీరందరూ వచ్చి ఆనందించి ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మా ప్రార్థన.

ఆగస్టు 12 వ తేదీ న వనభోజన కార్యక్రమం Mercer county Park లో జరగనున్నది. దానికి మీరందరూ సకుటుంబ సమేతంగా విచ్చేసి ఆట పాటలలో పాల్గొంటారని నమ్ముతున్నాం.

ఈశాన్య రాష్ట్రముల్లన్నింటికీ ప్రతినిధి గా తానా సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికవటం మీ అందరి సౌహార్ద్రతకు, స్నేహశీలతకూ నిదర్శనం. మీ అందరికీ నా కృతజ్ఞతాభి వందనములు.

త్రికరణ శుద్ధిగా నా ధర్మాన్ని ఆచరిస్తానని వాగ్దానం చేస్తున్నాను.

. . . మీ జనని.

---

**TFAS - Youth Excellence Awards**

TFAS announces youth excellence awards for member children ages 16 –24. Three awards will be given annually at the Diwali program.

The following categories will be considered:

- Academic Excellence
- Classical Dance (Indian/ Western)
- Music: Vocal / Instrumental, Indian / Western
- Sports: State Level representation
- Community Service/Political Forum (Voluntary / school guided)
- Overall Excellence (Vedic chanting, Telugu Literature, painting, Journalism, Photography, Drama etc)

Nominations are requested with personal data and brief explanation of their goals and accomplishments by Sept 15th 2001.
Mail to Murthy Bhavaraju, 1061 Vail Rd, Parsippany, NJ 07054.
The award money will be a minimum of $200.
We appreciate matching donations from members to encourage our youth.

**TFAS - support groups**

TFAS is forming support groups for women. We need Two motivated volunteers with compassion and dedication from each county who are willing to donate their time for true community service.Several young women, new arrivals from India as well as established families need support and counseling. We will focus on adjustment problems, marital problems and Youth issues that require immediate attention in our community. Interested volunteers please call : Janani Krishna 732 957 0404

## TFAS honors Dr. Thulasi Polavarapu

Dr. Thulasi Polavarapu was born in Guntur dist AP and graduated from Guntur Medical College. She has been practicing as an Obstetrician / Gynecologist in Brooklyn, NY for over 25 years. She is the founder of "ATWO" (American Telugu Women's Organization). She has donated over $250,000 to the Indo-American Cancer Institute in Hyderabad, India. She raised funds for the completion of the hospital and with the help of fellow trustees successfully completed the huge task undertaken within two years. The state of the art cancer hospital for women and children was inaugurated in June 2000 – currently working with almost full capacity. TFAS is proud to honor Dr. Thulasi Polavarapu on April 21st 2001 during the Ugadi program. She is a friend & philosopher with dedication and commitment to fight the cancer in women. Congratulations!!

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

10, Taylor Run, Holmdel, NJ 07733

# తెలుగు జ్యోతి

సంపుటి : 16 సంచిక : 9

జూన్ 2001 - జూలై 2001



**Board of Trustees 2000 &2001**

**President**
*Dr. Janani Krishna*
10, Taylor Run,
Holmdel, NJ 07733
(732) 957-0404
president@tfas.net

**Vice-President**
*Mr. Neppalli Prasada Rao,*
(732) 251-8326
vicepresident@tfas.net

**Secretary**
*Mr. Patri Raghava*
9/14,StratfordApts.
Oldbridge,NJ 08857
(732) 316-9380
secretary@tfas.net

**Treasurer**
*Mr. Thoga Viswam*
826, Inman Ave,
Edison, NJ 08820
(732) 396-4860
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Satyaveni Rao*
(973) 335-7671
annualevents@tfas.net

**Membership Services**
*Mr. Seethala Ramakrishna*
(609) 936-9195
membership@tfas.net

**Community Affairs**
*Mrs. Avatipalli Seetha*
(609) 275-2802
communityaffairs@tfas.net

**Youth Affairs**
*Mrs. Kasinadhuni Radha*
(973) 366-2177
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
*Mr.Chilumula ShanthiKumar*
(732) 389-3008
info@tfas.net

**Advisor**
**Mr. Dama Venkaiah**
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Editor:** **Kidambi Raghunath,** 1 Woodlake Drive, Piscataway, NJ 08854
Phone: (732) 463-0876 Fax: (732) 463-1221 Email: kidambi1@aol.com

**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr.Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Mr. Anantha Sudhaker Uppala


## మా మాట

తెలుగు జ్యోతి పాఠకులకు శుభాకాంక్షలు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న తానా సభల సంరంభం దిగ్విజయం గా పూర్తయింది. ఈ సభల వల్ల సాధించినదేమిటో విజ్ఞులయిన పాఠకులే నిర్ణయించాలి.. ఈ సభల గురించి డా.గవరసాన సత్యన్నారాయణ గారి వ్యాసం ఈ సంచికలో ఇవ్వడం జరిగింది. వివరాలు గ్రహించగలరు.

ఈ సభల నిర్వాహకం లో మన సంఘ సభ్యులెందరో శ్రమపడ్డారు వారందరికీ తె.క.స. తరపున మా ధన్యవాదాలు. కళలు, సాహిత్య పరంగా తానా సభల సందర్భం గా విడుదలైన సావనీర్ "సురభి" (తెలుగు పలుకు 13 వ సంచిక) సర్వాంగసుందరం గా పది కాలాలపాటు దాచుకోవలసిన పెన్నిధి గా రూపొందించిన తెలుగు జ్యోతి సంపాదకులు శ్రీ కిడాంబి రఘునాధ్, చక్కటి సాహిత్య కార్యక్రమాల్ని రూపొందించి నిర్వహించిన శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణ ప్రత్యేకం గా అభినందనీయులు.

తె.క.స. అధ్యక్షురాలు డా.జననీ క్రృష్ణ తానా రీజినల్ ప్రసిడెంట్‌గా పోటీ లేకుండా ఎన్నికైన సందర్భంగా ఆమెకు తెలుగు జ్యోతి తరఫున మా శుభాకాంక్షలు.

మనం పుట్టి పెరిగిన గడ్డ కి ఏదో చెయ్యాలని తపన పడే వారికి ఆలోచన రేకెత్తించేలా, ఆ ఆలోచనలేమీ లేకుండా బతికేసేవారికి ఆ అవసరం గుర్తించేలా చేసే కలశపూడి శ్రీనివాసరావు గారి "గతమెంతో ఘనకీర్తి కలవాడా!" వ్యాసం ఈ సంచికలో ఇవ్వబడింది. ఇది తప్పక చదివి మీ అభిప్రాయాల్ని తెలియచెప్పండి. ఈ వ్యాసంలో సూచించిన అంశాలను గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలని మనవి చేస్తూ

భవదీయుడు - దివాకర్ పేరి

## విషయ సూచిక


1. From the President .......... 3
2. మామాట ..... 4
3. తె.క.స. వార్తలు, విశేషాలు...... 5
4. "తానా 200" షరా మామూలే! .. డా.గవరసాన సత్యనారాయణ 7
5. Vinaasa .... Vivek C. Angara .... 8
6. Remembering .. చెన్నాప్రగడ.బి.రజిత...... 9
6. ఆంధ్రులెంత కాలంనుంచి వున్నారు? ... ...... 9
7. ధర్మం-అధర్మం.. బేతనపల్లి బోసు...... 10
8. గతమెంతో ఘనకీర్తి కలవాడా!... కలశపూడి శ్రీనివాసరావు. 17
9. వినాయకచవితి కధ . . . శ్రీనివాసఫణికుమార్ డొక్కా 25
10. Passing thru ..... విజయ్ పాలపర్తి 27
11. వేదన ... సంధ్యా ప్రసాద్ 27
12. బోన్సాయి వృక్షాలు ... క్రరా కార్తికేయ శర్మ 27
13. Garlic ... Dr.S.Vedavaty 29
14. Matrimonials.... 33
15. Application Form .... 33
16. గౌతమ బుద్ధుడు .... ఎన్.ఎస్.ఎన్.మూర్తి . 35
17. త్వమేవ శరణం మమ ... ధనికొండ ... 37


ముఖచిత్రం: "రాధా-మాధవీయం" - బాపు


**ADVERTISEMENT DONATIONS:** Inside Full page: $300 Half page: $175 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.



The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

మన తెలుగు కళాసమితి జీవిత సభ్యులు, మన శ్రేయొభిలాషులు అయిన శ్రీమతి శ్రీకొండ శాంతి మరియు శ్రీమతి బులుసు లక్ష్మి గార్ల ఆకస్మిక మృతి కి తెలుగు కళాసమితి, తెలుగు జ్యోతి కార్యవర్గం తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తోంది. వారి ఆత్మకు శాంతి కూర్చవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తున్నాము.

మే 5, 2001: ప్రముఖ తబలావాద్య నిపుణులు సంగీత ప్రియులు, మన సంఘ సభ్యులు శ్రీ కొచ్చర్లకోట పరంజ్యోతి గారు ఉద్యోగ విరమణ తరువాత మూడేళ్ళుగా శ్రమించి, గణిత శాస్త్ర పరంగా "తబలా" వాద ప్రయూగములను విశదీకరిస్తూ ప్రత్యేకించి ఒక సి.డి. ని రూపొందించారు. తె.క.స. ఆధ్వర్యంలో ఈ "థింకింగ్ తబలా" విడుదల సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ విద్వాంసులు శ్రీ సచ్‌దేవ్ గారు తమ వేణుగానం తో 550 మందికి పైగా ప్రేక్షకులు నిండిన సభను ముగ్ధపరచారు. శ్రీ పరంజ్యోతి గార్కి, శ్రీమతి నిర్మలా పరంజ్యోతి గార్కి తె.క.స. అభినందనలు.

మే 6, 2001: తె.క.స.సభ్యులు శ్రేయొభిలాషులు శ్రీమతి మాధవి, శ్రీ శంకరరావు పోలేపల్లి గార్ల పుత్రుడు డా.పవన్-డా.ప్రమీల ల వివాహం బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా జరిగింది. వధూవరులకు తె.క.స. శుభాకాంక్షలు.

మే 19, 2001: తె.క.స. ట్రస్టీ శ్రీమతి రాధ-శ్రీ సాంబశివరావు కాశీనాధుని గార్ల పుత్రిక చి.మాధవి భరతనాట్య రంగప్రవేశం బంధుమిత్రులందరి సమక్షం లో గురువు శ్రీమతి లక్ష్మి ఆనంద్ గారి ఆధ్వర్యంలో రమణీయంగా జరిగినది. నాట్యాభ్యాసంతో బాటు హైస్కూలు చదువులు ముగించి కాలేజీలో చేరనున్న చి.మాధవి తె.క.స. హార్దికాభినందనలు. అదే రోజున న్యూజెర్సీ వాస్తవ్యులు డా.జ్యోతి-నారాయణ పిర్లమర్ల గార్ల ప్రధమ పుత్రిక చి.ప్రీతి 16 వ జన్మదినోత్సవం బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరిగినది. చి.ప్రీతి కి తె.క.స. శుభాకాంక్షలు.

మే 26-27-28, 2001: CMANA (Carnatic Music Association Of North America) వారి రజతోత్సవ సందర్భం గా న్యూజెర్సీలో మూడు రోజులు అవిరామంగా ప్రవహించిన శాస్త్రీయ సంగీత. ఝురికి కిక్కిరిసిన ప్రేక్షకుల కరతాళ ధ్వనులకు ఆడిటోరియం మార్మ్రోగింది.

జూన్ 2, 2001: తె.క.స. సభ్యులు ప్రముఖ నాట్యకళాకారిణి శ్రీమతి సుధ దేవులపల్లి గారి "కళాంజలి" నాట్యకళాశాల 5 వ వార్షికోత్సవం 1000 మంది ప్రేక్షకులతో కిక్కిరిసిన ఆడిటోరియంలో భారీఎత్తున జరిగినది. నాలుగు గంటల కాలం విరామంలేకుండా రంగురంగుల వస్త్రధారణతో రకరకాల నృత్యాలు రమణీయంగా ప్రదర్శించిన మన చిన్నారులకు స్వల్పకాలం లోనే ప్రఖ్యాతిగాంచిన కళాకారిణి శ్రీమతి దేవులపల్లి సుధకు తె.క.స. ప్రత్యేక అభినందనలు.

జూన్ 3 2001: తె.క.స.సభ్యులు శ్రీమతి విజయ-శ్రీ సుబ్బారావు గార్ల పుత్రిక డా.లక్ష్మి వివాహం డా.నారాయణన్ తో బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా జరిగింది. వధూవరులిద్దరూ తమకిష్టమైన పాటలను సి.డి.లో పొందుపరచి అతిధులకు అందించారు. డా.లక్ష్మి-డా.నారాయణన్ దంపతులకు తె.క.స. శుభాకాంక్షలు.

జూన్ 29, 2001-జూలై 1, 2001: ఫిలడెల్ఫియాలో తానా మహాసభలు - సాంస్కృతిక కార్యక్రమాలు ఘనం గా జరిగాయి. 7000 మందికి పైగా వచ్చిన వారిలో 20 శాతం యువతరం వున్నారు. యువతరం కార్యకలాపాల నిర్వహణలో దక్షత లోపించినదని, సాంస్కృతిక కార్యక్రమములు తెలుగు సంస్కృతికి దూరం అవుతున్నవని యువతరం తమ అసంతృప్తిని వెలిబుచ్చారు.

జూలై 7, 2001: తె.క.స. సభ్యులు శ్రీ కొచ్చెర్లకోట కృష్ణ గారింట జయప్రదంగా జరిగిన సారస్వత సదస్సులో తానా సభలకని విచ్చేసిన ఇంద్రగంటి శ్రీకాంత శర్మ - జానకీబాల దంపతులు శ్రీ గరికపాటి సుబ్బనరసింహ శాస్త్రి (పౌరాణిక నాటక చక్రవర్తి),డా.డి.ఎస్.ఎన్.మూర్తి-ప్రొఫెసర్, థియేటర్ ఆర్ట్ మరియు జి.బి.రామకృష్ణ శాస్త్రి (ఏకపాత్రాభినయనం) పాల్గొని -తమ ప్రతిభతో సభను రంజింపచేసి, అందరి అభిమానాన్ని చూరగొన్నారు.

జూలై 14, 2001: తె.క.స. సభ్యులు డా.లక్ష్మి - ప్రేమానంద్ నందివాడ గార్ల 20 వ వివాహ మహోత్సవం - వారి ప్రధమ పుత్రిక చి.రాణి హైస్కూలు గ్రాడ్యుయేషన్ - బంధుమిత్రులందరి సమక్షంలో ఘనంగా జరిగింది. డా.లక్ష్మి-ప్రేమానంద్ దంపతులకు , చి.రాణికి తె.క.స. శుభాభినందనలు.

ప్రముఖ సినీ దర్శకుడు, నాటక ప్రయోక్త శ్రీ జంధ్యాల, సంగీత దర్శకుడు - సినీ రంగాని కే "మామ" అయిన శ్రీ కే.వి.మహదేవన్ , ప్రముఖ సినీ నిర్మాత దర్శకుడు కె.ప్రత్యగాత్మల మృతి కి తెలుగు కళాసమితి - తెలుగు జ్యోతి తమ ప్రగాఢసంతాపాన్ని తెలియజేస్తోంది. తెలుగు సినీ పరిశ్రమ లో వీరు లేని లోటు తీర్చలేనిది.

భగవంతుడు వీరి ఆత్మలకు శాంతి చేకూర్చు గాక!

(మన సభ్యులలో ఎవరికయినా పదిమందితో పంచుకునే వార్తలేమయినా వుంటే మన సంస్థ అధ్యక్షులకు తెలియజెయ్యండి. అవి ఈ శీర్షికన ప్రచురిస్తాం.)

Shanti Srikonda, 59, passed away on Monday, June 11, 2001, at Valley hospital in Ridgewood, NJ. She was born on December 27, 1941 in Gadwal, India.

She is survived by her husband Satyam Srikonda, Sons Sashidhar, Sanjay and Susheel, daughter-in-laws Vijaya Lakshmi, Alana and Susan. She has a grand daughter Raina, as well as extended family living in India.

Mrs. Srikonda came to US in 1970 with her husband and three young sons. They settled in Hawthorne NJ and she became quickly active in the community through her children and family business, Shanti Travel owned and operated by Srikondas since 1972.

Over the years, Mrs. Srikonda was active in Hawthorne school's PTA and Boy scouts of America. A devoted Hindu Mrs. Srikonda attended the Hindu temple in Flushing, N.Y. She was also avid gardener, well known for her beautiful roses. Mrs. Srikonda was educated at the college of Integrated Medicine in Hyderabad, India.

In Lieu of flowres, the family would like donations to be made in Mrs.Srikonda's name to be sent to the Hindu temple in N.Y.

# IMMEDIATE
# CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT,
GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

# తానా 2001 ' షరా మామూలే!

డా. గవరసాన సత్యనారాయణ

ఫిలడెల్ఫియా ఎండలు మన విజయవాడ ఎండలకి ఏమీ తీసిపోవని తానా 2001 సభలకు వెళ్ళినపుడు తెలిసింది. ఎనిమిది నిమిషాలు నడచి ఫిలడెల్ఫియా కన్వెన్షన్ సెంటర్ చేరుకున్నాం. ఎనిమిది నిమిషాలు అని ఎందుకన్నా నంటే తానా వారు ప్రకటించిన పత్రం లో నాలుగు నిమిషాలు నడిస్తే సెంటరును చేరుకోవచ్చు అని వ్రాసారు. లేదా మా ఆవిడ పెళ్ళినడకలు నడిచి వుండచ్చు.

చదువరులకు హెచ్చరిక: ఇది తానా సభల సమగ్ర సమీక్ష కాదు. ఎవరైనా సమగ్ర సమీక్ష అని వ్రాసారంటే ఆ వ్యక్తి కృష్ణావతారం ఎత్తి వుండాలి. ఒకేవ్యక్తి ఒకేసారి జరిగే నాలుగు సభల్లో ఎల్లా వుండగలడు? నా కర్ణాలకు వినిపించిన గుసగుసలే అక్షర రూపంలో పెట్టాను. సభలో పెద్దల గురించి వూదిన బాకాలు, పెద్దలు చెప్పిన ప్రవచనాలు తానా పత్రికలో పడగలవు. కనిపించిన వారందరినీ అడిగాను సభల గురించి. న్యూజెర్సీ నుంచి వచ్చిన శ్రీనివాస్ ఇది ఒక పెద్దపార్టీ అన్నాడు. పెన్సిల్వేనియా రాష్ట్రం నుంచి వచ్చిన నడివయస్సు వనిత సభలకు ఎందుకు వస్తామండీ? పదిమంది స్నేహితుల్ని కలసుకోవటానికి- బంగారు నగలూ, చీరలూ కొనుక్కోవటానికి అని నిక్కచ్చి గా చెప్పింది.

శుక్రవారం సాయంత్రం, జూన్ 29వ తేదీని అవార్డు బాంక్వెట్ కి వెళ్ళినావిడ ఇస్తినమ్మా వాయినం-పుచ్చుకుంటినమ్మా వాయినం అని పెద్దవాళ్ళు చిన్నవాళ్ళకి అవార్డులు ఇచ్చి, చిన్నవారిని పెద్దవారిగా మార్చేశారు. ఈ తంతు జరిగే సమయంలో భోజనం పెట్టి అదనంగా చార్జీలు వసూలు చేశారు. బాహాటంగా జరిపి అవార్డులు అందిస్తే, అవార్డు ఎంపిక రహస్యం బట్టబయలు అవుతుందని సభలో గుసగుసలు వినిపించాయి.

జూన్ 30, 2001 ఉదయం 9 గంటలకు సభ ప్రారంభం కావాలి. సభా వేదికపై మైకులు, మనుషులు కనిపించలేదు. 9.37 నిమిషాలకు ఇనాగరల్ ఫంక్షన్ ప్రారంభం అయింది. రామోజీరావు గారు ముఖ్య అతిథిగా చక్కటి ఉపన్యాసం ఇచ్చారు. భారతదేశ చరిత్రలో పేరు పొందిన నాయకుల మాటలను పువ్వుల్లా మాలకట్టి , ఆ మాలతో సభికులను ఆకట్టుకున్నారు. మాటలకేగానీ సువాసన వుంటే ఆ సుగంధం సభా ప్రాంగణం అంతా వ్యాపించి వుండేది. నాకు నచ్చిన మాట చెప్పారు. నాకు స్ఫూర్తినిచ్చిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు "ఆజాద్ హింద్ ఫౌజ్" ను స్థాపించి , యువకుల శక్తి సామర్థ్యములు ఉపయోగించి బ్రిటిషు వారి వలస పాలన పై దండెత్తారు. అటువంటి సంస్థ ఈనాడు అవసరం అని శ్రీ రామోజీరావు చెప్పారు. దేశానికి రాజకీయ స్వాతంత్రం వచ్చింది కాని ఆర్థిక స్వాతంత్రం రాలేదని, అందుకు యువకులు కృషి చెయ్యాలని చెప్పారు. నా వెనుక వరుసలో నుండి గుసగుసలు. "ఈయన యువకుడి గా ఎంతో డబ్బు గడించాడు కదా, ఏదైనా దేశానికి ఉపయోగపడే ధర్మ సంస్థను ఏర్పరచినాడా? ఫోర్డు ఫౌండేషన్, రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ లేదా మెలిండా అండ్ బిల్ గేట్స్ ఫౌండేషన్ వంటివి ఎదైనా ఒకటి రామోజీ రావు ఫౌండేషన్ లాంటిది స్థాపించాడా?"

రామోజీరావు గారు ఎక్కడకు వెళ్ళినా, బెల్లం చుట్టూ చీమలు ఎల్లా చేరతాయో, అలానే చాలామంది డెలిగేట్లు, పెద్ద బాడ్జీలు పెట్టుకున్న తానా నాయకులు, బేడ్జీలు లేని వినాయకులు ఆయన చుట్టూ తిరిగారు. అదే సభలో మరొక వింత జరిగింది. ఆంధ్రప్రదేశ్ లో రెండవ పెద్దపట్టణం అయిన విశాఖ నగరానికి మేయర్ గా ఎన్నికయిన శ్రీమతి రాజాన రమణి (కాంగ్రెస్) సభలో అడుగిడినప్పుడు ఆమెను పలకరించినవారే లేకపోయారు. ఆమె ప్రసంగించవలసిన గది నంబరు ప్రోగ్రాం పత్రంలో వ్రాసినదికాదు. ఆమెకు చెప్పకుండా వేరే గదిలో సభ ఏర్పాటు చేసారు. ప్రసంగించవలసిన గది కోసం ఆమె వెదుక్కుంటూ పోతూంటే, జాలిపడ్డ స్త్రీలు ఆవిడకు దారి చూపించారట. ఈ నిరాదరణను తట్టుకోలేక శ్రీమతి రమణి అనుకున్న తేదీకి ముందుగానే సభ విడచి వెళ్ళిపోయారని తెలిసింది.

మరో ఆసక్తికరమైన విషయం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు లైవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తానా సభికులను ఉద్దేశించి మాట్లాడారు. దానికి జవాబుగా తానా అధ్యక్షుడు నాదెళ్ళ గంగాధర్ "తానా ఫౌండేషన్" ద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇదంతా 'హైటెక్' తీరు. తానా సభల రిజిస్ట్రేషన్ కౌంటర్ల దగ్గర తానా వలంటీర్లు మాత్రం 'లోటెక్' తీరులో కంప్యూటర్ వాడకుండా కాగితాలపై వ్రాసివున్న జాబితాలను చూసి బేడ్జీలను ఇచ్చారు. అమెరికా అంతా తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు పోయి కంప్యూటరీకరణ చేస్తున్న తరుణంలో తానా సభలలో మాత్రం వారి శక్తి-యుక్తులను ఉపయోగించుకోలేదు.

రిజిస్ట్రేషన్ కౌంటర్ల దగ్గర జనం బారులుతీరి నిలబడ్డారు. మా ముందు ఇద్దరు బాలికలు నిలబడ్డారు. ఆరేళ్ళ పాపను "మీది ఏ ఊరు?" అని అడిగాను. ముద్దుగా సమాధానం చెప్పింది "లలిత" అని. ఆమె చెల్లెల్ని అదే ప్రశ్న అడిగాను. ఆ చిన్నారి అందికదా "రోజా" అని. వాళ్ళ అమ్మ కంగారుపడి "న్యూజెర్సీ అని చెప్పండర్రా" అని హెచ్చరిక చేసింది. తానా సభల్లో కార్యక్రమాలు సగభాగం ఆంగ్లభాషలో జరిగాయి. పేరుకి "తెలుగు సంఘం" అయినా వ్యవహారం మాత్రం "ఇంగ్లీషు" లోనే జరుపబడింది.

శ్రీ గరికపాటి నరసింహారావు గారి "త్రిగుణిత అష్టావధానం" ఆసక్తికరంగా జరిగింది. శ్రీ కాశీనాధుని మహేశ్వర ప్రసాద్ గారు, ఆయన సతీమణి, పుత్రుడు, భృత్యుడు, అనుచరులు పృచ్ఛకులుగా పాల్గొన్నారు. వారి సరసన హేమాహేమీలయిన శ్రీ ప్రసాదరాయ కులపతి వంటివారు కూడా వేదికను అలంకరించారు. ఒక పృచ్ఛకుడు సమస్యను అవధానికి ఇచ్చేముందు, నిర్భయంగా ఇల్లాచెప్పాడు "నాకు తెలుగు రాదు. ఇక్కడ కూర్చునే అర్హత నాకు లేదు. అయినా శ్రీ కాశీనాధుని వారు కాగితం ఇచ్చి చదవమన్నారు." మరో పృచ్ఛకుడు "రోమ, శ్యామ, కామ. . . " వంటి సంస్కృత పదాలు ఇచ్చి అచ్చ తెలుగు లో పద్యం చెప్పమన్నాడు. అందుకు అవధాని స్పందించి "సభకు వచ్చేముందు చదువుకు రావాలి. సమస్యాపూరణం కష్టసాధ్యం కావాలి గాని , అసాధ్యం కారాదు అవధానికి" అని చీవాట్లు పెట్టారు. భాష పై పటుత్వం , భావ ప్రకటనలో గాంభీర్యం, సున్నితమైన హాస్యం, అవధాని గారు పూరించిన పద్య పాదాలలో వ్యక్తం అయ్యాయి. అవధానాన్ని తిలకించిన వారు ధన్యులు. అవధాని ధారణ శక్తి సముద్ర సమానం.

పిల్లల పాటలపోటీలు , నృత్యపోటీలు బాగా జరిగాయని వినికిడి. అయితే గుజరాతీ పిల్లలను తెలుగు పిల్లలతో జతపరచి పోటీలలో దించిన ట్లు చెప్పుకున్నారు. నాట్యం చెయ్యడానికి భాషతో పని లేదనుకోండి.

సలాది మహేష్ బిజినెస్ సెమినార్ ను సమర్థవంతం గా నిర్వహించారు. శ్రీమతి శోభారాజ్ గారు అన్నమయ్య కీర్తన లను బాగుగా పాడేరని వినికిడి. సినిమాతారలిచ్చిన ప్రోగ్రాం గురించి వేరే చెప్పాల్సిన పని లేదు. ఆ ప్రోగ్రాం చూడ్డానికే సగం పైగా డెలిగేట్లు తానా సభలకు వస్తారు, వచ్చారు.

వంటలకు తప్పు పేర్లు వ్రాసినా (వడ్డించేవాళ్ళకు తెలుగు రాదు) వంటకాలు మాత్రం రుచిగా వున్నాయి. అందుకు విజయసారధి కొసరాజు గార్కి, వారి బృందానికి ధన్యవాదాలు. కాలంతో పాటు కాలగర్భంలో కలసిపోని జ్ఞాపిక "సురభి" తెలుగు పలుకుల సావనీర్ గా "సురభి" ని కూర్పు చేసిన డా.కిడాంబి రఘునాధ్ కి అందరూ అభినందనలు తెలుపవలసిందే

"తానా 2001" సభల తీరును "ఫంక్షనింగ్ ఎనార్కీ" గా పేర్కొనవచ్చు. లేదా పెద్ద పార్టీగానో లేక మరిడమ్మ తీర్థంలాంటి తిరునాళ్ళగానో భావించవచ్చును. రాబోయే తిరునాళ్ళు శాన్‌ఫ్రాన్సిస్కోలో 2003 సం వత్సరంలో జరుగుతాయట. వస్తారా తిరున్నాళ్ళకి? .

## Vinaasa (The Destroyer)

Vivek C. Angara

Once there was an young and fiery elephant called Rudradev who did not believe in Gods, and thought they were not real. He also thought that animals were the supreme beings. He did not like his name given by his parents. His parents wanted him to shine like moon and become powerful like Shiva. Contrary to his parents expectations, Rudradev disliked his name because it reminds him of an idol worship and some God's name.

He became mischievous and terror to his friends and neighbors. Since he is strong and arrogant by his brute force, his friends and neighbors maintained distance from him. He used to believe that brute force is the only one that gets him respect and following. He disliked worshipping to gods and other Natural objects for good luck and victories. Whenever his friends prayed to God, he would scold them. His friends thought one day Rudradev would learn his lesson for not having humility and respect for others. Surely, he would destroy himself with his arrogance of his brute force and lack of listening. However, no one dared to talk to him about it. They were all scared of his anger and stubbornness with voilent reactions. Rudradev thought that he was not getting the respect he deserved and his friends were ignoring him. He thought if he could destroy the statues of the gods, his friends would obey him and respect him.

One day he was wandering in the forest and came across a big statue of Nata Raja and Ganesh. He said, "Why should there be statues of these big phonies?" Therefore, he decided to destroy these holy statues with his brute force. He charged into Nata Raja, but he fell back. So next, he charged into Ganesh, but again fell back. Again, he tried to knock down Nata Raja, but fell back. Again he tried to knock down Ganesh, but this time he landed on his ax, and therefore, one of his tusks was cut off.

He finally realized that his brute force was not working. He realized his mistake and felt ashamed of himself for his ignorance and disrespect of his parent's advice. He quickly remembered his mother's morning prayers. But, it was too late for him. Before, he started his prayers, he collapsed and died. His friends watching from the distance felt sorry for him but could not do anything to save him. Ever since then, he was known as Vinaasa.




"You *had* to buy the cheap automobile navigation system!"

NIRMALA AKKAPEDDI, MD

Board Certified Internist

**855 ROUTE 10 EAST, Suite#102**
**Randolph, NJ 07869**
**(973) 927-7800**

Evening & Weekend
Appointments Available

*Most HMOs are Accepted*

On Staff at
**Morristown Memorial Hospital**



**For all your beauty needs:**

Facials, Waxing, Threading, Haircuts
Treatment include Galvanic
(for dry skin, spots)
High frequency (for dandruff, pimples),
Brushing
(for deep cleansing, spots, oily skin)

**Call Shamla at (732) 238-1914**

**Very reasonable prices**

*Located in East Brunswick*

## Remembering a legend...

**Chennapragada B. Rajita**

Several months ago I brought my daughter home from the hospital after her birth. My mother greeted me at the door. It was comforting having her there, but I realized later that when I was born, my mother's own mother was unable to be here in the US, in the same capacity. My mother then reminded me that she had a surrogate mother there for her at that time – Lakshmi Bulusu. I found out at Ms. Bulusu's sad passing on May 8 at the age of 73, that she was exactly my Ammamma's age. I then reflected upon the life of this woman who influenced me from the time of my birth, and is still affecting the way in which I think and live.

Lakshmi "Aunty," as most of us in my age group knew her, was a legend in her own time. She hailed from greatness as the daughter of the famous Telugu lyricist Malladi Rama Krishna Sastry and Venakataramanamma. It was from there her vivid interest in both Western and Eastern music, writing, and, in particular, the study of Telugu literature bound forth. She was a Life Member of Telugu Literary and Cultural Associations (TLCA) and was one of their first Trustees, Telugu Fine Arts Society (TFAS), and Carnatic Music Association of North America (CMANA).

Lakshmi Aunty was pioneer in many ways. As a single Indian woman, she left India on her own and came to the US in the 1950s for higher education in Sociology at Columbia University. She didn't remain on her own for long, however, marrying

Dr. Suryanarayana Bulusu. As a couple married for over 40 years, the two were role models for the faith, devotion, and the partnership that is marriage. They both welcomed many individuals into their home and helped "jump start" so many lives in the US and India. Both of them were very generous in supporting education and the fine arts by financial contributions. There was no doubt that Lakshmi Aunty immensely missed her husband who passed away three years ago.

Lakshmi Aunty's humanity was not just evident amongst her family and friends. She was a supporter of underdogs; she dealt closest with those most dearest to her, the mentally ill. Some of those who had been touched by Lakshmi Aunty's generosity had no one else but her to turn. I saw this humanity firsthand. Like many young people who came into Lakshmi Aunty's life, I was asked by her to spend some time on the wards of the Greystone Park Hospital in which she dedicated not only her professional life, but her personal crusades as well. There I saw what a dogged advocate she was and a persistent healthcare professional. She went on to become the founding member of many advocacy organizations for not only the mentally ill, but other groups who needed a bit of a hand up. In my own small way, I was inspired to dedicate my career to the health and well being of the community.

It's no wonder that Lakshmi Aunty was the one that friends, family, and relatives turned to for guidance, support, and, at times, a shoulder to cry on. She lived her life to care for and comfort others without sacrificing her own identity and independence. I am glad that my own daughter was able to be touched in the same way that I was. Lakshmi Aunty will surely be missed, but her legend lives on.

---

## ఆంధ్రులెంత కాలంనుంచి వున్నారు?

(మూలం: www.teluguone.com)

క్రీస్తు పూర్వం వెయ్యి సంవత్సరాల నాటిదైన ఐతరేయ బ్రాహ్మణంలో ఆంధ్రుల ప్రస్తావన మనకు మొట్టమొదటగా కనిపిస్తుంది. ఆంధ్రులమని మనకు పేరెందుకు వచ్చిందో వివరించే అనేక గాథలు వాడుకలో ఉన్నాయి. ఐతరేయ బ్రాహ్మణంలో వివరించిన కథ ప్రకారం ఆంధ్రులు విశ్వామిత్రుని సంతతకి చెందినవారు. రామాయణ, భారతకాలం నాడు ఆంధ్రదేశం ఉన్నదనడానికి సాక్ష్యాలున్నాయి. రాముడు అరణ్యవాస కాలంలో నేటి భద్రాచలం సమీపంలోని పర్ణశాల వద్ద నివసించాడని ఆస్తికుల విశ్వాసం.

ఈ విశ్వాసానికి బలాన్ని చేకూర్చే కొన్ని ఆధారాలూ లేకపోలేదు. మహాభారత యుద్ధ కాలంలో ఆంధ్రులు కౌరవుల పక్షాన పోరాడారని కొన్ని లిఖితపూర్వక ఆధారాల ద్వారా తెలుస్తోంది. "ఆంధ్ర, సింధు, చేది, చోళ, పుళింద, పుండ్రక, ఆభీర, సౌవీర సౌరాష్ట్ర, మహారాష్ట్ర, విదేహ, విదర్భ, ద్రవిడ, దశార్ణ, కర్ణాటక" తదితర దేశాలు మహాభారత కాలంలో ఉన్నాయని భీష్మపర్వం ప్రథమాశ్వాసం నుంచి గ్రహించవచ్చు . ధర్మరాజు చేసిన రాజసూయ యాగంలో భాగంగా సహదేవుడు ఆంధ్రరాష్ట్రాన్ని కూడా జయించినట్లు పేర్కొన్నారు.

"దూతైదూతరావై చక్రే కరంచైనా సదాపయ
పౌండ్రాంశ్చ ద్రవిడాంశ్చైవ సహితాంశ్చ్రుడ్రు కేరళైః
ఆంధ్రాం స్తాలవనాం శ్చైవ కళింగానుష్ట్ర కర్ణికా
అటవీంచ పురీం రమ్యాం య అవనానాం పురంతధా "

మహా భారతంలోని సభాపర్వంలోని ఈ పద్యంలో ఆంధ్ర ప్రస్తావన స్పష్టంగా కానరావడం గమనించవచ్చు. ఇవేకాక సభాపర్వంలోని నియంత్రిత రాజానుగమనం, భీష్మపర్వంలో కూడా ఆంధ్ర ప్రస్తావన ఉంది. అయితే కాలానుగుణంగా వచ్చిన మార్పులను దృష్టిలో పెట్టుకుని కొందరు రచయితలు ఆంధ్రదేశాన్ని భారత, రామాయణాలలో జొప్పించారని, నిజానికి దక్షిణ భారతదేశంలో ఆనాడు నిర్జనారణ్యమే తప్ప ఆంధ్ర, కర్ణాటక కుంతలాది జనపదాలు లేవని కొందరు విమర్శకులు వాదిస్తున్నారు. విమర్శకుల వాదన ఎట్లా ఉన్నా భారతదేశ చరిత్రలో అనాది నుంచీ ఆంధ్రదేశం భాగంగానే ఉన్నదని గట్టిగా చెప్పచ్చు.

# ధర్మం - అధర్మం (ముగింపు)

బేతనపల్లి బోస్, Fairlawn, NJ

ఆలోచిస్తున్న రీటాతో ''బాధతో కూర్చుంటే శరీరం జిడ్డుకడుతుంది. మనస్సు మొద్దుబారుతుంది. స్నానంచేస్తే మనసు, శరీరం రెండూ తేలికవుతాయి.'' అని బలవంతంగా బాత్‌రూమువైపు తీసుకెళ్ళాడు రాబర్టు. బయటికివెళ్ళి కొద్దిసేపట్లు వస్తాను, నువ్వు రెడీ అవ్వు అంటూ బాత్‌రూము తలుపు మూశాడు.

స్నానం చేసి, గుండెలవరకూ టవల్ చుట్టుకొని, బాత్‌రూమ్‌నుండి బయటకు వచ్చిన రీటాకు, ఇంతకుముందు బెడ్‌గా వున్నది, సోఫాగా కన్వర్టుచేసి వుండటం గమనించింది. అందులో ముదురు ఆకుపచ్చతో, అంచులు ఎంబ్రాయడరీ చేసివున్న, లేత ఆకుపచ్చరంగు చూరీదార్ పెట్టివుంది. అది తీసుకుని వాకిన్ క్లాసెట్‌లోకి వెళ్ళింది. కంటికి రెప్ప, తలలో నాలుక అంటే రాబర్ట్‌నే చెప్పుకోవాలి. ఎవరు ఇతను! ఎవరూ చెప్పకుండానే, పిలిచినట్లుగా, ఎప్పటికప్పుడు ఆపద్బాంధవుడిలా వస్తాడు. బట్టు వేసుకొంటూ, ఈ డ్రెస్సు తను ఇండియానుండి వచ్చినప్పుడు, వేసుకుని వచ్చినది ఎందుకు పెట్టినట్టు! తల దువ్వుకుంటూ, రాబర్టు గురించే ఆలోచిస్తుంది. మొదటిసారిగా టెలిఫోను నేర్పించినవాడు, షాపింగు టిప్స్ చెప్పినవాడు, అల్లరికథలు చెప్పేవాడు, అమెరికా వింతలు చెప్పేవాడు, ఎవరని ఇతను?. తోడువుంటే నీడలా వుండగలవాడు. జీవితంలో కష్టం అనేది వుందా అన్న ఆశ్చర్యం కలిగించేవాడు. రాబర్టు అండ ఎంతో హాయిగావుంది. ఎవరని ఇతను?.

అంతలో రాబర్టు వచ్చాడు. బేగ్ టేబిల్ మీద పెడుతూ, ''రీటా, గ్రీన్ అంటే నేచర్ కలరు. ఎంతచూసినా కళ్ళు అలసిపోవు. ఇదే డ్రెస్సులో నీవు ఇండియానుండి వచ్చావు. నువ్వు ఒక చిన్న సంపెంగపువ్వయితే, ఈ బట్టలు నిన్ను కప్పే ఆకులు. ఎంతచూసినా చూడాలనే వుంటుంది'' అంటూ బేగ్‌లోనుండి రెండు ఎర్ర గులాబీలు తీసి చేతికి ఇచ్చాడు. జేబులోనుండి సన్నని బంగారపుగొలుసు వేశాడు. దానికి ఆర్ అన్న పెండెంటు వుంది. అది రీటా మెడలో వేశాడు. గ్రీటింగ్ కార్డు ఇచ్చి హేపీ బర్త్‌డే అంటూ చేయి ముందుకు జాపాడు. అనుకోకుండానే రీటా చెయ్యి రాబర్టు చేతిలో వుంది. రీటా శరీరం, మనసు క్షణంసేపు వణికాయి, ఆ స్పర్శకు. బంగారపు గొలుసు చూసిన రీటా కళ్ళు క్షణంసేపు మెరిశాయి. శామ్యూల్ జ్ఞాపకం వచ్చాడు. పెళ్ళిచేసుకునేదానికి ఇండియా వచ్చాడు. మొదటిరాత్రి, కొంగుకు బంగారం కట్టాడేమో చూసుకొంటే - నేను నిన్ను గారంగా చూసుకుంటాను. అదే నీకు బంగారం అన్నాడు. గారం, బంగారం హుష్‌కాకి అయిపోయాయి. చివరికి మిగిలింది ఏమిటి?

క్రమంగా, మూడాఫ్ అవుతున్న రీటానే చూస్తూ, కమాన్, కమాన్, ఓపెన్ ది కార్డ్ అంటూ మూడ్ మార్చాడు. బాగ్‌లోనుండి, కాపచీనో, డేనిష్‌లు బయటికి తీశాడు. తీయనిపెదవులకు తీపి అంటూ రీటా ముందు పెట్టాడు.

ఓపెన్‌చేసిన కార్డులో ''టు బి లవ్డ్ - బి లవబుల్ - విత్ లవ్ రాబర్ట్'' అని వుంది. 'యు ఆర్ వెరీ లవబుల్ టు మి' అంటూ చిలిపిగా నవ్వాడు. జవాబుగా రీటాకూఖా నవ్వింది చిన్నగా.

మొదటిసారి కాపచీనో బాగుంది అంటే గుర్తుపెట్టుకొని అదే తెచ్చాడు. కాఫీ తాగుతూ నా బర్త్‌డే అని నీకు ఎలా తెలుసు? అంది కుతూహలంగా.

మనసువుంటే మార్గం వుండదా? అన్నాడుకానీ, ఎలా తెల్సిందో చెప్పలేదు. ''రీటా, కారణం ఏదైనా ఆడవాళ్ళకు వాళ్ళ భర్తలమీద కోపం వస్తే ఏంచేస్తారు?'' రాబర్టునే చూస్తోంది జవాబు చెప్పకుండా. 'మాటలతో సాధిస్తారు, అలా లేనప్పుడు కొద్దిరోజులపాటు పుట్టింటికి వెళ్తారు అవునా?'' అవునన్నట్టలు చూసింది.

అందరిలాగానే, నీకు కూడా కొంచెం గాలిమార్పు, స్థలం మార్పువుంటే మనసూ, శరీరం రెండూ సంతోషపడతాయి. ఏమంటావు?''

ఎవరూలేని తను ఎక్కడకని వెళ్ళగలదు? ఎవరిదగ్గరకు వెళ్ళగలదు? అయితే ఎక్కడికి వెళ్ళేది? అంది కాస్త నిరుత్సాహంగానే.

రాబర్టుమాత్రం వుత్సాహంగా, మన పొరుగుదేశం కెనడా వెళ్తే బాగుంటుంది. న్యూయార్కుకు నయాగరా ఎక్కువదూరంలోలేదు. నయాగరా వాటర్‌ఫాల్స్ గురించి నీకు కథ చెపుతాను విను.

''భగీరథుడు తపస్సుతో శివున్ని మెప్పించి, గంగను తన సిగనుండి భూమిమీదకు వదలవలసిందిగా వరం కోరాడు. అలా భగీరథుడు ముందు, వెనుక గంగ దాదాపు భూమివరకు వచ్చేసిన తరువాత, గంగను ఆపి, తల్లీ, మా పెద్దలు కొందరు అమెరికాలోను, ఇంకా ఎక్కువమంది పెద్దలు కెనడాలోనూ పరమపదించారు అన్నాడట. అందుకు గంగ స్పందించి అయితే నేను రెండుపాయలుగా చీలి, ఒక పాయ అమెరికన్ ఫాల్స్‌గాను, రెండోపాయ కెనేడియన్ ఫాల్స్‌గా ఉరుకుతాను అన్నదట.''

రీటా ఈ కథాపైపరీత్యానికి నవ్వుతూ ఇంకా అన్నది.

'వింతలన్నీ నయాగరాతో ప్రారంభమవుతాయి. ఉరుకుతున్న జలపాతం చూడాలి. చెవులు దిబ్బళ్ళు వేసే దాని హోరు వినాలి, ఎగిరివచ్చే నీటితుంపర్లలో ఒళ్ళు ఝల్లుమనేలా తడిసిపోవాలి. గాలిలో చల్లదనం, తాజాదనం అనుభవించాలి. నేచర్స్ క్రియేషను మనిషికి రిక్రియేషన్ అన్నట్లు, మెయిడ్ ఆఫ్ ది మిస్టు చోటు ఎక్కి, ఆకాశగంగ లోయలోని భూమిని కలుసుకొని పరవశించిపోయే సంగమదృశ్యం చూడాలి, నీలంగా ప్రవహించే నయాగరా, పైన నీలాకాశం రెంటికి మధ్య పక్షిలా ఎగిరే భావన కలుగుజేసే స్పానిష్ ఏరోకార్ ఎక్కాలి. ఆనందించాలి. రాత్రివేళల్లో గంగాదేవి రంగురంగుల చీరల్లో పరవశించిపోయే దృశ్యం చూడాలి. ఇంకా ఉన్నాయి. ఫ్లోరల్ క్లాక్, నలభై అడుగుదుల వ్యాసంతో మెట్లు మెట్లుగా కట్టిన సిమెంటు కట్టడం, గడియారపు మూడుముళ్ళు కలిసినచోట, మధ్యలో తెల్లపూలతో గుండ్రని పీసు. దానిని అనుకుని ఎర్రపూల స్టారు. ఐదుముఖాల స్టారును కట్ చేస్తున్నట్లు ఐదు పచ్చపూలవృత్తాలు. అక్కడనుండి అంచులవరకూ ఎర్రపూలు, చుట్టూ నిముషనిముషానికి తెల్లపూలు పన్నెండు గంటలకు సరిపోయేటట్లు నయాగరాపార్క్స్ అన్న పూల అక్షరాలు - వెరసి భూమికి జానెడెత్తులో ఉండే మొత్తం పదహేనువేల వయేలా చెట్లు. రంగురంగుల రంగవల్లిలా చూడముచ్చటైనది. తప్పక చూడవలసిందే. అక్కడ చూడవలసిన విషయాల్లో మరొకటి వాక్స్ మ్యూజియమ్స్. ప్రపంచానికి ముఖ్యులైన రాజులు, వారి కుటుంబసభ్యులు, ప్రపంచనాయకులు, ఆర్టిస్టులు,

సైంటిస్టులు ఇంకా ఎంతోమందిని సజీవమూర్తుల్లా ఒకేవేదిక మఈద సమావేశపరచిన ఘనత వాక్స్‌మ్యూజియం వాళ్ళదే.

మ్యూజియమ్ మాటవచ్చింది గనుక మారిలిన్ మన్రోకథ నీకు చెప్పాలి. రవిగాంచనిచోట కవిగాంచున్ అన్న నొటేషన్ విన్న వాయుదేవుడు, నాన్సెన్స్, రవేమిటి, కవేమిటి అంటూ కాలుగాలిన పిల్లిలా అటూ ఇటూ తిరుగుతున్నాడట. అదే టైమ్‌కి సెవెన్ ఇయర్ ఇచ్ అన్న సినిమా జరుగుతుందట. అందులో హీరోయిన్ మారిలిన్ మన్రో. వాయుదేవుడికి ఠక్కున ఒక ఐడియావచ్చి ఫ్యానుగాలిలా మారిలిన్ మీదకు వెళ్ళాడ. గాలిదేవుడి గాలి ఆలోచన కనిపెట్టిన మారిలిన్ అంతకు రెండింతల స్పీడుతో పైకి ఎగిరిపోతున్న గౌనును రెండుచేతులతో అదిమిపెట్టి మానం రక్షించుకొందట. కాస్త షోల్డర్స్ ష్రగ్‌చేసి అరమోడ్పుకళ్ళతో, చిలిపినవ్వుతో, విజయగర్వంతో మెరిసే మారిలిన్ ముఖారవిందానికి ముగ్ధుడైన వాయుదేవుడు, మారిలిన్‌తో నువ్వు ఈ పోజులో ప్యాపులర్ అవుతావు అని వరం యిచ్చి మాయం అయ్యాడట. అదే పోజు మన ఎప్పటికప్పుడు ఏదో ఒకచోట మనం చూస్తూనేవున్నాం. అసలు వింత ఏమిటంటే మారిలిన్ నిలువెత్తు విగ్రహం యధాతథంగా వాక్స్‌లో చెక్కి ప్రవేశద్వారం ముందు వుంచారు. టెక్నికల్ హెల్ప్‌వల్ల, గాలిదేవుడు దిగడం, మారిలిన్ స్పందన-గౌను - ఒరిజినల్‌గా ఎలా జరిగిందో, అలాగే డూప్లికేట్ చేశారు. మనిషి ఊహకు, ఆనందానికి అందనిది ఏమీ ఉండదు." నవ్వుతూ రీటా రియాక్షన్‌కోసం ఆగిపోయాడు రాబర్టు.

గాలిదేవుడి వాటేమిటో మనకు తెలియదుగానీ, రాబర్టు హుషారు బాగానే తెలుస్తూంది. చిన్నగా నవ్వింది రీటా. ఒక సంతోషం, సరదాలేని చప్పని శామ్యూల్‌తో పోల్చలేము. ఈ మాటల మహారాజుతో బాగానేవుంటుంది. ఇది అవకాశంగా తీసుకుని రెండురోజులు శామ్యూల్ని ఏడిపిస్తే ఎలావుంటుంది? నువ్వు రెండురోజులు ఎక్కడో గడిపివస్తే, చేయని తప్పుతో శిక్షించిన శామ్ నిన్ను నమ్ముతాడా? చేరదీస్తాడా? అని అంతరాత్మ అడిగింది సిగరెట్ నుసి సాక్ష్యంతో. తన్నే గుణం ప్రదర్శించుకొన్నాడేమో? శామ్ అని రాబర్టు అనడం సబబుగానే అనిపిస్తుంది. ఏమో? నమ్మకంలేని మనిషితో కలకాలం కాపురం కలేకాని, నిజంకాదు అని సమాధానపరచుకుంది. పరిస్థితులు వేరైనప్పుడు బుద్ధిబలం పెరిగేది. గుండెధైర్యం తెలిసేది. అపైన నేషనల్ డొమెస్టిక్ వైలెన్స్ హాట్‌లైన్ కంఠతా వచ్చేసింది. భయంపోయింది రీటాలో. పెన్, పేపరు తీసుకొని

"డియర్ శామ్యూల్,

నువ్వు చాలా కష్టపడుతున్నావు. చదివి బాగా పైకి రావాలనుకుంటున్నావు. ఎవరికోసం అంటే, అది నీ తృప్తికోసం అని నేను భావిస్తాను. నీ చదువు అయిపోయి, మంచి ఉద్యోగం వచ్చినప్పుడే పెళ్ళిచేసుకోవాల్సింది. ఎవరికైనా కావల్సింది. స్వేచ్ఛ, స్వాతంత్ర్యము, గౌరవం, ప్రేమ, ఆప్యాయత, తోడునీడ - నీ దగ్గరనుండి నేను పొందినది ఏమిటో నీకు తెలుసు. నా ఒంటిమీద దెబ్బలే సాక్ష్యం. రెండవది, నీ దగ్గరనుండి పొందుతున్నది భరణం. కొంతమంది పెళ్లాం బిడ్డల్ని ఇండియాలో వదిలేసి, నాలుగు డబ్బులు, భరణంలా పంపి గొప్పగా ఫీలవుతూంటారు. వాళ్ళకూ, నాకూ తేడా కనిపించలేదు.

భార్యాభర్తలుగా వున్నా, మన ఒకరికొకరు అపరిచితులం. పగవుంటే పోట్లాట తప్పదు. మన జీవితాలకు ఇది చిన్న బ్రేకు. ఎవరైనా సరే భర్త కావొచ్చు. మనసు తెలుసుకున్ననాడే అసలు భర్త కాగలడు. ప్రస్తుతానికి శలవు.

..... రీటా"

ఉత్తరం మడిచి టేబిల్‌మీద వుంచి రాబర్టుతో పద నయాగరా అంది.

నిజంగానా!, నిజం అని రెండోసారి విన్న తరువాత 'అయితే నీ పాస్‌పోర్ట్, బేంక్ పాస్‌బుక్ తీసుకో సరిపోతుంది' అన్నాడు.

బేంకుముందు రోడ్డుమీద కారు ఆపి, రీటాతో పాస్‌బుక్‌లోని డబ్బులు మొత్తం తీసుకొనిరా వెళ్ళు త్వరగా అన్నాడు.

వెళుతున్న రీటానే చూస్తూ రాబర్టు ఇలా అనుకున్నాడు. ఆదిదేవుడు దేవదానవులకు అమృతం పంచిపెట్టేదానికి, అవ్వరూపంగాని, పెదరాశిపెద్దమ్మరూపంగాని ఎత్తలేదు. జగన్మోహిని రూపం ధరించాడు. రెండవది తను ఇష్టమైన దేవతలకు మాత్రమే అమృతం అందేలా చూశాడు. ఈ విధంగా దేవుడు మానవులకు చెప్పింది - అమృతం ఆడవాళ్ళు మాత్రమే ఇవ్వగలరని, అందునా ఇష్టమైనవాళ్ళకు ధోకాలేదని. ఆ ప్రకారం ఇంచ్ బై ఇంచ్, పించ్ బై పించ్ అన్నట్లు రీటా ఇష్టాన్ని సంపాదించగలిగాడు. ఆపైన, మరి ఆలోచించలేకపోయాడు. రాబర్టుకు ఎంతో ఉషారుగా ఉంది.

రాజు తలచుకుంటే దెబ్బలకు లేటు ఉండదు - ఇది గతం. అమెరికావాడు తలచుకొంటే బాంబులకు లేటు వుండదు. ఇది ఇప్పుడు. అప్పుడు, ఇప్పుడు,. ఎప్పుడూ ఆడది తలచుకుంటే అమృతానికి లోటు ఉండదు. బలే.

జేబులోనుండి సిగరెట్టు తీసి వెలిగించాడు. సిగరెట్టునే చూస్తూ ఆంజనేయుడు, మరీ తోక కాల్చుకుని, లంకాదహనం చేశాడు. పాపం. మరి తనో - సిగరెట్టునుసితో ఒక కొంపను తగులబెట్టాడు. అంతే మరి. ఒకడికి కష్టం, ఇంకొకడికి సుఖం. ఒకడికి నష్టం, మరొకడికి లాభం ఒకడికి సమాధి, మరొకడికి పునాది. చిన్నమాయను, పెద్దమాయ, పెద్దమాయను పెనుమాయ, చిన్నచేపను, పెద్దచేప, పెద్దచేపను తిమింగిలం, అమాయకులను తెలివిగలవాళ్ళు, బలహీనుల్ని బలవంతులు, డబ్బులేనివాళ్ళను అదున్నవాళ్ళు, బీదదేశాల్ని, గొప్పదేశాలు డామినేట్ చేయడం మామూలే. దులో తప్పుపట్టేదానికి ఏమీలేదు.

బేంకులోనుండి రీటా బయటకు రావడం చూశాడు రాబర్టు. కవిత అయినా, వనిత అయినా వలచి రావాలన్నారు. కవితరాకపోయినా వనిత తన జీవితంలోకి నడచవస్తున్నట్లుఆగ వుంది రీటాను చూస్తూంటే. రీటా మెడలో తను ప్రజంటు చేసిన గొలుసువుంది. అందులోని పెండెంటు ఆర్‌తో కలుపుకొని పాత గర్ల్‌ఫ్రెండ్ రాబిన్‌కి ప్రజంటు చేసాడు. హనీ హనీ అంటూ రాబిన్ వెనకాల తిరిగాడు పిచ్చికుక్కలా. రాబిన్ మనీ, మనీ అంటూ గజ్జికుక్కను తరిమినట్లు తరిమింది. ఎంతో ప్రేమగా ఇచ్చిన కానుకను ముఖాన కొట్టి ఇలాంటి చీప్‌తింగ్స్ ఎప్పుడు కొనొద్దు అని వార్నింగ్ కూడా ఇచ్చింది. ఎంతో ప్లజంట్‌గా వున్నవాడు కాస్తా వికారంగా అయిపోయాడు. వస్తున్న రీటానే చూస్తూ, రాబిన్ కొండమల్లి అయితే, రీటా సిరిమల్లి. రాబిన్‌కి, రీటాకి పోలికేమిటి ఛ ఛ అనుకొన్నాడు.

రాబర్టు ఆలోచన సాగిపోతూనేవుంది. రాత్రిచుక్కల్ని చూద్దామని టెలిస్కోపు కొన్నప్పుడు షాపువాడు, పేషన్సు అంట్ పర్‌సివిరెన్స్ విల్ బి పైడ్ ఆఫ్, గుడ్‌లక్ అన్నాడు. ఈ పగటిచుక్క రీటా. కర్టెనులేని అద్దాల కిటికీలోనుండి, కంటికెదురుగా కదలాడినట్లు కనిపించే రీటా, ఎప్పుడు ఏ క్షణంలో ఏంచేస్తుందో తెలిసిపోతూవుండేది. ముఖ్యంగా మధ్యాహ్నం నాలుగుగంటలకు స్నానం చేసి గుండెలవరకూ టవల్ చుట్టుకొని బాత్‌రూమ్‌నుండి వాకిన్ క్లాసెట్‌వైపు వెళ్తున్న రీటా తననెంతో ఆకర్షించింది. ఆరోజులా అవబోతూందా? చెయ్యని నేరానికి పెళ్ళాన్ని తన్నినవాడు, రీటా



తరువాయి 15 పేజీలో

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
Phone: (732) 396-4860 Fax: (732) 396-9569
E-mail Address: Tviswam@aol.com

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# TELUGU FINE ARTS SOCIETY

# తెలుగు కళా సమితి

**Announces its next event...**

# The Family Picnic

**Have Fun and Enjoy Outdoors!!**

**Sunday August 12th 2001 from 10 a.m. to 7 p.m.**
**Mercer County Park, West Picnic Area, West Windsor, New Jersey**
(The picnic area is situated alongside Lake Mercer ad within walking distance of marina)

**Boating, Hiking, Games, Entertainment and Of Course... GOOD FOOD!**

Donation: $6 per person : Children Under 4 Years - Free
*Please register early to allow for sufficient food accommodations to be made.*

**For information contact**

| | | | |
|---|---|---|---|
| Mr.Patri Raghava | (732) 316-9380 | Dr.Satyaveni Rao | (973) 335-7671 |
| Mr.Shanthikumar Chilumula | (732) 389-3008 | Mr.Neppalli Prasada Rao | (732) 251-8326 |
| Mr.Toga Viswam | (732) 396-4860 | Dr.Ramakrishna Seetala | (609) 936-9195 |
| Janani Krishna | (732) 957-0404 | Radha Kasinadhuni | (973) 366-2177 |
| Seetha Avatapalli | (609) 275-2802 | Mr.Mallela Ramana Murty | (732) 274-9356 |

**Directions:**

From Route 1 North:
1. Take Rt 1 South past Princeton to Rt. 533 (Quakerbridge Road). Take Jug Handle (cross over Rt 1 onto Rt 533.
2. Travel 2.2 miles and turn left onto Hughes drive. Go half mile and make left in to Mercer County Park. The picnic area is in the first left.

From Route 1 South:
1. Cross toll bridge into New Jersey on Rt 1. Take first right past Quakerbridge Mall onto Rt 533.
2. Then follow #2 above.

From NJ Tpk North/South:
Take Tpk to exit 8 (Hightstown). Follow Rt 33 west and turn right onto Rt 571. Travel on 571 for 2.5 miles and make left onto Rt 535. Proceed 4 miles and enter MCP on right. Once inside park, make the second right for the picnic area (pass first right for marina).

---

**Visit TFAS on Web @ www.tfas.net**

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA



GOLF VACATIONS

DOMESTIC & INTERNATIONAL AIR TICKETS



AMTRAK TICKETS & VACATIONS

HOTEL & CAR RESERVATIONS

VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE

DREAM CRUISES TO FIT EVERY BUDGET

SKI PACKAGES



VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES

SPECIAL GROUP RATES

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

FOR YOUR CONVENIENCE WE ARE OPEN

MONDAY THROUGH FRIDAY
9AM – 6PM

THURSDAY 9AM-- 8PM
SATURDAY 8.30AM-3.00PM

1329 PRINCE RODGERS AVENUE
(ACROSS BRIDGEWATER COMMONS)
BRIDGEWATER
NEW JERSEY 08807

PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990

Email: info@worldclasstravel.net

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే
మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఆధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ హెగ్డే గారిని సంప్రదించండి.

## నాతో రా !!

రామభద్ర డొక్కా

నువ్వు వినదల్చుకొన్నది మాత్రమే నీతో చెప్పను -
నీకు వినడం నేర్పిస్తాను,
నా కళ్ళతోనే విశ్వమంతా చూపను -
నీ దృష్టి పథం లోని
పొరల తెరలను తొలగిస్తాను,
నా ముసుగు లోకే లాగి, నీ
భవిష్యత్తును గూర్చి
గుసగుసల జోస్యం చెప్పను - నీ
చుట్టూ క్రమ్ముకొన్న చీకటి ముసురును
నీ చేతులతోనే ఛేదింప జేస్తాను,
నీ "ఆశల జోలె"లో,
నా "దయా కబళం" వేసి, నిన్నొక
భిక్షగాడిని చేయను -
నీ ఆలోచనను నిద్ర లేపి
రేపటి వేకువ కోసం
నేడే కోడి కూత కూయిస్తాను
శాశ్వత విజయానికి -
అడ్డదారులూ, దగ్గరి మెట్లూ లేనట్లే,
నీ పరివేదనను చిటికెలో తీర్చడానికి
నాదగ్గర
చిట్కాలూ, మందులూ,
మాయలూ, మంత్రాలూ లేవు
నా లెక్కంతా -
ఎన్ని పస్తులున్నావని కాదు,
ఇంకెంత కష్ట పడతావని
ఎన్ని మైళ్ళు నడిచొచ్చావని కాదు
ఇంకెన్ని నాళ్ళు కలిసుంటావని
నా "దేవుడి" దర్శనమవ్వాలంటే
నీ "నమ్మకం" ముడుపు కట్టాల్సిందే,
నా "గమ్యం" నీ చెంత నిలవాలంటే
నీ "అడుగులు" కదిపి తీరాల్సిందే
ఎంత అప్పుడివైనా
అక్కడే కూర్చుని
ఆవులిస్తూ ఆదుకోమనకు,
పడితే పడ్డావు
ఎవడో వచ్చి
నిన్ను లేపాలని చూడకు..

— o —

నలుగురు వాళ్ళ పిల్లలకి లెక్కలు ఇల్లా చెపుతున్నారు:
డాక్టర్: ఒక పేషంట్‌కీ 60 డాలర్ల ఫీజు చొప్పున 10మందికి ఎంత వచ్చును?
రాజకీయనాయకుడు: ఒక్క స్కాముకి ఒక కోటి రూపాయలైతే పది స్కాములకి ఎన్ని రుపాయలు వస్తాయి ?
జేబుదొంగ: ఒక్క జేబులో 10 రూపాయలైతే పది జేబుల్లో ఎంత?
బస్సు కండక్టర్: ఒక్క ట్రిప్పు కి 10 పావలాలు మిగిలితే 10 ట్రిప్పులకి ఎంత మిగులును?

ఒక మాస్టారు క్లాసు లో కులాసా కబుర్లు చెపుతున్నారు:
"దేవుడు వారం రోజులు సృష్టి చేసి అలిసిపోయి ఒకరోజు విశ్రాంతి తీసుకున్నాట్ట. అదే మనకి ఆదివారం"
వెనక బెంచీ లోంచి ఓ డౌటు" " మేస్టారూ. . . మరి సెకండ్ సాటర్ డే?"

(ధర్మం - అధర్మం)

రెండురోజులు బయట ఎవరితోనో గడిపివచ్చింది అంటే భరించగలడా? రీటాను ఆదరిస్తాడా? విజయగర్వంతో నవ్వువచ్చింది రాబర్టుకు. నీవేగతి అని రీటా రాకపోతుందా?

కారుదగ్గరగా వచ్చేసన రీటాకు పరుగున వెళ్ళి తలుపు తీసి కారు ఎక్కించాడు. ఎండ లేతగా వుంది. ప్రకృతి పచ్చగా వుంది. ఏ భావమూ లేకుండా మౌనంగా వున్న రీటా ముఖం. అందంగా చెక్కిన కేమియాలో వుంది. తాజాతనం, తగ్గిన గులాబీరేకులావుంది. ఫ్రాయిడ్ ఇడ్డన్నా, ప్రేమ గుడ్డిదన్నా, సంఘం చెడ్డన్నా, రీటాకు ఇలా దగ్గర కావడం ఫీల్స్ ప్రెట్టీగుడ్ తీయని ఊహలతో రాబర్టు ఒళ్ళు వేడెక్కుతుంది. బ్రేకు వదలి బలంగా ఏక్సిలరేటరు నొక్కాడు. వాలి మీదకు సంధించి వదలిన బాణంలో, దిగువలో నీళ్ళు తాగుతున్న లేడితో నీరు కలుషితం చేస్తున్నావు అంటూ చెంగున దూకిన సింహంలా - ఆయురారోగ్యాలకోసం దేవుడి మఉందు, ముకుళించుకోబోతున్న చేతులు, మీద వాలబోతున్న దోమవైపు విచ్చుకత్తుల్లా లేచినట్లు, కారు కెనడావైపు దూసుకపోతూంది.

అంతలో, నో, నో అంటూ ఒక వ్యక్తి పిచ్చివాడిలా పరుగెత్తుకొంటూ వచ్చి కారుకి అడ్డుపడడంతో, అసంకల్పితంగానే సడెన్ బ్రేకువేశాడు రాబర్టు. కారు కీచుమని పెద్ద శబ్దం చేస్తూ ఆగింది. ముందుకు తూలి మళ్లీ సీటు వెనక్కి కొట్టుకుంది రీటా తల, శరీరమూనూ. అప్పుడు చూసింది కారుకి అడ్డుపడిన శామ్యూల్ని. అదే సమయంలో డామిట్! కథ అడ్డంగా తిరిగింది అన్నమాటల్ని కూడా విన్నది. గంభీరమూర్తి శామ్యూల్ శోకమూర్తిలా వున్నాడు. పాలిపోయిన ముఖం, పిచ్చిచూపులతో వున్నాడు. ఎంతో ధైన్యంగా, హీనంగా వున్నాడు. అది పరుగో నడకో తెలియనివిధంగా వచ్చి కారు తలుపుతీసి రీటాను బలంగా, ఆర్తిగా గుండెలకు హత్తుకున్నాడు.

చేతనాచేతనావస్థలో, జ్ఞానాజ్ఞానావస్తలో, ధర్మాధర్మావస్థ తెలియని స్థితిలో రీటా మనస్సు, శరీరం సన్నగా వణుకుతుండగా, కళ్ళు కావేరి అయితే, గొంతు సావేరి అయ్యాయి. ఇద్దరూ ఇంటివైపు సాగిపోయాలు. రీటాను అలానే పొదవిపట్టుకొనే ఉన్నాడు శామ్యూల్.

..... సమాప్తం .....

కృతజ్ఞతలు - ముందుగా ప్రియమైన పాఠకులకు. మీరు ఓపికగా చదివినందుకు. ధర్మం - అధర్మం మీరు చదివినంతా ఎక్కడో, ఎప్పుడో, ఎవరోచెప్పిన విషయేలేనని గ్రహించి ఉంటారు. మీరు రైటు ఈ పాయింటులో. కానీ, చెదురు నుదురుగా వున్న సంగతుల్ని, ఇలా కథారూపంలో వ్రాయాలనే ఆలోచన మాత్రం నా స్వంతం. అందుచేత రచయితే అనేకంటే కూర్పరి అంటే సరిపోతుందని తలుస్తాను.

తరువాత ఎంతో ఓర్పుగా టైప్‌సెట్ చేసినవారికి, దయతో ప్రచురించిన తెలుగుజ్యోతి సంపాదకులు డా. కిడాంబి రఘునాథ్‌గారికి, చివరికా కథలు కంచికీ, కెనడాకి కాదు, ఇంటికెళ్ళేవిగా వుంటే బావుంటాయన్న నా శ్రీ మతి శశికి, నా సంప్రదింపులకు, తనకు తోచిన సలహాలు చెప్పినందుకు.

విన్నపము - మీ అభిప్రాయాలు, కథలో తప్పులొప్పులు కోకొల్లలు. ఉదాహరణకు - ఆగష్టు, సెప్టెంబరు 99 సంచికలో రెండు తప్పులు 1. జూయిష్ పీపుల్ జరుపుకొనే పాస్ ఓవర్ స్ప్రింగుకు సంబంధించినదికాదు. 2. అలాగే డేలైట్ సేవింగ్స్ టైము ఈస్టర్ సండేనుండి మారదు. ఏప్రిల్ ఆఖరి ఆదివారతో మారిపోతుంది. మీరు ఏమి అనుకొంటున్నారో వినాలని వుంది. విజ్ఞానం పంచుకొన్నా తరగనిది. పంచుకోండి. మరి.... బోస్.

# SUBRAHMANYAM GANTI

## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

Williamsburg Commons
2C Auer Court
East Brunswick, NJ 08816

**(732) 390-0211**

&

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080

**(908) 822-1181**

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# గతమెంతో ఘనకీర్తి కలవాడా!

**కలశపూడి శ్రీనివాసరావు**

ఇది శ్రీ రావు గారు ఆంధ్రభూమి on-line edition లో వ్రాసిన మూడు వ్యాసాల సమాహారం. సమగ్రత చెడకూడదనే పుద్దేశ్యం తో మూడింటిని కలిపి ఒకే వ్యాసం గా ప్రచురిస్తున్నాము. ఈ వ్యాససమూహం అనేక పత్రికల్లో ప్రచురించబడింది. తెలుగుజ్యోతి పాఠకులకి కూడా ఆలోచన రేకెత్తించే ఈ చక్కని విషయాలు అందించాలనే పుద్దేశ్యం తో వీటిని మళ్ళీ ప్రచురిస్తున్నాం. చదివిన తరువాత మీ అభిప్రాయాలని దయచేసి వీలయితే తెలుగు లో లేదా ఇంగ్లీషు లో మాకు వ్రాయండి. తెలుగుజ్యోతి లో ప్రచురిస్తాం. - సంపాదకులు.

---

"గతమెంతో ఘనకీర్తి కలవాడా!" అని నాటి కీర్తిని నేడు పాడుకోవడమే నేటి మనకీర్తిలో ముఖ్యభాగంగా కనబడుతుంది. ప్రతీరోజు " ఇంటర్‌నెట్"లో వస్తున్న తెలుగు వెబ్ పేజీలలో ముఖ్యంగా ఆంధ్రభూమి దినపత్రిక ("ఉన్నమాట" వంటి విశేష విశ్లేషణ ఉన్న వ్యాసాల కారణంగా) చదువు తాను. "నేటి మన కీర్తి" ఏమిటి అన్న ప్రశ్న భూతద్దంగా చేసుకుని వెతుకుతూఉంటాను. భూతద్దం ఎందుకు? ఏడుకోట్ల మంది తెలుగువారి లో లక్షకి ఒక్కరైనా తెలుగువారి కీర్తిపతాకాన్ని ఎగరవేసే లక్షణమైన పని ఒక్కటైనా చేసినట్లయితే మనం భూతద్దాలు వాడనక్కరలేదు. లక్షణమైన పని అంటే ఏమిటి? తనకు తనవారికి శ్రేయస్సు, యశస్సులకొరకు మాత్రమే కాక, పదిమందికి ఉపయోగపడేది, మానవత్వాన్ని ప్రతిబింబించే పని. అలాంటివి అంత ఎక్కువగా జరగడం లేదు. అక్కడక్కడ, అప్పుడప్పుడు జరుగుతున్నాయి. అందుచేత అవి మిగిలిన నానారకాల విషయాల మధ్య మరుగున పడుతున్నాయి. కాబట్టివాటిని చూడడానికి భూతద్దాలు వాడాలి. అందుకే కనిపించేది లేశమైనా, వీశెడుగా భావించి ఆనందిస్తాను. లేశమైనా, వీశెడు అని ఎందుకనుకోవాలి? అనుకుని ఎందుకు ఆనందించాలి?

అప్పుడప్పుడు నేను తెలుగునాట తిరిగినప్పుడు నా అంతట నేను చూసి, అనుభవించిన సామాన్యుని జీవితం, మిత్రులు నాతో పంచుకున్న వారి అనుభవాలు, వార్తాపత్రికలు అందించే వర్తమాన చరిత్ర వివరాల వలన తెలుగునాట నేడు తెలుగువాడు లక్షణమైన పనులు చెయ్యడం అతికష్టమైన విషయం అన్నది స్పష్టం. అందుకే అది లేశమైనా వీశెడుగా భావిస్తాను. అంతేకాక, కీర్తి సంపాదించే మార్గం లోనే మనం ఉన్నామని, మిల్లీమీటరు మాత్రమే ముందుకివెళుతున్నా అది ముందుకి వెళ్ళడమే, ప్రగతేనని ఆనందిస్తాను.

లక్షణమైన పని చెయ్యడం ఎందుకు అంత కష్టం? ఈ ప్రశ్న మీకూ వచ్చిందా? నేడు తెలుగునాట ఉన్న రాజకీయ, ఆర్థిక, మరియు సామాజిక పరిస్థితుల మధ్య బ్రతుకుతున్న తెలుగువాడి దైనందిన జీవితాన్ని ఒక్కసారి పరిశీలించండి. ఉదయం నిద్ర లేచినది మొదలు రాత్రి నిద్రపోయేవరకు, నిద్ర పోయినది మొదలు ఉదయం మేలుకునే వరకు (ఉండీ ఉండని కరెంటు, వచ్చి పోని దోమలు, అవి తెచ్చిచ్చే జబ్బులు, వరల్డ్ బేంక్ వాళ్ళు మన దారిద్ర్యాన్ని మనకి తెలియని లెక్కలు కట్టిచ్చే అప్పులు .. మొదలైనవి) ప్రభుత్వం ప్రత్యక్షంగానో పరోక్షంగానో పౌరుల జీవితాలని నియంత్రిస్తూనే ఉంటుంది. అధికార, అనధికార (రాజకీయ) ప్రభుత్వపు ఏజెంట్లు స్వార్థ, నిర్దాక్షిణ్య కరవాలనాల సంకెళ్లలో ఎటూ కదలలేక, కదిలితే ప్రభుత్వపు లాఠీయో, ప్రజా నాయకుల ధాటియో నెత్తినపడి, అది అక్కడ ఆగక, ఉగ్రవాదుల బాంబుల కంటే ఖచ్చితంగా నట్టింట పేలుతుందని అందరికీ తెలుసు. అందుకే అధికారం, రాజకీయం, కులం, ధనం, లంచం, చట్టం, అనుబంధం, దురాశ వంటి "లేండ్ మైన్ల" మధ్య నిరాయుధులై, నిస్సహాయులుగా ఆచి తూచి మాట్లాడుతూ, చూసిచూసి అడుగులేస్తూ నడుస్తున్న తెలుగుప్రజ చేసే లక్షణమైన పని లేశమైనా వీశెడుగా భావిస్తాను.

అయితే ఈ కష్టనష్టాలు లేని తెలుగువాళ్ళే లేరా? తెలుగువారి బాగుకై తామాడే మాట, తాము చేసే చేత తమ మామూలు జీవితానికి ఎటువంటి ఆటంకం కలిగించకపోగా, ఆపైని నాలుగింతలుగా ఉపయోగ పడే అవకాశాన్ని కలిగిన తెలుగువాళ్ళు లేరా? లేకేం ఉన్నారు. తెలుగు నాట మాట అటుంచి, విదేశాలలో ఎందరో ప్రవాసాంధ్రులుగా ఉన్నారు. ఉత్తర అమెరికాలో వేలల్లో ఉన్నారు, లక్షమంది కాబోతున్నారు. మరి వీరు ఎవ్వరినీ లెఖ్ఖ చేయక లక్షణమైన పనులు చేయవచ్చుకదా? మరి చేస్తున్నారా?

"అమెరికన్ డ్రీమ్"కై రాత్రనక, పగలనక చిత్తశుద్ధితో, చిరునవ్వుతో, మేధని పంచి, విజ్ఞానపు దివ్వెలు వెలిగించి, అమెరికా అభివృద్ధికి అనుక్షణం వెచ్చించి పనిచేస్తున్నారు. తమ కలలు నిజం చేసుకుంటున్నారు. ఆ కలలో ఇతరులకి సూదిమొన మోపినంత భాగం కూడాలేదు. అప్పుడప్పుడు డబ్బు లెఖ్ఖలలో తల మున్కలయినప్పుడు, అంతరంగం "వింతమాట" మాటాడినప్పుడు, పేరు వచ్చే డాలరు చెక్కు విరాళంతో దానిని బుజ్జగిస్తారు. లేదా కోటిడాలర్ల కోవెళ్ళకు డబ్బులిస్తారు. పాపప్రక్షాళనం కావించుకుంటారు. ఇది చాలా చాలా మంది చేసేది. అయితే కొంతమంది నిస్వార్థంగా, తమ మనసంతా తెలుగువారి అభివృద్ధికై, లక్షణమైన పనులతో, మేధంతా ఆ పనుల ఆచరణకై వెచ్చిస్తారు.

ఈ రెండు తరగతుల వారిని, వారి మధ్యనున్న వారందరినీ కలుపుకుని "తెలుగు" పేరిట ఉత్తర అమెరికాలో సుమారుగా ప్రతి రాష్ట్రంలో ఒకటి రెండు సంఘాలు ఉన్నాయి. ప్రతీ ఏటా తెలుగు సభలు, మిలియన్ డాలర్లకు మించిన ఖర్చుతో జరుగుతాయి. తెలుగు సంస్కృతిని అమెరికాలో నిలబెడుతున్నామని ఇంగ్లీషులో ఉపన్యాసాలు ఇస్తారు, వ్యాసాలు వ్రాస్తారు. తెలుగునాట మరుగుపడిపోతున్న తెలుగు వైభవాన్ని వెలుగులోకి తీసుకొస్తున్నామని గర్విస్తారు. "మా తెలుగుతల్లికి మల్లెపూదండ"తో మొదలుపెట్టి, "గతమెంతో ఘనకీర్తి కలవాడా!" అనేదాకా పాడుకుంటారు.

ఈ తరహా ఆలోచనలకు ఈవ్యాసం ప్రారంభమే కాని, సమగ్రమైన సమీక్ష కాదు. నాకు కొద్దిగా పరిచయమున్న ప్రవాసాంధ్రుల పరిస్థితులను చూసి వ్రాసినదే కాని ఊహించి వ్రాసినది కాదు. ముందుచూపుతో నిర్భయంగా అడుగువెయ్యడానికి ప్రవాసాంధ్రులకి అవకాశాలు పుష్కలం. అందుచేత, లక్షమంది కాబోతూ, లక్షణమైన పనులు చెయ్యడానికి పుష్కలంగా అవకాశాలు ఉన్న వీళ్ళు ఎలా ఉన్నారు? తెలుగు కీర్తిపతాకాన్ని ఎగురవేయడానికి చేస్తున్నదేమిటి? ఈ ప్రశ్నలు, వీటి సమాధానాలు "నవ్యాంధ్రదీప్తి"కి దోహదమవుతాయని, ప్రవాసాంధ్రుల "తెలుగు తేజం" తెలుగు వారందరికి ఉత్తేజాన్ని కలిగిస్తుందని ఆశిద్దాం.

## పెరుగుతున్న సంఘాలు – తరుగుతున్న భాష

తెలుగు సంఘాల పేరులో ముఖ్యమైన పదం, వాటి ఉనికికి మూలం, వాటి సభ్యుల, దాతల, నాయకుల మాతృభాష తెలుగు[1]. సుమారు 6,700 ప్రపంచభాషల్లో, మాట్లాడేవారి సంఖ్యాపరంగా 15వ స్థానంలో, భారతీయభాషలలో 3వ స్థానంలో ఉన్న భాష[2].

## ఉత్తర అమెరికాలో తెలుగు

1971లో తెలుగు సారస్వత సంస్కృతిక సంఘం ఉత్తర అమెరికాలో ఏర్పడ్డ మొట్టమొదటి తెలుగు సంఘం (శ్రీ చెరుకుపల్లి నెహ్రూ). అప్పటినుండి ఇప్పటిదాకా ఎన్నో సంఘాలు ఏర్పడ్డాయి. అమెరికాలోని ఉద్యోగావకాశాల వలన తెలుగువారి సంఖ్య 100,000 దాటిపోయే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మరిన్ని తెలుగు సంఘాలు ఏర్పడవచ్చు. ఉత్తర అమెరికాలోని తెలుగు సంఘాల సంఖ్య 100 కావొచ్చు. అటువంటి తెలుగువారు ప్రవాసంలో కూడా తెలుగు కావాలని, సంఘాలు పెట్టుకోవడమే కాకుండా తెలుగు నేర్పే "బడులు" పెట్టుకున్నారు. పత్రికలు మొదలుపెట్టారు. గ్రంధాలయాలు ఏర్పాటు చేసుకున్నారు. సుమారు 3,000 పుస్తకాలతో నడపబడ్డ తెలుగు సారస్వత సంస్కృతిక సంఘం వారి గ్రంధాలయం వీటిల్లో ముఖ్యమైనది.

గత ముప్పై ఏళ్ళలో "తెలుగు భాషా పత్రిక" (శ్రీ పెమ్మరాజు వేణుగోపాల రావు గారి ఆధ్వర్యంలో) నుండి నేటి వరకు చాలా తెలుగు పత్రికలు వచ్చినా "తెలుగుజ్యోతి"[3] (శ్రీ కిడంబి రఘునాథ్), తానాపత్రిక[4] (శ్రీ జంపాల చౌదరి), అమెరికాభారతి[5] (శ్రీ చందూరి మురళి) పత్రికలు, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ప్రచురణలు (శ్రీ వంగూరి చిట్టెన్ రాజు) మరియు ఇంటర్నెట్ పత్రిక "ఈమాట"[6] (శ్రీ కె. వి. ఎస్. రామారావు) అమెరికాలో తెలుగు వ్రాసేవారికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి.

"క"కార ప్రాస కుదిరింది కదా అని కవిత్వాలు వ్రాసే వారు మాత్రమే కాక, కథలు, సాంప్రదాయకవిత్వం, నాటకాలు, విమర్శలు, అనువాదాలు, కావ్యరచన చేసినవారు (శ్రీయుతులు వేమూరి వేంకటరామనాథం, కృష్ణ దేశికాచారి) కూడా ఉన్నారు. కాని ఇవన్నీ మొదటితరం వారికి మాత్రమే పరిమితం. మొదటితరం తెలుగువారు తెలుగు మాట్లాడగలిగినా, రానురాను వారి తెలుగు వాడకం తగ్గుకుంటూ వచ్చింది. వారిపిల్లలు చిన్నప్పుడు తల్లిదండ్రుల ప్రోద్బలం వల్ల మాట్లాడినా పెద్దవారయ్యేసరికి వారి తెలుగు క్షీణించిపోతుంది. అక్కడక్కడ అప్పుడప్పుడు కొద్దిమంది పిల్లలు ఆంధ్రప్రదేశ్ వెళ్ళి తెలుగు నేర్చుకుంటున్నారు.

## భాష గురించి ఎందుకు ఆలోచించాలి?

భాష ఒకరితో ఒకరు నిత్య అవసరాలని తీర్చుకునేందుకు వాడుకునే పనిముట్టు మాత్రమే కాదు. ఒక జాతి వారి లక్షణాలని, ఆలోచనలని, ఆలోచనా విధానాన్ని, జీవనసరళిని, మేధాసంపత్తిని, ఒక తరం నుండి మరో తరానికి అందించే అతి ముఖ్యమైన మానవ పరిణామ ప్రక్రియ మూలసూత్రం. ఈ దృష్టితో చూసినపుడు భాషకు ఉన్న అతి ముఖ్యమైన విలువని గ్రహించగలం. ఒక భాష మరుగునపడి పోతే, దానితో పాటు ఆభాషలోని సాహిత్యం, ఆ సాహిత్యంతో పాటు ఆ జాతి మేధాసంపత్తి పోయినట్టే. మానవ నిర్లక్ష్యం వల్ల పోయిన భాషల వల్ల జరిగిన నష్టాన్ని లెక్కకట్టడం సాధ్యం కాకపోయినా, రెండు మూడు భాషలు బాగా తెలిసినవారు ఊహించవచ్చు, గ్రహించగలరు.

"వాడుకోండి, లేదా వదులుకోండి!" అన్నది భాషకున్న ఓ ముఖ్య లక్షణం. సుమారు గత 40 ఏళ్ళగా విస్కాన్సిన్ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో నడపబడుతున్న ఏకైక తెలుగు బోధన (శ్రీ వెల్చేరు నారాయణ రావు) విద్యార్థులు లేని కారణంగా నిలిచిపోయింది. ఇది చాలా శోచనీయమైన విషయం. (సంపాదకీయం, తానా పత్రిక, మే 2001)[7]. భాష ఎలా చనిపోతుంది? యుద్ధాలలో ఓడిపోయిన వారి భాష నిషేధించబడడం, ఒక తెగ మరోతెగని పూర్తిగా అంతం చెయ్యడం, అప్పుడప్పుడు ప్లేగు వంటి జబ్బులు వచ్చి తెగ మొత్తం నాశనమై పోవడం వలన చాలా భాషలు అంతరించాయి. కానీ ప్రస్తుతం భాషలు చనిపోవడానికి ముఖ్యకారణం ఆ భాష మాట్లాడే వారికి ఆ భాష పట్ల ఉన్న నిర్లక్ష్యమే అని భాషా శాస్త్రజ్ఞులు గమనించారు[8].

## అమెరికాలో తెలుగు భాష ఎలా బ్రతుకుతుంది?

ఏ భాష నేర్చుకుంటే సంపాదన అవకాశాలు ఎక్కువ అవుతాయో ఆ భాష చక్కగా, పచ్చగా జీవిస్తుంది. ఇది అందరికి తెలిసినదే. తరతరాలుగా ఋజువైనదే. డబ్బుతో కొనలేనివి కొన్ని ఉన్నట్టే, సంపాదన అవకాశాలు పెంచలేని మాతృభాష వినడం, మాట్లాడడం, చదవడం, వ్రాయడం తెచ్చి ఇచ్చే "ఆనందం" సంపాదన అవకాశాలు పెంచే ఇతరభాష ఇవ్వలేకపోవచ్చు.

ఏ భాషైనా బ్రతకాలంటే ఆ భాష మాట్లాడేవారికి ఆ భాష పట్ల గౌరవం, అభిమానం, ఆ భాషని నిలపాలన్న ఆకాంక్ష ముఖ్యం. అవి ఉన్న తరవాత, పిల్లలకు నేర్పడం అతిముఖ్యం. ఆ భాష నేర్చుకునేందుకు కావలసిన ప్రోత్సాహాన్ని, వాతావరణాన్ని, అవకాశాలని పుస్తకాలు మొదలైన వాటిని, నేర్చుకునే వారికి ఏర్పాటు చెయ్యాలి. ఈ బాధ్యత ముఖ్యంగా తల్లిదండ్రులది. సంఘపరంగా ఆలోచిస్తే తెలుగుభాష పచ్చదనం యొక్క నైతిక బాధ్యత తెలుగుభాష పేరిట ఏర్పడ్డ తెలుగు సంఘాలది.

## తానా[9], ఆటా[10] ల బాధ్యత ఏమిటి?

"ఈ భాషా, గీషా కల్చర్, గిల్చర్ ఏవిటి? అదంతా హంబక్! మనం అంతా మన ఉద్యోగాలు, డబ్బు, మంచి ఫ్యూచర్ కోసం వచ్చాం. దట్సాల్! ఏదో సరదాగా నలుగురం కలవడానికి ఏర్పాటు చేసుకున్న ఈ ఎసోసియేషన్ మీద ఆ ఐడియల్ నాన్సెన్సంతా రుద్దకండి" అనే వాళ్ళకి ఏమని సమాధానం చెప్పాలి? "ఇవాళ కాకపోతే రేపు, రేపు కాకపోతే ఎల్లుండి, ఎప్పుడో ఒకప్పుడు తెలుగు భాష చనిపోయేదేగా, అటువంటి దానిని నిలబెట్టడానికి ఎందుకీ ప్రయత్నాలు?" అంటారా? మన తల్లిదండ్రులు, మనం, మన పిల్లలు కూడా ఎప్పుడో ఒకప్పుడు చనిపోయేవారమేగా! తెలుగు పేరిట సంఘం పెట్టాం. తెలుగు భాషకి ఏ కొద్దిపాటి సేవైనా చేద్దాం అనుకునే వాళ్ళకి చెయ్యడానికి, చేయించడానికి, చేసి అమెరికాలో తెలుగుభాష కొత్తరెమ్మలు వెయ్యడానికి కావలసిన అవకాశాలు కలిగించడానికి చాలా ఉంది.

**సూచనలు**

1. అట్లాంటాలో జరిగిన "తెలుగు సాహితీ సదస్సు" (1998) లో ప్రతిపాదించబడినది (శ్రీ గవరసాన సత్యనారాయణ). "తెలుగు పీఠం" ఏర్పాటు చేయడం.[11]

2. తెలుగుభాషని రెండోతరం వారు, మాతృభాష కాని వారు సులభంగా నేర్చుకోవడానికి కావలసిన ఆడియో, వీడియో, పుస్తకాలు మొదలైనవాటిని అందరికి అందుబాటులోకి తేవడం.
3. అనువాదాలని ప్రోత్సహించడం ద్వారా తెలుగు సాహిత్యాన్ని ప్రపంచానికి అందించడం. (శ్రీ ఆరి సీతారామయ్య)
4. తెలుగు మాట, తెలుగు వ్రాత కంప్యూటర్ గుర్తించడానికి కావలసిన ప్రణాళికని ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉన్న నిపుణుల ద్వారా తెలుగు కంప్యూటరీకరణను ప్రోత్సహించడం (శ్రీయుతులు వేమూరి వేంకటేశ్వరరావు, కొచ్చెర్లకోట వెంకట బాపారావు, చోడవరపు ప్రసాదు, ...)
5. తెలుగులో ప్రపంచస్థాయి ఉన్న ప్రామాణిక గ్రంథాలను ముందు తరాలకు అందుబాటులో ఉండేలా దాచుకోవలసిన తెలుగు సాహితీ సంపదని కంప్యూటర్ కాంపేక్ట్ డిస్కులపై ప్రచురించడం. (శ్రీ పిల్లలమర్రి రామకృష్ణ)

మనం మన చేతితో నాటిన "అమెరికా తెలుగు" అనే ఈ మొక్కని చక్కగా పోషించి, పెంచి,పెద్దచేసే బాధ్యత మనందరిది. మనని సభ్యులుగా చేసుకుని "తెలుగుజెండా" ఎగరవేస్తున్న మన తెలుగు సంఘాలది. "తెలుగుదనం" తెలుగుభాష అవసరం లేకుండానే నిలపవచ్చు. దీనికి తెలుగు సంస్కృతి మూలస్తంభం అనుకుంటే మరి అంత ముఖ్యమైన తెలుగు సంస్కృతిని తమ తమ సంఘాల ద్వారా తెలుగువారు ఎలా నిలబెట్టుకుంటున్నారో చూద్దాం.

## 2. ప్రవాస శృతిలో తెలుగు సంస్కృతి

భారతదేశంలో వింధ్యపర్వతాలకు దక్షిణంగా సుమారు 3,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో, దాదాపు 30 నదులతో, కనీసం క్రీ.పూ.8,000-6,000 సంవత్సరాల నుండి (పురావస్తు పరిశోధనల ఆధారంగా) మానవులు నివసించారు నేటి మన ఆంధ్రప్రదేశ్ నేలపై. అందుబాటులో ఉన్న చరిత్ర, సాహిత్యం ఆధారంగా దక్షిణాపథం పేరుతో గుర్తించబడి (క్రీ.పూ. 1500) శాతవాహన రాజ్యస్థాపన (క్రీ.పూ. 300-200) వలన ఓ ఆకృతి పొందింది. కనీసం 100 తరాల నిర్దిష్టమైన చరిత్ర, సామాజిక పరిణామ వారసత్వం కలిగి, 1956 నవంబరు 1వ తారీఖున ఓ రాష్ట్రంగా ఏర్పడింది నేటి ఆంధ్రప్రదేశ్ [12] బహుజన, బహుముఖ, విస్తృత అభివృద్ధితో సుమారు 3,500 సంవత్సరాలుగా కళకళలాడిన సంస్కృతి నేడు అతితక్కువ చరిత్ర, అంతకన్నా తక్కువ తనదైన సంస్కృతి గల ఉత్తరమెరికా ఖండంలో, ప్రవాసంలో ఎలా ఉంది?

### ఉత్తరమెరికాలో తెలుగు సంస్కృతి

కల్చర్ అంటే ఏమిటి? పెద్ద సమాసాలు ఉన్న వ్యాసాలు, ఉపన్యాసాలు జోలికి పోకుండా "ఫెలో తెలుగూస్"కి అర్థం అయ్యేలా చెప్పాలంటే, కల్చర్ మన జీవన విధానం! మనం ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్రపోయేదాకా పనులు చేసే తీరు, ఆలోచించే విధానం, ఆనందించే విలువలు, విషయాలు, రకరకాల సందర్భాలలో - తోటివారితో, పొరుగువారితో, ఆంతరంగికులతో, అతిథులతో, కుటుంబసభ్యులతో - ప్రవర్తించే విధానం. మన సంగీత, సాహిత్య, వినోద సముదాయం. వీటన్నింటిలో అంతర్లీనమై ఉన్న మానసిక స్థితి కూడా మన సంస్కృతిలో భాగమే.

ఉదయం నిద్ర లేవడం, పరుగుపరుగున పనికి వెళ్ళడం, పని, పని, పని. సాయంత్రం ఇంటికి రావడం. వంట, తిండి, అలసిపోయామనుకోవడం. టీవీ, ఫోనులో సంభాషణలు లేదా కంప్యూటర్‌పై స్టాకులు వగైరా. నిద్ర. వీకెండ్‌లో మరింత డబ్బుకై మరింత పని. డబ్బు, హోదా కొద్ది ఆటలు, పార్టీలు. మనకంటే గొప్ప కల్చర్ లేదని స్వంత డబ్బావో, అమెరికాలో అంతా ఆదర్శనీయమే అనే లెక్చర్లో. ఇండియాలోని "డర్ట్", అమెరికాలోని "బెస్ట్" లిస్ట్ అప్పచెప్పడమో. ఎదుటివారి ఆర్థిక, సామాజిక స్థోమతల అంచనాలు, తెలుగు సంఘాల రాజకీయాల చర్చతో గడుస్తుంది వీకెండ్. అర్థరాత్రి నిద్రరాని సమయంలో ఇది "రేట్ రేస్" అన్న సత్యం కనుక్కున్న తృప్తి. ఉదయం నిద్ర లేచింది మొదలు "అమెరికన్ డ్రీమ్" పై ఆసక్తి.

కొంతమందికి "కల్చర్"పై మోజు. పిల్లలకు డాన్స్, సంగీతం నేర్పించడం, స్టేజ్ ఎక్కించడం. దానికై తెలుగుసంఘాలలో ఉత్సాహంగా పాల్గోవడం. పోటీలు పడడం. పదవులు పొందడం. వీలుకాకపోతే వెనకనుండి నడిపించడం డబ్బులు దండడం. ప్రోగ్రాములు పెట్టడం. పెద్ద ఎత్తున సభలు జరపడం, అమెరికాలో తెలుగు సంస్కృతి నిలబెడుతున్న నాయకుల జాబితాలో చేరడం, ఫోటోలలోకి దిగడం. ఎంతైనా ఉంది వ్రాయడానికి. ఇంతేకాక, సంస్కృతి అనగానే ఎక్కడిది? ఎవరిది? ఎప్పటిది? అన్న ప్రశ్నలు కూడా వస్తాయి. విజ్ఞులైన పాఠకులు ఈ ప్రశ్నలని వేసుకుంటారని, ఆలోచిస్తారని, ఊహించుకోగలరని ఆశిస్తాను. ఒకే పాటని, ఎవరి శృతిలో వారు పాడుకునేటట్లే ఉత్తరమెరికాలో ప్రవాసాంధ్రులు "తెలుగు సంస్కృతి" పాటని ప్రవాస శృతిలో పాడుకుంటున్నారు.

### తెలుగు సంస్కృతిని ఎలా నిలుపుకుంటున్నారు?

సంక్రాంతి, ఉగాది, సమ్మర్ పిక్నిక్ (వనభోజనం), దీపావళి, తమ తమ పట్టణాలలో జరుపుకుంటారు. సంగీత, సాహిత్య, నృత్యాలలో ప్రతిభ ఉన్నవారిని వీలైనప్పుడల్లా రప్పిస్తారు మన సంస్కృతిని ప్రోత్సహిస్తున్నామన్న పేరుతో. వీలైన చోట్లకల్లా పంపి తగు స్థాయి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంటారు. డబ్బు వసూలు చేస్తుంటారు. వాటి లెక్కల వివరాలు, వాటి వల్ల తెలుగు సంస్కృతికి జరిగే ప్రయోజనాల వివరాలు అంతగా అందరికీ తెలియవు.

### ఖర్చు ఘనం, ఫలితం ....

జులై మొదటి వారాంతంలో ప్రతీ ఏడూ పెద్ద ఎత్తున ఏదో ఒక పట్టణంలో తెలుగు సభ (తానా -ఆటా) కార్యక్రమాలని ఏర్పరుస్తారు. ఈ ఆచారం 1977 తొలి తానా సభలతో మొదలయింది (శ్రీ గుత్తికొండ వీరేంద్రనాథ్). ఇటువంటి సభలు ఇప్పటికి 17 జరిగాయి. ప్రస్తుతం 18వది ఫిలడెల్ఫియాలో జరగబోతున్నది (శ్రీ అల్లాడ జనార్దన). సుమారు 900 మంది హాజరైన తొలి తెలుగు సభలు నేడు 10 రెట్లు సంఖ్యతో, ఖర్చు అంకెలలో 200 రెట్లు (సుమారు 1.6 మిలియన్ డాలర్లకి) చేరుతున్నది. ఈ సభలకి హాజరయ్యే వారు అందరు చేసే అన్ని ఖర్చుల మొత్తం అంచనా వేస్తే దాదాపు 8-10 మిలియన్లు చేరుతున్నది. అంటే సుమారు 37.6 - 47 కోట్ల రూపాయలన్న మాట. ఇంతేకాక అందరూ ఈ సభలకై వెచ్చించే కాలాన్ని లెక్క కడితే అది సుమారు ఒక లక్ష పని గంటలు కావచ్చు. ప్రతీ ఏడాది తెలుగు సంస్కృతి పేరిట ఈ సభలు జరగడం అద్భుతమైన విషయం. తెలుగు జాతి ఆనందించవలసిన విషయం. అయితే దీని ఫలితం ఏమిటి? ఆలోచించండి!

### కల్చరల్ "క్రౌడ్ పుల్లర్స్"

ఈ సభలలో జరిగే కల్చరల్ కార్యక్రమాలలో పాల్గొనడానికి ఆహ్వానించబడుతున్న వారు మన తెలుగు సంస్కృతికి ఎంతవరకు ప్రతీకలు? "ఏంటి మీరంటుంది? సినిమా స్టార్లు మన కల్చర్ కాదనా? ఆళ్ళని పిలవమాకండనా? అట్టా కుదరదు. ఆళ్ళొస్తేనే మనోళ్ళొస్తారు. రాజకీయనాయకుల్ని, సినిమావోళ్ళని పిలవొద్దన్న మా ఫ్రెండొకడు సిన్‌సినాటీ తానాలో ఆళ్ళ చుట్టూ తిరిగాడు తెలుసా! అట్టమీద సినిమాస్టార్ల బొమ్మ లేకపోతే తెలుగు పత్రికలెలా నడవవో, మనకీ అలాగే సినిమావోళ్ళు లేకపోతే మన తానాలు, ఆటాలు నడవవండీ. వాళ్ళు క్రౌడ్ పుల్లర్సండి బాబు! క్రౌడ్ పుల్లర్స్!". అలా సమర్థించుకుంటూ, అట్టమీద బొమ్మలకై, అవినీతికి పట్టుకొమ్మలైన రాజకీయనాయకులకై ఎగబడే వారి స్థాయికి ఉన్నత విద్యావంతులు, మేధావులు అనిపించు కోబడుతున్న ప్రవాసాంధ్రులని దిగజార్చిన ఘనత తానా, ఆటాల కల్చరల్ కమిటీ ఛైర్‌పెర్సన్లకు వారి కమిటీ సభ్యులకు తప్పకుండా దక్కుతుంది. అలా పుల్ చేసిన క్రౌడ్‌తో ఏం చేస్తున్నారు?

ఇంతేకాక, అమెరికాలో వివిధ జాతుల యొక్క సంస్కృతుల పరిచయ ప్రభావాల వలన తెలుగు సంస్కృతిలో మునుపెన్నడు లేనటు వంటి రీతిలో రకరకాల ఆచరణలు, ఆలోచనలు జరుగుతుంటాయి. వీటిలో ఏవి ప్రయోగాలు? ఏవి పనికివచ్చేవి? ఏవి భద్రపరుచు కోవలసినవి? ఇంతటి గొప్ప అవకాశాన్ని ఉపయోగించుకుని మన సంస్కృతిలో లోపాలని సంస్కరించుకుని, తెలుగు సంస్కృతికి అంతర్జాతీయ గౌరవాన్ని కలిగించే బాధ్యత ఈ ప్రవాసాంధ్రులపై ఉందన్న విషయం గ్రహించడం, దానికి తగిన ఆచరణయోగ్యమైన పథకం రూపొందించడం ముఖ్యం. మరి జరుగు తున్నాయా?

#### తెలుగు హెరిటేజ్ (వారసత్వం)

ఒక పదం వినగానే, ఒక భంగిమ చూడగానే, ఒక రాగం తలవగానే కలిగే పులకింత మన సాంస్కృతిక వారసత్వం. అది డబ్బుతో కొనలేనిది. మిషన్లు అందించలేనిది. అటువంటిదానిని, క్రొత్త సంస్కృతుల సంపర్కంలో మెరుగుపెట్టి మరో తరం వారికి అందించవలసిన బాధ్యత తల్లి తండ్రులది. తరవాతి తరాలకి ఎలా అందిస్తాం? ప్రతీ శతాబ్దంలో సంస్కృతి రకరకాల ప్రభావాలకు లోనై సంస్కరించబడుతూ సాహిత్య, జీవన విధానాల్లో పతిబింబించబడుతూ తరువాతి తరాలకు అందజేయ బడుతుంది. అమెరికాలో పెరుగుతున్న రెండో తరం పిల్లలకి తెలుగు సంస్కృతి నేర్పడం కష్టం అంటారు. ఎందుకు? ఎందుకంటే, ఇక్కడి పిల్లలపై ప్రతీరోజు ఎన్నో రకాల సంస్కృతుల ప్రభావం పడుతూ ఉంటుంది. వీటిలో తెలుగు సంస్కృతి అందించవలసింది ముఖ్యంగా తల్లీ తండ్రే! వారికి సంస్కృతి పట్ల సరయిన అవగాహన ఉండాలి. ఉన్న దానిని సరియైన పాళ్ళలో పరాయి సంస్కృతుల ప్రభావాలతో పాటు అందించే నేర్పు, ఓర్పు ఉండాలి. వీటితో బాటు తగిన వాతావరణం అవసరం. అటువంటి వాతావరణం అందించడం తెలుగు సంఘాల ముఖ్యోద్దేశంగా చెప్పుకుంటాయి. కాని గత 30 సంవత్సరాల తెలుగు సంఘాల కృషి తరవాత కూడా 18వ తెలుగు సభలకు జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకి మనం ఆంధ్రప్రదేశ్ నుండే ఎక్కువమంది కళాకారులని, తదితరులని రప్పించుకుంటున్నామంటే ఇక్కడ జరిగిన మన సాంస్కృతికాభివృద్ధి సంగతేమిటి?

ఈ ప్రశ్నలకి జవాబు చెప్పవలసిన అవసరం, కాలం, వీలు యీ సంఘాల మాజీ, ప్రస్తుత ప్రెశిడెంట్లకు, ఆ పదవి ఆశించే ప్రవాసాంధ్ర తెలుగు సాంస్కృతిక రంగాల లోని నాయకులకు లేకపోవచ్చు. వారికింకా పెద్దపెద్ద పనులుంటాయి. ముఖ్యమైన బాధ్యతలుంటాయి. ఇటు అమెరికాలో అటు ఇండియాలో చక్కబెట్టవలసిన పనులెన్నో ఉంటాయి. కాబట్టి వారికి తీరిక ఉండదు. కానీ కల్చరల్ కమిటీ ఛైర్‌పర్సన్ హోదాలో కుర్చీ ఎక్కిన వారి మాటేమిటి? వారి బాధ్యత ఏమిటి? అటువంటి వారిపై (కల్చరల్ కమిటీ ఛైర్ పర్సన్) అంత బాధ్యత పెట్టి మనం మన ఇళ్ళలో కాలు మీద కాలేసుకుని, కేజువల్‌గా టీవీ చూసుకుంటుంటే ఈ శృతిలో కాక మరే శృతిలో ఉంటుంది తెలుగు సంస్కృతి?

మానవజాతి విశిష్ట వికాసానికి మూలకారణమైన సంస్కృతి (జాతి జీవన విధానం, సంగీత సాహిత్య కళలు) గతి తప్పుతున్నప్పుడు ప్రభువులు విజ్ఞానవరుల, విద్వాంసుల, విద్వత్సంపన్నులో విచారించి తగు చర్యలు తీసుకుని సాంస్కృతిక పరిరక్షణ చేస్తూ వచ్చారు. నేడు ప్రజలే ప్రభువులు. అందుచే ఆ బాధ్యత మనందరిది. ఇది సరయినది కాదు, ఇది తప్పు అని ఎత్తి చూపించడమే కాకుండా కనీసం కొన్ని సరియైన వాటిని గుర్తించి చూపించడం బాధ్యతగా ప్రవర్తించే వారి లక్షణం. అందుచేత అటువంటి కార్యక్రమాలని, వాటిని జరిపించే శక్తి, ఆసక్తి కలవారిని సూచించడం జరిగింది.

**సూచనలు –**

1. తెలుగుభాష, బట్ట, ఆలోచన, ఆహారం, లాస్యం, విలాసం, వినోదం – తెలుగు జీవన విధానం (కల్చర్) ని ప్రతిబింబిస్తూ ఒక చక్కనైన Mobile exhibition ఏర్పాటుచేసి ఉత్తర అమెరికా అంతా చూపించడం. (శ్రీ ఎస్. వి. రామారావు)
2. కూచిపూడి నృత్యానికి అమెరికా విద్యాలయాలలో గుర్తింపు కలగడానికి కావలసిన ఏర్పాటు చేయడం. (శ్రీమతి పెనుమర్తి శశికళ)
3. మన వాగ్గేయకారుల సంగీత, సాహిత్య సంపదని తెలుగునాట ఇంటింతా నిలపడాన్ని ప్రోత్సహించడం. (శ్రీ దేవరకొండ శ్రీనివాసరావు)
4. తెలుగువారి చరిత్ర, సంస్కృతి, తెలుగుతనం వివరించే సమగ్రమైన web site ని ఏర్పాటు చేయడం (శ్రీ పగిరి మదనమోహన్)
5. తెలుగు సంఘాల సమన్వయ, సహకారాలతో రెండో తరం వారిని, తెలుగుతనం, భారతీయత ద్వారా ప్రపంచ కుటుంబంలో మంచి సంస్కృతి కలవారిగా నిలబడడానికి కావలసిన అవకాశాలు, వాతావరణం కల్పించడం. (శ్రీ కోటపాటి సాంబశివరావు)

ఇవన్నీ ఎందుకండీ? ఏ జాతి బహుముఖంగా బలవంతులై ఉంటారో వారి సంస్కృతి వర్ధిల్లుతుంది, అంటారా? అది నిజమే. మరి తెలుగు జాతి బహు ముఖా భివృద్ధికి తానా, ఆటాలు, మిగిలిన సంఘాలు ఏంచేస్తున్నాయో చూద్దాం.

## 3. జన్మభూమికి ప్రవాసుల "శతకోటి" నోటి మాట

కనీసం 250,000 కోట్ల రూపాయల (5.32 బిలియన్ డాలర్ల) ఖర్చు తో[13], నిక్కచ్చిగా పనిచేసే ముఖ్యమంత్రితో, ప్రజల "బాగు"కై రాత్రీ పగలూ శ్రమించే అన్ని పార్టీల నాయకులతో, ప్రజాసేవకై public service commission ద్వారా ఎంపిక కాబడ్డ వేలాది public-servants (అధికారులు?) తో విరాజిల్లుతున్న మన రాష్ట్ర

అభివృద్ధి ఎలా ఉంది? ఆర్ధిక, ఆరోగ్య, మరియు సామాజిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని నిపుణులందరి ఆమోదంతో మానవ అభివృద్ధి సూచిక ( Human Development Index ) ని తయారుచేశారు ఐక్యరాజ్యసమితి అభివృద్ధి విభాగం వారు [14]. ప్రస్తుతం సూచిక అందుబాటులో ఉన్న భారతదేశం (0.423) లోని 16 రాష్ట్రాలలో 1వ స్థానం కేరళ (0.603), 10వ స్థానంలో ఉంది ఆంధ్రప్రదేశ్ (0.400)! [15] అంచనాల ప్రకారం కొన్ని జిల్లాలు అతి వెనకబడ్డ ఆఫ్రికా దేశాలకంటే వెనకబడ్డవిగా ఉన్నాయి.

"ఛా! ఏ can't believe it. You don't like India. CEO-CM is great. Bill Gates likes him, I am proud of my state!" అని పార్టీలో బీర్ తాగు తూనో, బెంజ్ కారు ఎక్కి పార్టీకి వెడుతూనో, నన్ను కొట్టిపారె య్యవచ్చు, కానీ,5,100 కోట్ల రూపాయల (బిలియన్ డాలర్లు) అప్పు [16] కై రాష్ట్రం బడ్జెట్‌లో 29.5 శాతం వడ్డీ ఏటా కట్టాలి [17].. రాష్ట్రంలో 26,568 గ్రామాలు ఉన్నాయి [18]. వాటిల్లో పెరుగుతున్న ధరలతో పాటు పెరగని కూలి, అది పెంచుతున్న అతి గడ్డు బీదరికాన్ని మోస్తున్న కోటిమంది జనం ఉన్నారు. అలాంటి జీవితాన్ని మోయలేని వాళ్ళు, 1997-98 లో వరంగల్లు, నిజామాబాద్‌లలో ఆత్మహత్యలు చేసుకున్న 400 మందిలా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. [19]

"మరీ చెపుతున్నారండీ, మొన్న మేం ఆంధ్రా వెళ్ళినప్పుడు ఎక్కడపడితే అక్కడ ఫారిన్‌కార్లు, ఫైవ్‌స్టార్ హొటళ్ళు, సెల్‌ఫోన్లు, డబ్బు పారేస్తే అమెరికాలో దొరికేవన్నీ దొరుకుతున్నాయి. మునపటిలా కాదు. మీరు మరీ దారుణంగా చెపుతున్నారు" అంటారా? నిజమే. ఆంధ్రప్రదేశ్ వెళ్ళి మన స్నేహితులు, బంధువుల మధ్య తిరిగే మనం, "దాబుణాంధ్ర" చూడలేని, "దీనజనఘోష" వినలేని దూరంలో ఉంటున్నాం మరి. ఆంధ్రప్రదేశ్ జనాభా లో 15.9 శాతం (కోటి 19 లక్షల మంది) బీదవాళ్ళు ఉన్నారని కేంద్రం Lakadawala commission లెక్కల ప్రకారం అంటుంది. కాదు, ఇంకా ఎక్కువ మందే బీదవాళ్ళున్నారు మా రాష్ట్రంలో అని రాష్ట్రప్రభుత్వం అంటుంది [20]. దారిద్ర్యం తగ్గింది అనడం తెలివి తక్కువ మాట. సంపద పెరిగింది. అసమానత పెరిగింది. గత పదేళ్ళలో ఉన్నవారికి, లేనివారికి మధ్య ఆర్ధిక అసమానత అత్యంతవేగంగా పెరిగింది అంటారు ప్రముఖ తెలుగు పాత్రికేయు డైన శ్రీ పి. సాయినాథ్. [21]

అయితే ప్రగతి లేదా? ఎందుకు లేదు, ఉంది. చాలా ఉంది. కాని ఆర్ధికాభివృద్ధి అతి కొద్ది మందికి మాత్రమే పరిమితమై పోతున్నది. మన శరీరంలో ఏదో ఒక భాగమే మిగిలిన వాటికంటే ఎక్కువగా పెరిగితే దానిని "వాపు" అంటాం. జబ్బుగా గుర్తిస్తాం. వైద్యం ద్వారా నయం చేసుకుంటాం. కాని పెరుగుదల అని అనం. అలాగే ఆర్ధిక అసమానతలని గుర్తించి, నయం చేసుకొని, రాష్ట్ర ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. " ఆంధ్రప్రదేశ్ 2005 నాటికల్లా సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తుంది తెలుసా?" ఉద్దేశం మంచిదే. రాష్ట్రంలో ఉన్న 1.75 కోట్ల మంది 5-14 వయసున్న బాలబాలికలలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే 45 లక్షల మంది ఎటువంటి బడికీ వెళ్ళడం లేదు [22]. వీరిని బడికి పంపి కనీసం ఐదేళ్ళు బడిలో చదువుకునేలా చేయాలంటే రాష్ట్రప్రభుత్వం ప్రతి ఏటా కనీసం 950 కోట్లు అదనంగా ఖర్చు పెట్టాలి. అందుకే మళ్ళీ ప్రపంచ బేంక్ వద్ద ప్రతి ఏటా 1,000 కోట్లు రూపాయలు కనీసం ఐదేళ్ళ పాటు అప్పు కావాలి [23]. అంటే మరో 5,000 కోట్లు రూపాయలు (1.06 బిలియన్ డాలర్లు) అప్పు అన్న మాట.

అయితే ఈ రాష్ట్రం ఇంక బాగుపడదా? ఇంక ఆశ లేదా? ఉంది. బాగుపడుతుంది. ఎందుకంటే ప్రభుత్వం ఇప్పుడిప్పుడే తన లోటుపాట్లని తెలుసు కుంటున్నది. ఒప్పుకుంటున్నది [24].1956 నుంచి గల ప్రభుత్వ బడ్జెట్ వివరాలు అందరికీ తెలిసేలా ఇంటర్‌నెట్ పై ఉంచింది [25]. ప్రవాసాంధ్రులని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములుగా చేరమని పదేపదే కోరిన ముఖ్యమంత్రి చక్కనైన అవకాశాన్ని కల్పించగలరని అనిపిస్తున్నది.

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి ప్రవాసాంధ్రులు ఎందుకు ఆలోచించాలి?**

ఏనేల నుండి అస్తిత్వం పొంది జీవి అయ్యామో, ఏనేల గాలి పీల్చి పెరిగామో, ఏనేలపై ఆటలు ఆడి ఎదిగామో, ఏనేల నేర్పిన పాఠాలే నేటి అర్హతల పునాదులుగా ప్రవాసంలో అతి ప్రతిభావంతమైన జాతి ప్రతినిధులుగా, ప్రజ్ఞావంతులుగా, అభివృద్ధి సోపానాలను ఆదరాబాదరాగా ఎక్కడానికి అవకాశం కల్పించిందో, ఆనేల వైపు ఒక్కసారి చూడండి. తొలకరిలో వర్షపు నీటి బొట్టుకై ఎదురుచూసే బీటలు వారిన పంట నేలలా వేలాది గ్రామాలు నిస్వార్ధసేవ చేసే వారికై ఎదురు చూస్తున్నాయి. అత్యంత ఆధునిక సాంకేతిక ప్రపంచంలో బ్రతుకుతూ దానిని మరింత అభివృద్ధి చేయడానికై ఎన్నో ఉపాయాలు ఆలోచించగల శక్తి ఉన్న మీరు కొద్దికాలాన్ని, కొన్ని ఆలోచనలని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికై వెచ్చించడంలో చాలా తృప్తి పొందగలరు. వాదాలకి, వివాదాలకి దూరంగా, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య వాతావరణంలో స్వశక్తి మీద బ్రతుకుతూ, అక్రమైన ఆర్జన, అర్హత లేని పదవి వంటి వ్యామోహాలకు లోను కావలసిన అవసరం లేని ప్రవాసాంధ్రులుగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మీవంతు మీరు చేయవలసిన అవసరం ఎంతో ఉంది.

**ప్రవాసాంధ్రులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఏవిధంగా సహాయం చెయ్యగలరు?**

ప్రపంచంలో ఉన్న ప్రవాసాంధ్రులు అందరూ కలిసి ముందుకు వచ్చి, వారివ్వగలిగినంత ఇచ్చినా అది కావలసిన దానిలో 1% కూడా కాకపోవచ్చు. అంత డబ్బు ఇవ్వలేకపోయినా ఈసమస్య నుండి బయట పడడానికి ఏదో ఒక ఉపాయం ఉండాలి కదా! శతకోటి దరిద్రాలకి అనంతకోటి ఉపాయాలు ఉంటాయంటారు. అన్ని ఉపాయాలు కాకపోయినా కొన్నైనా ఇవ్వగలరు కదా, కొంతైనా పని చెయ్యగలరు కదా! సమయానికిచేస్తే, అది అవసరంలో ఉన్నవారికి "శతకోటి"కి సమానం.

ఆంధ్రప్రదేశ్‌లోని సమస్యలు అన్నింటిని పరిష్కరించడానికి చాలినంత డబ్బు ప్రభుత్వం దగ్గర లేదు. మనం ఇవ్వలేం. మరేం చెయ్యాలి? ప్రభుత్వం చాలా డబ్బు జీతాలకి, అధికార యంత్రాంగం నడపడానికి ఖర్చు చేస్తుంది. దానిని ఉన్నట్టుండి తగ్గించలేరు. కాని ఖర్చుఅయ్యే ప్రతి రూపాయికి ఇప్పటికంటే ఎక్కువ ప్రతిఫలం వచ్చేటట్టు చేయవచ్చు. అలాగే అప్పు వినియోగించే పద్ధతులను అధిక ఫలితాలను ఇచ్చేటట్టు, దుబారాని తగ్గించేట్టు చేసే అవకాశం ఉంది. ఈ పనిచేయడం సులభం కాదు . ఎందుకంటే ఇది ప్రజలలో జీర్ణించి ఉన్న పనితీరుకి సంబంధించిన విషయం. కాని ప్రయత్నించాలి.దాని ద్వారా, మనం దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను, వాటివల్ల కలిగే వెనకబడినతనాన్ని తగ్గించవచ్చు. (శ్రీ వేమూరి వేంకట రామనాథం) .

ఆర్ధిక అసమానత, బీదరికం ఒక్క ఆంధ్రప్రదేశ్ సొత్తే కాదు. ప్రపంచంలో ఎన్నో దేశాలు ఈ పరిస్థితిలోనే ఉన్నాయి. ప్రపంచం మొత్తం మీద కొన్ని వేల మంది మానవాభివృద్ధికై కృషి చేస్తున్నారు. వారి వారి ప్రణాళికలలను, ఫలితాలను ప్రతి ఏటా Global Development Net

(GDNET)[26] పరిశీలించి, అత్యున్నతమైన ప్రణాళికలను గుర్తిస్తారు. 2000 సంవత్సరం నాటికి వచ్చిన ఎన్నో ప్రణాళికలలో మన రాష్ట్రానికి ఉపయోగపడేవి, మీమీ వృత్తిపరమైన అనుభవాలకు దగ్గరగా ఉండేవి, మీకు ఆసక్తి ఉండేవి ఉంటాయి. వాటిలో మీకు నచ్చిన దానిని తీసుకుని, పరిశీలించి, ఆంధ్రప్రదేశ్‌లో ఆచరణలోపెట్టండి.

అక్షరాస్యత అంటే పిల్లలు బడికి వెళ్ళడమే కాదు. నిజంగా అక్షరాస్యులు కావాలి కూడా. ముంబాయిలో గత కొద్ది సంవత్సరాలుగా పనిచేస్తున్న ప్రథమ్ అనే సంస్థ[27] ప్రభుత్వ పాఠశాలలలో ప్రాథమిక విద్యా రంగంలో విశేషమైన కృషి చేస్తున్నది. వారి అనుభవం ప్రకారం ప్రభుత్వం ప్రాథమిక విద్యకై పెట్టే ఖర్చులో 1 శాతం ఖర్చుతో మాత్రమే మంచి ఫలితాలను సాధించవచ్చు. ఇందుకుగాను ప్రథమ్, GDNET వారు ఎంపిక చేసిన అత్యుత్తమమైన మూడు ప్రణాళికలలో ఒకదానిగా గుర్తించ బడింది. మరి అటువంటి ఆలోచనలను మరిన్నింటిని వివిధ రంగాలలో ప్రవేశపెట్టాలి. ఈపని ప్రవాసాంధ్రులు చెయ్య వచ్చు కదా!

ఐతే, ఇలాటి ప్రణాళికల ఆచరణలో చాలా ఇబ్బందుల్ని ఎదుర్కోవడానికి సిద్ధం అయి ఉండాలి. ఏ పని చెయ్యాలన్నా ఏ ప్రజల అభివృద్ధికై పనిచేస్తామో ఆ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆఖరికి ప్రభుత్వ యంత్రాంగం వెయ్యి అడ్డంకులు కలిగిస్తారు. నిజమే, స్వానుభవంతోనే ఒప్పుకుంటాను. కానీ, మీమేధస్సు తో, కృషితో, పట్టుదలతో విదేశంలో ఎన్నో రకాల అడ్డంకుల్ని, వివక్షతలనీ ఎదుర్కొని వృత్తి, వ్యాపార, సామాజిక, ప్రస్తుతం రాజకీయ రంగంలో కూడా, నిలదొక్కుకుని పదవులు, గౌరవాలు పొందుతున్న మీకు మీనేలపై, మీరు చెయ్యబోయే నిస్వార్థమైన పనులకు వచ్చే అడ్డంకులను, ఇబ్బందులను ఎదుర్కొని పనిచేసే శక్తి ఎందుకు లేదు? ఈ విషయంలో మనలో కొద్దిమంది చాలా అనుభవంతో ఫలితాలు పొందిన వారు ఉన్నారు. వారిని సంప్రదించండి. (శ్రీ వెగేష్న పృథ్వీరాజు).

మనందరికీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఓ వందకోట్ల రూపాయలు ఇవ్వాలన్న ఆశ ఉండవచ్చు. ఇవ్వలేకపోవచ్చు. రాష్ట్రప్రభుత్వం ఏ ఒక్క రంగంలోచూసినా వందల కోట్ల రూపాయల్ని ఖర్చు చేస్తున్నది. అనాలోచితమైన ఆచరణ, అలసత్వం, అధికారదుర్వినియోగం, లంచగొండితనం, ప్రజల నిరక్షరాస్యత, అందరి ఉమ్మడి స్వార్థం వలన ఫలితాలు సక్రమంగా లేవు. ఒక ఏడాది మీకు తోచిన రంగంలో, మీకు నచ్చిన చోట ఆంధ్రప్రదేశ్‌లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనండి. వివరాలు అర్థం చేసుకోండి. పరిస్థితులను గమనించండి. సమస్యలను పరిశీలించండి. ఆచరణయోగ్యమైన పరిష్కారాలను అందించండి. సాధించగల గమ్యాలను ఏర్పాటు చేసుకోండి. మీ ప్రయత్నాల వలన మంచి ఫలితాలు నూటికి ఒక్క శాతం ఎక్కువైనా అది కోటి రూపాయలు ఇచ్చినా మీరు సాధించలేని అభివృద్ధికి సమానం కాదా! ఆలోచించండి. మీకున్న ఆదాయంలో కానీ, కాలంలో కానీ కనీసం 3శాతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మీకు తోచిన విధంగా ఖర్చు పెట్టండి. (శ్రీ దామా వెంకయ్య). అతి ముఖ్యమైన రంగాలలో నిశ్చయమైన అభివృద్ధికి ప్రవాసంలో ఉన్న మనం సంఘటితంగా పాల్గోడానికి కావలసిన ప్రణాళిక తయారుచేసుకోవాలి.

సూచనలు –

1. ప్రాథమిక విద్య. పలురకాల సంస్థలు, వ్యక్తులు చాలా ఏళ్ళుగా ఆంధ్రప్రదేశ్‌లో వివిధ విద్యాసంస్థలని స్థాపించడం కానీ సహాయం అందించడం కానీ జరుగుతున్నది. ఈ ప్రయత్నాలు అన్నింటిని సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రవాసాంధ్రులు పాల్గొనేటటువంటి ప్రణాళిక కావాలి. (శ్రీ పూరకరణం శ్రీకాంత్).

2. ఆరోగ్యం. ప్రవాసంలో ఉన్న తెలుగువారిలో వైద్యులు ముఖ్యులు. కొందరు వారివారి గ్రామాలలో వైద్యసౌకర్యాలు కలిగిస్తున్నారు (ఉదాహరణకు–డా. కోమల, సాంబశివరావు, మల్లంపాటి – వేములపల్లి, కృష్ణా జిల్లా) కానీ, కనీసపు వైద్యసౌకర్యాలు కూడా అందని ఊర్లు ఎన్నో ఉన్నాయి ఆంధ్రప్రదేశ్‌లో. డయేరియా, మలేరియా, ఫైలేరియా వంటి నివారించగల జబ్బులతోనే అత్యధిక జనాభా నేటికీ బాధపడుతున్నారు. వీటిని ఎదుర్కోవడం ఎలా? దానికి తగిన పథకం ఏమిటి? ఈ విషయాలలో అనుభవజ్ఞులను సమీకరించి, వారందరూ కలిసి పనిచేసేందుకు వీలైన ఒక పథకం రూపొందించాలి. (డాక్టర్ వి. కె. రాజు)

3. ప్రజాస్వామ్య పరిరక్షణ. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా చెప్పబడే మన దేశంలో పౌరహక్కులు రక్షించుకోవడం ప్రజల అతిపెద్ద కర్తవ్యం. లోక్‌సత్తా[28] మరియు వివిధ సంస్థలు ఎంతో కొంత, ఏదో ఒక తీరులో పనిచేస్తున్నాయి. వాటినన్నింటిని ఒక సామూహిక శక్తిగా తయారుచేసి, ప్రజా ఉద్యమాన్ని ప్రేరేపించే అవకాశం పదవులు ఆశించని ప్రవాసాంధ్రులకు ఉంది. (డాక్టర్ జంపాల చౌదరి)

4. గ్రామాభివృద్ధి. మన రాష్ట్ర ప్రగతి గ్రామాల ప్రగతిపై పూర్తిగా ఆధారపడి ఉంది. అందుచేత గ్రామాభివృద్ధి అతిముఖ్యం. సుమారు 40 శాతం గ్రామాలు, అంటే 10,000 గ్రామాలు అతి వెనకబడి ఉన్నాయి.[29] వీటి అభివృద్ధికి ప్రయత్నించడం 10,000 తానా సభ్యుల కుటుంబాలకు పెద్ద కష్టం కాదు. సరియైన అవగాహన, అనుభవం ఉన్న వాళ్ళ సహాయం కావాలి (డా. గుత్తికొండ రవీంద్రనాథ్)

ప్రవాస తెలుగు సంఘాలని, వారి సభ్యులని ఉద్దేశించి, వారివారి పని తీరును విశ్లేషించుకోమని సూచించి, ప్రవాసంలో సాంస్కృతిక అవసరాలకు మాత్రమే పరిమితమవక, అర్థతలిచ్చిన నేలను "ఋణాంధ్ర" కాక "స్వర్ణాంధ్ర" కావడానికి తమ తమ పరిధుల్లో పాల్గొనమని ప్రేరేపించడమే ఈ వ్యాసాల ఆశయం. తానా, ఆటా, మిగిలిన సంఘాల ద్వారా సేవ చేసి అనుభవం సంపాదించుకున్న మాజీ నాయకులను, సేవ చేయాలనుకుని పోటీ చేసిన వారిని, గెలిచిన వారిని, సంస్కృతి గురించి సరియైన అవగాహన ఏర్పర్చుకోమని, మాటగా కాక, ప్రయోగాలుగా మాత్రమే కాక, నిజమైన ఆసక్తితో రాష్ట్రాభి వృద్ధికి ముఖ్యంగా గ్రామాభివృద్ధికి కృషి చేయమని అభ్యర్థిస్తున్నాను. పేరు కోసం, స్టాకుల్లో విసిగి విరామం కోసం, ఉబుసుపోక నాయకులు అవుదాం అనుకుంటే సరే. కానీ, మీరు నిజంగా తెలుగు సంస్కృతి, తెలుగు వారి అభివృద్ధి కోరే తానా, ఆటా, ఇతర తెలుగు సంఘాల నాయకులు కావాల నుకుంటే, పోటీలు పడి సేవచేద్దామనుకుంటే, చెయ్యవలసిన పని ఎంతో ఉంది. దానికి పోటీలు లేవు. ఎందరినా చెయ్యగలిగినంత పని ఉంది. రండి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పాల్గొనండి. ఈ సంఘాల ప్రెసిడెంట్లుగా పనిచేసి పొందే తృప్తి కంటే ఎన్నో రెట్లు ఎక్కువ తృప్తిని పొందగలరు. నిజమైన నాయకులవగలరు. అటువంటి పనులు ఇచ్చే ఫలితాల వలన కలిగే తృప్తినా మనసారా పొందమని అనుభవపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను.

(ఈ వ్యాసాలు ఆలోచింపజేయడానికి ఉద్దేశించబడినవి. వీటిలో పేర్కొన్న సంస్థల, వ్యక్తుల సహాయంతో వివిధ రంగాలలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పాల్గొనడానికి ప్రవాసులకు గల అవకాశాలను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ వ్యాసాలు వ్రాయడానికి సహకరించిన మిత్రులందరికి, ముఖ్యంగా ప్రొఫెసర్ వేమూరి వేంకట రామనాథం మరియు డాక్టర్ కలశపూడి వసుంధర దేవి కి కృతజ్ఞతలు.)

వివరాలకు ఈ క్రింది Resources చూడండి.


1. http://www.tana.org/memorg.htm
2. http://www.sil.org/ethnologue/top100.html
3. http://www.tfas.net/telugu_jyothi.html
4. http://www.tana .org/patrika.htm
5. http://www.americabharati.org/0101/index.html
6. http://eemaata.lekha.org
7. http://groups.yahoo.com/group/telugu_unity/message/1644
8. http://www.ogmios.org
9. http://www.tana.org
10. http://www.atasite.com
11. http://www.tiac.net/users/bisa/telugu_chair/other.htm
12. ఆంధ్రుల చరిత్ర, బి. ఎస్. ఎల్. హనుమంతరావు (1989).
13. http://www.ap.gov.in/apbudget/v06_01.htm
14. http://www.undp.org/hdro
15. http://www.undp.org.in/report/idf97/ default.htm
16. "ఈ ఋణాంధ్రం ప్రగతికి చేటు", వార్త, మే 7, 2001.
17. http://www.the_hindu.com/2001/01/02/stories/13020362.htm
18. http://www.andhrapradesh.com
19. "is there room for poverty in media?" p. sainath.
20. http://www.oneworld.org/wacc/twentyfive/sainath.htm
21. http://www.indiaserver.com/thehindu/2000/05/23/stories/ 05232524.htm
22. "2005 నాటికి సంపూర్ణ అక్షరాస్యతే ప్రభుత్వ ధ్యేయం", ఆంధ్రభూమి, దినపత్రిక, ఫిబ్రవరి 2, 2001
23. "ప్రాధమిక విద్యకు వెయ్యికోట్లు ప్రపంచబ్యాంకు ఋణం," ఆంధ్రభూమి, దినపత్రిక, జనవరి 31, 2001
24. "ఈ దుస్థితికి సిగ్గుపడాలి," ఆంధ్రభూమి, దినపత్రిక, ఫిబ్రవరి 2, 2001
25. http://www.ap.gov.in/apbudget/bas55.htm?d1=1955&gopbs=sh ow
26. http://www.gdnet.org/awards-shrtlist2.htm
27. http://www.pratham.org
28. http://www.loksatta.org
29. http://www.tana.org


(అలవాటు...)

లింగధారీ, వాళ్ళావిడా స్వభావరీత్యా ఇలాంటివాళ్ళయినా అమెరికా వచ్చాక వాళ్ళ లిటిగెంట్ థింకింగ్ బాగా ఎక్కువై పదునుబారింది. వాళ్ళమ్మాయికి హైస్కూల్లో వున్నపుడు సరైన గ్రేడ్స్ రాకపోతే రేషియల్ డిస్క్రిమినేషన్ చూపిస్తున్నారని, అందుకనే 'ఎమోషనల్ ఎగనీ', 'సైకలాజికల్ స్ట్రెస్' వల్ల వల్ల తెలివైన తమ కూతురికి మంచి గ్రేడ్స్ రావటంలేదని ఆ స్కూల్ అథారిటీస్ ని లింగధారి స్యూ చేశాడు. గెలిచాడో, ఓడిపోయాడో అతను ఎవ్వరికి చెప్పలేదు. కాని ఆ అమ్మాయి మాత్రం అంతంతమాత్రంగా అతి కష్టమ్మీద హైస్కూల్ చదువు పూర్తి చేసి, ఆ తర్వాత కాలేజీలోచేరి రెండేళ్ళయినా ఏ కోర్సులూ పూర్తి చెయ్యలేక , చివరికి ఒక ఒకేషనల్ ట్రయినింగ్ స్కూల్లో కాస్మటాలజీలో చేరి ఇదిగో ఇప్పటివరకు చదుతూనేవుంది. లింగధారి మాత్రం అందరితో " మా అమ్మాయి చాలా సెల్ఫ్ డిపెండెంట్. అందుకనే మా మీద ఆధారపడటం ఇష్టంలేక తన చదువుకి సరిపడే డబ్బు తనే సంపాదించుకోవటం కోసం ఈ ఒకేషనల్ కోర్స్‌లో చేరింది. త్వరలో తనకు కావల్సిన డబ్బు దాచుకొని మెడిసిన్ చేస్తుంది." అని ఎవరూ అడగక పోయినా అందరూ అడిగినట్లు చెప్పేవాడు.

ఇంక లింగధారి కొడుకు మాత్రం తక్కువ తిన్నాడా? ఒకసారి అతను ఎక్కడికో వెడుతూ స్టాప్ సిగ్నల్ దగ్గర ఆగి వుంటే వెనకనుండి ఇంకో కారు వచ్చి ఇతని కారుని కొంచంగా తాకుతూ ఆగింది అంతే అది ఒక పెద్ద ఏక్సిడెంట్ గా అతను పెద్ద హంగామా చేసాడు. ఇంకేముంది ఈ ఏక్సిడెంట్ లో నాకు చాలా ఇంటర్నల్ ఇంజూరీస్ అయ్యాయని లింగధారి కొడుకుచేత ఇన్సూరెన్స్ క్లెయింకి అప్లయిచేయించాడు. ఇదివరకు అతను గేర్ డ్రయివ్ లో పెట్టబోయి రివర్స్ లో పెట్టి చేసిన చిన్న ఏక్సిడెంట్ లో రేర్ బంపర్ సొట్ట పోతే అదికూడా ఈ ఏక్సిడెంట్ లో జరిగిందని వన్నెచిన్నెలు గా వర్ణించాడు. ఆ తర్వాత చాలా రోజులపాటు లింగధారి కొడుకు మెడకి ఒక బెల్ట్ లాంటిది పెట్టుకుని , ఒంటెలాగ మెడ కదల్చకుండా తిరుగుతూ కనిపించేవాడు. ఎవ్వరూ ఏమీ అడగకుండానే "మొన్న జరిగిన ఏక్సిడెంట్ లో చాలా ఇంటర్నల్ ఇంజరీ అయ్యింది. దెబ్బలు బయటికి కనిపించటంలేదు కాని చాలా బాధగా వుంది. మెడ కదపలేకుండావున్నాను" అనే వాడు బాధగా మొహం పెట్టి. అతను చివరకి ఆ కుక్క బెల్ట్ తీసేసినప్పుడు మాత్రం అందరూ "మన లింగధారి గారి అబ్బాయి మెడకి ఆ కుక్క బెల్ట్ తీసేసినట్లున్నాడే తన పాచిక ఈ సారి పారినట్లులేదు. లేకపోతే లేని నొప్పిని నటిస్తూ అనవసరంగా ఆ బెల్ట్ పెట్టుకున్నందుకు నిజంగానే ఏ మెడ నరాలన్నా పట్టేస్తాయేమోనని భయపడ్డాడేమో" అంటూ చాటుగా గుసగుసలు పోయారు.

ఆ తండ్రికి తగ్గ భార్యాబిడ్డలే అనుకున్నారు వేళాకోళం గా. ఈ కారణాలన్నిటివల్లా లింగధారికి "ప్రొఫెషనల్ స్యూయర్" అని పేరు వచ్చేసింది. ఈ బిరుదు సంగతి లింగధారికి మరి తెలుసో, తెలియదో. ఒకవేళ తెలిసినా తెలియనట్లు లెక్క చేయనట్లు నటిస్తున్నాడో తెలియదు.

"ఈ మధ్య లింగధారి గారి కబుర్లేవీ తెలియటంలేదు. ఆయనేమన్నా ప్రొఫెషన్ మార్చుకున్నాడా" అని ఒకాయన కుతూహలం గా ప్రశ్నిస్తే "అదేమీ లేదండి. సెక్స్యువల్ హెరాస్మెంట్ మీద 55 ఏళ్ళ తన ఆడ బాస్ ని స్యూ చేస్తున్నాడు. " అని ఇంకో ఆయన వేళాకోళంగా సమాధానం చెప్పాడు. "పుట్టుకతో వచ్చిన బుద్ధి మరి- అంత త్వరగా ఎల్లా పోతుంది? అలవాట్లు మార్చుకోవడం అంత తేలికాణ" అంటూ అందరూ వెక్కిరింపుగా ముసిముసి గా నవ్వుకున్నారు.

( అమెరికా తెలుగు కధ 4 వ భాగం నుంచి)

మహిళామండలి సమావేశం జరుగుతోంది. "ఈ సారి మనందరం కాశ్మీర్ వెళదాం" - ఒక వనజాక్షి గారు ప్రపోస్ చేసారు. "మన మొగుళ్ళు ఒప్పు కోరేమోనండి" - మరో విశాలాక్షి అనుమానం వెలిబుచ్చింది. "నిక్షేపంలా ఒప్పుకుంటారు. రాత్రిళ్ళు లేట్‌గా వచ్చావేం? తాగారా? పేకాటలో అంత డబ్బు తగలేసేరేం? " అని అడిగేవాళ్ళుండరని మన్ని తప్పకుండా వెళ్ళమంటారు " ధీమాగా చెప్పింది వనజాక్షి. (ఎక్కడో విన్నది - రచయితకు ధన్యవాదాలు)

ఒళ్ళు తగ్గించుకోమని సలహా ఇస్తే మా పరంధాం గాడి సమాధానం: "పోనిద్దూ. ఇప్పుడు కష్టపడి ఓ ఏభయి కేజీలు తగ్గేననుకో. రేప్పొద్దుట ఏ సైంటిస్టో కొవ్వు శరీరానికి చాలా మంచిది, బరువు తగ్గించుకునే తెలివితక్కువ పని చెయ్యకండి అని సలహా ఇచ్చాడనుకో. మనం పడ్డ శ్రమ అంతా వృధా అవుతుందికదా? "
(ఎక్కడో విన్నది - రచయితకు ధన్యవాదాలు)

## Kalanjali School of Dance
(An academy of Indian Classical Dance)

**Classes offered in Bharatanatyam, Kuchipudi Styles**
By
Smt. Sudha Devulapalli
Weekdays & Weekends
At Kendall Park & Edison
(732) 398-0849

Registration is now going on for beginners and advanced levels

శ్రీమతి దేవులపల్లి సుధ గారిచే

భరత నాట్యం, కూచిపూడి పద్దతులలో నృత్య శిక్షణ

కెండెల్ పార్క్, ఎడిసన్, న్యూజెర్సీలలో



## All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.

High Quality Personalized Care

**Hours by Appointment**

24 Plaza 9
Englishtown, NJ 07726
(732) 431-2622

## Lakshmi Nandiwada
M.D.,F.A.A.P

Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9
Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

## Prem A. Nandiwada M.D.,M.S.

Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9
Englishtown, NJ 07726
**(732) 625-0210**

267 Hobart Street
Perth Amboy, NJ 08861

200 Perrine Road, Suite 227
Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

# వినాయక చవితి కథ

శ్రీనివాస ఫణి కుమార్ డొక్కా

" అప్పుడే బోటస్కుర్రు బస్సు కూడా వెళ్ళిపోయింది. అంటే టైము పన్నెండైపోయింది. అన్న బాపేశ్వర శర్మ గారిని పర్మిషనడిగేసి గేటుదెగ్గర నాకోసం ఎదురుచూస్తూ వుంటాడు. ఈ సోషలు మేష్టారేమో..ఎంతకీ వదలట్లేదు. ఏం చెయ్యాలబ్బా.... " అని అనుకుంటూండగానే బయట రెండు పాలపిట్టలు జంటగా ఎగురుతూ కనిపించేవి కిటికీ లోంచి. వెంటనే " మైనా చుంగీ ... మైనా చుంగీ.. " అని అనేసి, చూపుడు వేలు మూడు సార్లు ముద్దెట్టేసుకుని " యింక యివాల్టికి పాఠాలు ఆపెయ్యాలి, స్కూలొదిలెయ్యాలి " అని కోరేసుకుని మెల్లిగా మేష్టారి వైపు చూసేవాణ్ణి మంత్రం పని చేసిందో లేదో అని. అప్పుడే మేష్టారు అనేవారు " యింకివాల్టికి పాఠం చాల్రా, రేపు వినాయక చవితి కదా. అందుకని, అందరూ తొందరగా ఇళ్ళకెళిపోదురుగాని " మంత్రం పని చేసినందుకు భలే సంతోషం వేసేది. వెంఠనే తెచ్చుకున్న మూడు పుస్తకాలూ సంచీలో వో మూలకి కుక్కేస్తుండగా " మేష్టారండీ .. మరేమో ఇవాళ ఐక్యరాజ్య సమితి గురించి అప్పజెప్పించుకుంటానన్నారు కదండీ, మరి..." అనేవాడు గోపి గాడు. నాకు వొళ్ళు మండిపోయేది. " ఐక్యరాజ్య సమితిట ఐక్యరాజ్యసమితి .... ఐక్యరాజ్య సమితిలా మొహం వీడూను " అని లోపలే తిట్టుకునేవాణ్ణి. మళ్ళీ మేష్టారే అందుకుని .. " లేద్రా. సెలవలయ్యాకా సోమవారం చూద్దాం. యింకిప్పుడు యిళ్ళకెళ్ళి హాయిగా రేపు పండగ జరుపుకోండి. వినాయకుడికి శ్రద్ధగా పూజ చేసుకోండి, కావలసినంత చదువూ, ఆపైన డబ్బూ యిస్తాడు దేవుడు.... " ఇంకా యేవేవో చెప్పేవారు మేష్టారు. కానీ నేను అప్పటికే గేటు దెగ్గరకొచ్చేసే వాణ్ణి. నన్ను చూసి అన్న " యింత లేటుగానా రావడం? యీపాటికి అందరూ కోసేసుంటారు, సర్లే పద " అంటూ పరిగెత్తుతూ నడిచే వాడు. వెనకాలే నేను పడుతూ లేస్తూ పరిగెత్తేవాణ్ణి. గబగబా కొంచెం దూరం వచ్చేసేవాళ్ళం, దిక్కులు చూడకుండా. ఎందుకంటే అక్కడ చూడ్డానికే తప్ప కొయ్యడానికేం లేదు. సినిమా హాలూ, చెక్కావాడి కొట్టూ, కంచెర్ల వాడి పుస్తకాల దుకాణం.. ఎన్ని సార్లు చూసినా యివే.. అందుకే అవన్నీ దాటి వచ్చేసే వాళ్ళం యెర్రమిల్లి వాళ్ళింటిదాకా. ఎర్రమిల్లి వాళ్ళది ప్రహారీగోడ ఎత్తుగా వుండేది. లోపల్నించి సీతాఫలం చెట్టు కనిపించేది కానీ, నాకు అందేది కాదు. అందుకే నన్ను " యెవరన్నా చూస్తున్నారేమో అన్నివైపులకీ చూస్తూవుండు ... ఎవరైనా చూస్తే వెంఠనే నాకు చెప్పేయ్ " అని పురమాయించేసి, అన్న మెల్లిగా కాళ్ళెత్తి, చేతికి అందిన కొమ్మని చటుక్కున విరిచేసి సంచీలో కూరేసేవాడు. ఆ యింటిలోపల్నించి " ఎవర్రా అక్కడ " అంటూ మామ్మ గారి కంఠం వినిపించేది. వెంఠనే అక్కడినించి పరుగు. పరిగెత్తేసి కోనసీమా బేంకుదాకా వచ్చేసేవాళ్ళం. అక్కడ కాసేపాగి ఆయాసం తీర్చుకున్నాకా, అన్న మెల్లిగా కొమ్మ బైటికి తీసి, దానికున్న రెండు చిన్న సీతాఫలంకాయలు ముచికతో సహా విరిచి నా సంచీలో వేసి " కాయలు నీ సంచీలో. ముచికలు విరిగితే చూస్కో. నీకే పాపం..." అనేవాడు. " అమ్మో " అని సంచీ కొంచెం జాగ్రత్తగా పట్టుకునే వాణ్ణి, ఎందుకైనా మంచిదని. మెల్లిగా బేంకు కాంపోండులోంచి వచ్చేవాళ్ళం. బాంకు చుట్టూ బోల్డంత ఖాళీ స్థలం. దాంట్లో ఓమూల పెద్ద ఉమ్మెత్త పొద. అన్న జామెట్రీబాక్సులోంచి వో బ్లేడు ముక్క బైటికి తీసి, రెండు పెద్ద పెద్ద ఉమ్మెత్తకాయలు కోసేవాడు. నన్నుదూరంగానే వుండమనే వాడు, ముళ్ళుగుచ్చుకుంటాయని. కానీ అన్నకి తెలియకుండా నేనూ రెండు చిన్నకాయలు కోసేసేవాణ్ణి. అన్నీ సంచీలో వేసుకుని మళ్ళీ బయల్దేరేవాళ్ళం. యింతలో యేదో గుర్తుకొచ్చినవాడిలా " ఆగు , ఇప్పుడే వస్తా " అని అన్న దూరంగా చిన్న పొదకేసి పరిగెత్తి, జాగ్రత్తగా నాలుగు జిల్లేడు ఆకులు కోసి, రుమాల్లో పెట్టేసి తెచ్చి సంచీలో వేసేసుకుని, " పద, తొందరగా వెళ్ళాలి, ఇంకా బోల్డు కొయ్యాలి " అంటూ ముందు వెళిపోయేవాడు, వెనకాలే నేను. దారిలో కనిపించిన ప్రతీ యింట్లోకీ పరీక్షగా చూసుకుంటూ వచ్చేవాళ్ళం. ఇంట్లో చెట్లుండి, అవి బైటికి అందుబాటులో వుంటే చాలు, ఎవరూ చూడకుండా కొన్ని ఆకులు దూసేసే వాళ్ళం. ఇంతలోనే నేను అన్న దగ్గిరికొచ్చి " ఇదిగో చూడు..బోల్డంత పత్రి కోశా " అనేవాడిని, అన్నకి తెలీకుండా, వెనకాలే నడుస్తూ కోసిన కొన్ని ఆకుల్ని చూపిస్తూ. " ఏవాకులివి? " అనేవాడు అన్న. " ఏమో....అశోకపత్రేమో.." అన్నా మెల్లిగా. " అశోక పత్రీ లేదు, అక్బర్ పత్రీ లేదు. పిచ్చాకులన్నీ కొయ్యకు " అంటూ వెళిపోయేవాడు. " సర్లే..యేదో, పాపం దేవుడు తింటాడు కదా అని కోస్తే....అయినా మనకెందుకులే.." అనుకుంటూ, కొన్ని లేతాకులు వుంచుకుని, మిగిలినవి పారేసి, ఆ లేతాకుల్తో బొత్తాలు పెట్టుకుంటూ వెనకాలే వెళ్ళేవాణ్ణి. అప్పుడు వచ్చేది దేవగుత్తాపు అమ్మమ్మగారిల్లు. పెద్ద స్థంభాలు, లావుగా, వెనకాల పేద్ద చెక్క తలుపులు, వో స్థంభానికి జార్లా పడి సన్నగా తాతగారు. ఆయన ముడిచేసి వేళ్ళాడదీసిన తెల్ల గొడుగులా వుంటారు, మాట్లాడకుండా ఎటో పైకి చూస్తూ. ఒక తలుపు తీసే వుండేది ఎప్పుడూ. అన్నయ్య తలుపు పక్కనే నించుని, లోపలికి చూస్తూ " అమ్మమ్మగారూ..మరేమో కొంచెం పత్రి కోసుకోవచ్చాండీ? " అని పిలిచేవాడు. ఆవిడ మెల్లిగా బైటికొచ్చి " రండి, మీదే ఆలీసం. పెరట్లో అప్పుడే మీ రాంబంట్లంతా వున్నారు. చెట్లు ఎక్కకండి, జాగ్రత్తసుమా " అంటూ లోపలికి పంపించేవారు. మేములోపలికెళ్ళేసరికి జామ చెట్టుమీద గోనెళ్ళాడూ, పెద్ద వుసిరి చెట్టుమీద పెండ్యాలగాడూ. " పెద్ద కాయలేమీ లేవురా, కావాలంటే చెట్టు చూస్కో " అనేవాడు గోనెళ్ళాడు జేబులు దాస్తూ. " నీ మొహం. తినడానికి కాదుగా. పాలవెల్లికి పిందెలే కావాలి, యిలా విసురు కొన్ని " అనేవాడు అన్న. జామ, వుసిరి, మావిడి, సపోటా, పనస..ఇలా కనిపించిన ఆకులూ, పిందెలూ అన్నీ కోసేసేవాళ్ళం. అందవు కాబట్టి ఒక్క కొబ్బరాకుల్ని మాత్రం వదిలేసేవాళ్ళం !! " ఒరేయ్. అమ్మమ్మగార్ని యింకో సంచీ వుందేమో అడుగు " అనేవాణ్ణి నేను. అన్న వెళ్ళి " అమ్మమ్మగారండీ..దేవుడి పత్రికోసం యింకో సంచీ వుందాండీ? " అని అడిగేవాడు అమాయకంగా. అసలు అన్న అలా అడిగితే ఎవరైనా ఇచ్చేస్తారు. " రామం, యింక కోసిన పత్రి చాల్రా. యిప్పటికే రెండైపోయింది. యింట్లో అమ్మ భోజనం చెయ్యకుండా మీకోసం కనిపెట్టుకునుంటుంది. గబ గబా వెళ్ళి భోంచేసేసి పడుకోండి. మళ్ళా రేపు పెందలాడే లేవాలా?.." అనేవారు, కొంచెం పత్రి తీసుకుంటూ. యింక సరే అనుకుని నేనూ అన్నా యింటికొచ్చేసి, ముందుగదిలో వోపక్క, తెచ్చిన పత్రీ, కాయలూ అన్నీ గుమ్మరించేసేవాళ్ళం. " యింతసేపూ ఎక్కడ తిరిగొస్తున్నార్రా? ఆకులు చూస్తే ఆకలీ పాడూ ఏవీ తెలియలేదా? " అడిగేది అమ్మ. మళ్ళీ తనే " సర్లెండి. కాళ్ళూ చేతులూ కడుక్కు రండి, భోంచేద్దాం, నీరసవొస్తోంది " అని వొంటింట్లోకెళ్ళిపోయేది. పసరు అంటుకున్న చేతులూ, దుమ్ముపట్టేసిన కాళ్ళూ శుభ్భ్రంగా కడిగేవాళ్ళం. వేలులో యేదో కలుక్కుమనేది. మెల్లిగా చెయ్యి జేబులోకి దూరుస్తూంటే చూసి " ఏమైంది వేలుకి? " అడిగేవాడు అన్న. " ఏమో, తెలీదు, ఏదో గుచ్చుకుందేమో..." అనేవాణ్ణి మెల్లిగా గొణుగుతూ. " అవును

మరి. దొంగతనంగా ఉమ్మెత్తకాయలు కోస్తే అలాగే గుచ్చుకుంటుంది, చెయ్యిలాతే..." అని, వెనకాతల జేబులోంచి పెద్ద పిన్నీసు తీసి, ముల్లు ఇట్టే తీసేశాడు. " యింతేనా, యింకెక్కడైనా గుచ్చుకుందా? " అడిగేవాడు. " లేదు " అనేవాణ్ణి మెల్లిగా. " నిజం చెప్పు. మళ్ళీ తరవాత నొప్పెడుతుంది " కొంచెం మెల్లిగా అడిగేవాడు. వెంఠనే మోచెయ్యి చూపించేవాణ్ణి " యిక్కడ గుచ్చుకోలేదు, గీరుకుంది " అంటూ. " దానికి ఆనక అమ్మకి తెలీకుండా, ఆయింటుమెంటు రాస్తాలే " అనేసి చెయ్యుచ్చుకుని లోపలికి తీసుకెళిపోయేవాడు. యిద్దరం భోంచేసి చిన్న పట్టిమంచం మీద అటూ, ఇటూ నిద్దరోయేవాళ్ళం. సాయంకాలం పెదనాన్న గారితో చెరువుగట్టుమీదకెళ్ళి కలవపూలు కొనుక్కొచ్చేవాళ్ళం. వాటన్నిటినీ పెద్ద బిందిలో వేసి జాగ్రత్తపెట్టేది అమ్మ. మధ్యలో లేతపసుపు రంగూ, బయట తెలుపూ, కాడ ఆకుపచ్చా...ఎంత బావుంటుందో కలవపువ్వు. నేను కొట్టువాణ్ణడిగి రెండు తామరాకులు కూడా తెచ్చుకునేవాణ్ణి ఆడుకోడానికి. తామరాకుమీద పౌడరేసి, కొంచెం నీళ్ళు చల్లి ముత్యాలు చేసి, వాటితో ఆడేవాణ్ణి. నాన్నగారు రాత్రి వచ్చేవారు రామచంద్రపురంనించి. మొక్కజొన్నపొత్తులూ, వెలక్కాయలూ, చెరుకుగడా, రంగు వినాయకుడి బొమ్మా తెచ్చేవారు. రాత్రి భోయనాలయ్యాక " ఏరా. మరి పాలవెల్లి కట్టేసుకుందామా? " అని అడిగేవారు. అన్న రెడీ అయిపోయేవాడు. నాకు నిద్దరొచ్చేది. ఐనా సరే అన్న రెడీ కాబట్టి నేనూ రెడీ ఐపోయేవాణ్ణి. నాన్నగారు వెదురు బద్దలు చీల్చి, సన్నగా చెక్కి, కొంచెం తడిపి, పసుపు పట్టించి, చిన్న చిన్న మేకులు కొట్టి పాలవెల్లి చేసేవారు. యింతలో అన్న దారబ్బండా, కత్తెరా పుచ్చుకుని వచ్చేవాడు. అవి నేను పేచీ పెట్టి తీసేసుకునే వాణ్ణి. " నీకు చేత కాదురా. దారాలన్నీ చక్కగా సమంగా కత్తిరించాలి, వాణ్ణి చెయ్యనీ " అనేవారు నాన్నగారు. సరే అని నేను కాయలు కట్టడానికి తయారయ్యేవాణ్ణి. నాకు ముడి వెయ్యడం రాదు. ముచిక మధ్యలో పెట్టి, దాని చుట్టూ దారం చుట్టి, ముడివేసేసరికి ముచిక జారిపోయి, వేలు ముడిలో వుండిపోయేది. అమ్మా, అన్నా వొకటే నవ్వు.. అమ్మ అనేది " వొరేయ్ శీనా! నువ్వు దారాలకి పసుపు పట్టించు, యింద " అని. సరే కదా అని నేను దారాలకి పసుపు రాసే వాణ్ణి, సులువు కూడా కాబట్టి. అమ్మ, అన్నా, కాయలన్నిటికీ పసుపుపెట్టి, దారం కట్టేసేవారు. వెలక్కాయలకి కుంఖం కూడా పెట్టేవారు. మొక్కజొన్న పొత్తులు దొరకడం కష్టం కాబట్టీ, దొరికినా తింటే కడుపునొప్పొస్తుంది కాబట్టీ, అచ్చంగా నాలుగే తెచ్చేవారు నాన్నగారు. వాటి రెక్కలు కొంచెం వెనక్కి మడిచి, పైన దారం కట్టి పాలవెల్లికి నాలుగువైపులా కట్టేవారు. పిచుగడ్డంతో వున్న మొక్కజొన్న పొత్తుని చూస్తే, సాయంత్రం కొట్లలో సాంబ్రాణి వేసే పీరు సాయబులా వుండేది. కాయలన్నీ కట్టడం పూర్తయ్యేసరికి నాకు నిద్దరొచ్చేది. తరవాత అన్న పాలవెల్లి మధ్యలో బల్బు కూడా పెట్టేవాడు. పాలవెల్లిని మా అటక్కొయ్యికి కట్టేసి రెడీ చేసేసేవాళ్ళు నాన్నగారూ, అన్నా. నేను పొద్దున్న లేచే సరికి తోరణం కూడా కట్టేసేవారు. గబగబా స్నానం చేసి, కొత్తబట్టలు కట్టేసుకుని, నేనూ, అన్నా, నాన్నగారూ వెళ్ళి మట్టి వినాయకుణ్ణి కొనుక్కొచ్చేవాళ్ళం, న్యూస్ పేపర్లో చుట్టి చాలా జాగ్రత్తగా. యింటికొచ్చాకా దానికి అక్షింతలు అద్దేవాడు అన్న. యింకా కలవపూల కాడలు కొంచెం కొంచెం గిల్లి, వాటితో దండలు కూడా చేసేవాడు. రంగు వినాయకుణ్ణి బీరువాలోంచి తెచ్చి చూపించేవారు మాకు. " చిన్నగా వుంది నాన్నగారూ. యీ సారి పెద్ద బొమ్మ కొనుక్కుందాం "అనేవాణ్ణి. " నీ తలకాయి. మనకసలు మట్టి వినాయకుడే ముఖ్యం. యీ రంగుబొమ్మలన్నీ ఊరికే, షోకుకి తప్ప, పూజకి పనికిరావు " అనేవారు నాన్నగారు. అందరం పూజకి కూర్చునేవాళ్ళం. పాలవెల్లికింద ముగ్గేసి, దానిమీద పెద్ద పసుపు పీట వేసి, పీట మీద మళ్ళీ ముగ్గేసి, తమలపాకులో పసుపు వినాయకుణ్ని పెట్టి, ఆ తరవాత మిగతా వినాయకుళ్ళనీ, దేవుళ్ళనీ పీటెక్కించి, ఛత్రం పెట్టి, దీపాలు పెట్టి, అగరత్తు వెలిగించి, హారతిచ్చి పూజ మొదలుపెట్టేది అమ్మ. నెమలికంఠం రంగు పాత మడి పట్టుచీరా, తలకేమో లేత ఆకుపచ్చ గళ్ళ తువ్వాలు ఓ పక్కకి చుట్టుకుని, అమ్మ అచ్చం - ఆండాళ్ అమ్మవారుంటారే.. అలా - భలే వుండేది. కాసేపు పూజయ్యాకా " ఏరా పిల్లలూ, అష్టోత్తరవా? సహస్రం చదవనా? " అడిగేది. " ఇప్పుడెక్కడి సహస్రవే, వీళ్ళుండలేరు. ఈ సారికి అష్టోత్తరం కానిచ్చెయ్ " అనేవారు నాన్నగారు. అసలు నాన్నగారికే ఆకలేస్తోందేమోనని నాకు అనుమానం వచ్చేది. మనకెందుకులే అని వూరుకునేవాణ్ణి. ఇంతలో మహా నైవేద్యం. బొబ్బర్లుండ్రాళ్ళూ, కజ్జికాయలూ, చక్రపొంగలీ, పులిహోరా, పళ్ళూ, తేనే, నెయ్యీ, పెరుగూ, పాలూ యిలా ఎన్నో. నోరూరిపోయేది. పూజ త్వరగా అయిపోతే బావుణ్ణనిపించేది. అమ్మ కథ చదివేది. కథ బానే వుండేది కానీ, కృష్ణుడు జాంబవతిని పెళ్ళిచేసుకోవడం నాకర్థమయ్యేది కాదు. జాంబవంతుడు ఎలుగుబంటి కదా మరి.. అయినా సరేలే, అసలే ఆకలేస్తోంది, అనుకుంటూ కథ వినేసి, గుంజీళ్ళు తీసేసి, అక్షింతలేసేసుకుని, అన్నం తినేసేవాళ్ళం. అన్నం కన్నా ఎక్కువ ఉండ్రాళ్ళూ, వాటికి మించి లస్కోరా. ఆయాసంతో మంచమెక్కి పడకేసేవాళ్ళం. సాయంత్రం, లేచాకా, అమ్మ వచ్చి " ఏరా శీనూ, అట్టలేద్దామంటే నీ పుస్తకం వొక్కటీ కనబడదు. ఎక్కడున్నాయిరా? " అనేది. " అన్నీ దేవుడి దగ్గర పెట్టేశానమ్మా. తొమ్మిదిరోజుల్దాకా తియ్యకూడదు కదా " అనేవాణ్ణి నేను ఏవీ తెలియనట్టు. " అబ్బా, అలాగా.. అయితే పద, నిన్నుకూడా అక్కడే కూలేస్తాను. వంచిన తల ఎత్తకుండా, అక్కడినించి కదలకుండా, తొమ్మిది రోజులు చదువుకుందుగాని " అంటూ చెవి మెలిపెట్టేది అమ్మ. రాత్రి పందిట్లోకెళ్ళి వినాయకుడికి దండం పెట్టుకునే వాళ్ళం. చెరో పావలా వేస్తే, పందిట్లో వినాయకుడు చెయ్యెత్తి దీవించేవాడు కూడా. హరి కథలూ, బుర్ర కథలూ, నాటకాలూ, తోలుబొమ్మలాటా, సినిమాలతో నవరాత్రులిట్టే గడిచిపోయేవి. సెలవలెప్పుడో అయిపోయేవి అప్పటికే. తొమ్మిదిరోజులూ అయ్యాకా, పదో రోజు దేవుణ్ణి వూరేగించేవారు మా అగ్రహారంలో. అమ్మ నన్నూ అన్ననీ పిలిచి " యీ మట్టి వినాయకుణ్ణి పందిట్లో ఇచ్చేసి రండి. వాళ్ళు నిమజ్జనం చేసేస్తారు " అనేది. పందిరి దాకా వెళ్ళాకా అన్న నడిగేవాణ్ణి " నిమజ్జనం అంటే? " అని. " అంటే..నీళ్ళలో కలిపేస్తారన్నమాట, చెరువులో వేసేసి.." అనేవాడు అన్న. " మరి పాపం, వినాయకుడు మునిగిపోడూ? " బెంగగా అడిగేవాణ్ణి. అన్న కాసేపు ఆలోచించి " మునిగిపోడు ఆయన దేవుడు కదా " అనేవాడు. కాసేపాగి నేను అనేవాణ్ణి " పోనీ మన వినాయకుణ్ణి మనం దాచేసుకుందామా, ఎవ్వరికీ తెలీకుండా ? " "తప్పు, పూజ అయిపోయాకా నీళ్ళలో కలిపెయ్యాలని అమ్మ చెప్పిందికదా "అనేవాడు అన్న. నాకెందుకో ఆ బొమ్మని ఇవ్వాలనిపించలేదు. అరుణ్ గాడికి యీతొచ్చు. అయినా వాడు ఇదివరకే చెప్పేడు నీళ్ళలో వూపిరాడదని. అందుకే ఇంకా భయం వేసేది. వినాయకుడికేమైపోతుందోనని చాలా బెంగగా అనిపించేది. వదల్లేక వదల్లేక వినాయకుణ్ణి పందిట్లో వదిలేసి వచ్చేసేవాళ్ళం. వస్తూంటే నా బెంగ చూసి అన్న అనేవాడు "అసలు ఆ బొమ్మ లో వినాయకుడుండడు తెలుసా? పూజ అయిపోగానే వాళ్ళ అమ్మ దగ్గరికి వెళిపోతాడు. మళ్ళీ మనం పూజ చేస్తేనే వస్తాడు " అని. నాకు తెలుసు, అవన్నీ నన్ను ఓదార్చడానికి చెప్పే మాటలని. అయినా అవే నమ్మాలనిపించేది. అందుకే అడిగేవాణ్ణి " నిజంగానా? " అని. " ఒట్టు. భూదేవి బొట్టు " అని నేలమీంచి కొంచెం మట్టి తీసుకుని బొట్టు పెట్టుకునేవాడు అన్న. అప్పటికి బెంగ తీరేది. యిద్దరం యింటికెళ్ళిపోయేవాళ్ళం.

## *Passing Through The Train Station at Varkala*

*Men and women weave a tense Indian tapestry*
*pushing for a seat in the rusted train cars.*

*A beggar fills my eye,*
*smiling on his way.*
*I close my eyes and look at the ground.*

*Little girls in old frayed skirts run in circles.*
*They find a one rupee coin in the middle of the dusty station.*

*The men who labor on the tracks*
*stop to smoke.*

*The beggar tramples in his affairs.*
*Perhaps there is no scope to quench his thirst or hunger.*

*The little girls run up to the tea stall to buy*
*some chocolate with the coin.*

*The men still on the tracks laugh*
*as they feed a big cloud of smoke.*

*The beggar spills on to the tracks to reach the next station.*
*Tomorrow holds an afterlife of doubt for him.*

*I wait for the next train to zip the cold and open tracks.*
*My destination: Cochin.*

**Vijay Palaparty, Pittsburgh, PA**

---

### బోన్సాయి వృక్షాలు

పద్దెనిమిది పర్వాల మహా కవిత్వం
మినీకవితగా నవ్వినట్లు
ఏడు గజాల పట్టుచీరె
మినీ స్కర్ట్‌గా నిట్టూర్చినట్లు
వాసుకిలాంటి వాలుజడ
చెవిసందున బేలగా కదలాడినట్లు

నాగరికత ధర్మాన
అన్నిటా మినీ తత్వం
మహా తత్వ మై కూర్చుంది

అందుకే మన పెరటికుండీలు
ముదిరిన బోన్సాయిలను బరువుగా మోస్తూ
మనం మోజుపడే మినీ తత్వానికి
అరచేతి అద్దాల్లా అమరివున్నాయి.

కర్రా కార్తికేయ శర్మ,
గోకవరం **AP**


# Dr. Shreedevi Thulasidas, BDS, DDS

**Family & Cosmetic Dentistry of Ryders Lane**
**100 Ryders Lane, Milltown, NJ 08850**
**(732) 296-1010**

- periodontal Cleaning & Preventive maintenance
- Root canal Treatment
- Oral Surgery and Extraction
- Tooth Colored Fillings
- Complete & Partial Dentures
- Cosmetic Dentistry - Veneers, Bleaching etc.
- Crown and Bridge
- Implants
- State of the Art Sterilization
- Evening & Saturday Hours
- We work closely with your Insurance
- All Major Insurances Welcome

**New Patient and Children Welcome**


**Sangeeta Murty Thraya Dinotsavam -- 2001**

Program Coordinator : Kautha Seemanthini
Date : Saturday , March 10th , 2001. 9am – 6pm
Venue : Hindu Temple , Bridgewater ; ( Co – Sponsor)
Admission : Free – Donations only
Lunch & Coffee – Volunteers preparartion
Attendance : 550 ( all day count)

Total Collections : $ 2649 .00

Total Expenses : $1189 .00

Net Profit : $1460 .00 ( TFAS / Temple 50% -- $730 .00 each )

TFAS thanks all volunteers ( Food, Audio, Music Groups, Mailing etc) Our Special Thanks to : Rathna & Prasad Kasinadhuni for their support in preparing the booklet. Thanks Kautha Seemanthini for coordinating the event and making it successful.

---



**"Hey, how about some volunteers to stay and help clean up?"**

# అలవాటు

నోరి రాధిక

లింగధారిని ఆ వూళ్ళో అందరూ లిటిగెంట్ లింగధారి అంటూవుంటారు. కాలికి వేస్తేమెడకి, మెడకి వేస్తే తలకి ముడిపెట్టి తన మాటల గారడీతో ఎదుటివారిని తికమకపెడతాడని , ఏదో వంకన వారినుండి డబ్బు గుంజ టానికి ప్రయత్నిస్తాడని అందరూ అతన్ని తప్పించుకు తిరగడానికి చూస్తారు. ఒకవేళ పొరపాటున ఎక్కడన్నా అతను ఎదురుపడితే అతని డాబుసరి మాటలు వినలేక అల్లా అని ఆ మాటల ప్రవాహాన్ని ఆపలేక సతమతమౌతూ వుంటారు.

లింగధారి అమెరికా వచ్చి ముప్పైఏళ్ళపైన అయివుంటుంది. కెమిస్ట్రీలో ఎమ్మెస్సీ చేస్తున్న రోజుల్లో ఒకసారి తన ప్రొఫెసరు తో పాటు ఢిల్లీ ఏదోపనిమీద వెళ్ళి అక్కడ స్నేహితులెవరో యుఎస్ ఇమ్మిగ్రేషన్ కి అప్లయి చేస్తూవుంటే అతనుకూడా ఆనాలోచితంగా ఒక అప్లి కేషను వేశాడు. ఆ తర్వాత దాని సంగతి పూర్తిగా మర్చిపోయాడు. కానీ అనుకోకుండా అతనికి ఒకరోజున యుఎస్ ఇమ్మిగ్రేషన్ వచ్చేసింది. వెంటనే భార్య తో సహా అమెరికా కు సునాయసంగా వచ్చేసాడు. అప్పటినుంచీ రకరకాల వుద్యోగాలు చేస్తూ చివరికి ఆ వూళ్ళో వున్న యూనివర్సిటీ లేబొరేటరీ లో కెమిస్టు గా స్థిరపడ్డాడు. చేస్తున్నది కెమిస్టు వుద్యోగమే అయినా చాలా వి.ఐ.పి. లాగ ఫోజులు పెడుతూ ప్రె సిడెంట్ తో డిన్నర్ చేసాను, గవర్నర్ తో గోల్ఫ్ ఆడాను అని బడాయి కబుర్లు తెగ చెపుతూ వుంటాడు. నా పలుకుబడి వల్లనే మీ పనులన్నీ అవుతున్నాయి, అసలు నేను, నా సహాయం లేకుండా మీరంతా ఎలా బతుకుతారు అని డాబుసరి డైలాగులు అందరితో చెప్పేస్తూ వుంటాడు. అందరూ మౌనంగా వినేసి, ఈ వా గ్ధా టికి తట్టుకోలేక చాటుగా నవ్వుకుంటూ ఉంటారు.

ఒకసారి లింగధారి ఏదో జాబ్ ఇంటర్వ్యూ కి వెడుతూ దారిలో ఒక ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్ లో ఏదో కొనుక్కొని తన అజాగ్రత్త వల్ల అది బట్టలమీద పూర్తిగా వంపేసుకొని ఆ షాబీ ఇమేజ్ వల్ల తనకు ఆ మంచి వుద్యోగం రాకుండా పోయిందని దీనికి ఖరీదైన తన సూట్ని పాడు చేసిన టమేటో కెచప్‌ది, దాన్ని అమ్మిన రెస్టారెంట్ వాళ్ళదే ఆ భాద్యత అని ఆ ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్ వాళ్ళని "స్యూ" చేసాడు. గెలిచాడో, ఓడాడో ఆ దేవుడికే తెలియాలి. కాని అన్యాయాన్ని తను ఏ మాత్రం సహించనని న్యాయం కోసం ఒంటరిగా నైనా సరే పోరాడటానికి ఏ మాత్రం సందేహించనని చాలా లెక్చర్లు దంచేసాడు.

ఇంకోసారి ఎవరో స్నేహితుడు పార్టీకి పిలిస్తే వెళ్ళి వాళ్ళింటినుండి తిరిగివస్తున్నపుడు చీకటిలో సరిగ్గా కనిపించక మెట్లమీదవాళ్ళబ్బాయి కాలు జారిపడితే బాగా వెలుతురు విరజిమ్మే లైట్లు పెట్టకపోవడం వాళ్ళ తప్పని , అసలు అంత స్టీప్ గా మెట్లు కట్టడం మరిత తప్పని , స్నేహం కూడా ఆలోచించకుండా ఆ ఇంటి యజమానిని స్యూ చేసాడు. లింగధారి ఇలా చేస్తాడని ఏమ్మాత్రం ఊహించని ఆ స్నేహితుడు జరిగినదానికి నిర్ఘాంతపోయి లింగధారి లిటిగెంట్ థింకింగ్ కి మనసు విరిగి చాలా రోజులు లింగధారితో మట్లాడ్డంకూడా మానేశాడు. జరిగినదాంట్లో తన తప్పేమీ లేదని, అయినా హోం ఇన్సూరెన్స్ కంపెనీవాళ్ళు డబ్బు పేచేస్తే మధ్యలో తన సొమ్మేం పోయిందనీ, అనవసరంగా తనతో శత్రుత్వం కల్పించుకొంటున్నాడని లింగధారి తన స్నేహితుని గురించి అడిగీ-అడగని వారందరికీ వేయినాలుకలతో చెప్పాడు.

పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లుగా అసలు లింగధారికి ఈ లిటిగెంట్ మైండ్ చిన్నప్పట్టినుంచే వుందని, అది వయసు వస్తున్న కొలదీ రానురాను వటవృక్షం లాగ పెరిగి పెద్దదయిందని చాలమంది అంటారు. లింగధారి హైస్కూల్లో వున్నపుడు టుషన్ చెప్పించుకోడానికి లెక్కల మాస్టర్ ఇంటికి వెళ్ళినపుడు ఆయన వాళ్ళ పనిమనిషితో సరసాలడతం చూసాడుట. ఈ విషయం వాళ్ళావిడతో చెపుతానని బ్లాక్ మెయిల్ చేసి లెక్కల్లో పాస్ అయ్యాడని స్నేహితులందరూ చెప్పుకుంటూంటారు. ఆ తర్వాత కాలేజీలో వున్నపుడుకూడా లింగధారి తనధోరణి ఏమ్మాత్రం మార్చుకోలేదు. ప్రాక్టికల్ ఎగ్జాంస్ జరిగేటప్పుడు లేబొరేటరీలో అటెండర్లని ముందే మచ్చికచేసుకొని వాళ్ళకి ఏదో ఇస్తానని ఆశ పెట్టి పరీక్షలో అడగటానికి ఎగ్జామినర్ సిద్ధం చేసుకొన్న స్లయిడ్ల వివరాలు ముందే రాబట్టుకునేవాడని మిగిలిన స్టూడెంట్లందరూ చెప్పుకునేవారు.

అతనితో కలిసి తిరిగితే ఆ వివరాలు పూర్తిగా కాకపోయినా కొన్నయినా తెలుస్తాయని అతని రహస్యాలు ఎవరూ బయటపెట్టేవారు కాదు. ఆఖరుకి తన పెళ్ళి వ్యవహారాల్లో కూడా లింగధారి తన లిటిగెంట్ డీలింగ్స్ మార్చుకోలేదు. ఎత్తుపళ్ళు,మెల్లకన్ను తో చూడటానికి వికారంగా వుండి హైస్కూలన్నా దాటని తన చెల్లెల్ని వాళ్ళ అబ్బాయికి చేసుకుంటేగానీ వాళ్ళ అమ్మాయిని తను చేసుకోనని ఆ పెళ్ళివాళ్ళతో పేచీ పెట్టాడు. ఎం.ఎస్.సీ చదువుతూ ముందుముందు మంచి భవిష్యత్తు వున్న కుర్రాణ్ణి వదులుకోడం ఇష్టంలేక అందం శాశ్వతమైనది కాదుకదా అని వాళ్ళు సరిపెట్టుకోని ఆ పెళ్ళికి వప్పుకున్నారు. ఆ తర్వాత లింగధారి కి అమెరికా చాన్స్ వచ్చి వాళ్ళ అమ్మాయితో సహ విమానం ఎక్కుతున్నపుడు మాత్రం " ఈ పెళ్ళికి వప్పుకుని చాలా తెలివయిన పని చేశాము. మనమ్మాయి చక్కగా అమెరికా వెళ్ళగలుగుతోంది. అందాన్ని ఎమయినా కొరుక్కుతింటామా" అని తమ తెలివికి తామే మురిసిపోయారు.

సరే, లింగధారి పద్ధతి ఇల్లా వుంటే ఇంక అతని భార్య తీరు ఇంకో విధంగా వుంటుంది. పార్టీ అంటూ ఆవిడపదిమందిని భోజనానికి పిలిచి, ఏదన్నా సహాయం కావాలా అని ఎవరైనా మాట వరసకి అడిగితే, ఇంక అడిగిందే చాలన్నట్లు వాళ్ళచేత పార్టీ కి వంటంతా చేయించేసేది. ఆవిడ స్వభావం అర్ధం చేసుకున్న వాళ్ళు ఆవిడ పార్టీలకు రామని చెప్పినా ఆవిడ అడిగే యక్షప్రశ్నలకు జవాబులు చెప్పలేక , అల్లా అని ఆ వంటలన్నీ చేసే ఓపిక లేక ఏం వంకలు చెప్పాలో పాలుపోక సతమతమయ్యేవారు. షాపింగుకి ఎవరితోనన్నా కలిసి వెడితే పర్సు మరచిపోయానంటూ తోడువచ్చినవారి డబ్బు వాడేసేది. వాళ్ళ క్రెడిట్ కార్డు వాడటానికి కూడా వెనుకాడేదికాదు. ఆ తరువాత ఆ సంగతి కన్వేనెంట్ గా ఆ సంగతి మరచిపొయేది. ఎ పార్టీలోనన్నా ఆ డబ్బిచ్చినవాళ్ళు ఎదురుపడి ఇబ్బందిగా తమ డబ్బు గురించి అడిగితే "పార్టీలో అవసరం వుండాదుకదాని పర్సు తీసుకురాలేదనో", "అన్నీ ఫిఫ్టీ డాలర్ల నోట్లే తప్ప తనదగ్గర చిల్లర లేదనో" - ఇలా ఎవో కుంటిసాకులు చెప్పేది. ఇలాంటి సంఘటనలు కొన్ని వరుసగా జరిగిన తరువాత "ఫలానావారు డబ్బు విషయంలో చాలా మీన్ గావున్నారు. స్నేహం కూడా లెక్క చేయకుండా వీళ్ళ పదిడాలర్ల కోసం నేను వూరు వదిలేసి వెళ్ళిపోతున్నట్లు నన్ను నిర్మొహమాటం గా నలుగురిలో పదిడాలర్ల కోసం నా పరువు తీశారు" అని అందరితో వాళ్ళగురించి చాటింపు వేశేది. ఇలాంటి ప్రమాదకరమైన స్వభావం కలవాళ్ళతో మైత్రి, శత్రుత్వం రెండూ కష్టమే సుమా అనుకుని అందరూ ఆవిడతో ఎల్లా డీల్ చెయ్యాలో తెలియక తబ్బిబ్బుపడేవారు.

తరువాయి 23 పేజీలో

# Garlic - the Indian panacea

**Dr. S.Vedavathy, Tirupati AP**

***Garlic*** (English), ***Allium sativum*** (Latin), ***Lasan*** (Hindi) ***,Lasun, Mahakanda, Shuklakanda*** (Sanskrit), ***Tellagadda*** (Telugu), ***Vellapundu*** (Tamil)

**History:** Garlic medicinal uses have been documented for centuries. Hippocrates used garlic vapours to treat cervical cancer. Garlic is said to have given strength to pyramid builders, courage to the Roman legions and fighting spirit to English game cocks. When plague ravaged, Europe people ate garlic daily as a protection against disease. Colonists arriving in America discovered that the Indians knew about the healing powers of a native species of garlic and relied on the plant to treat a variety of medical problems from snakebite to intestinal worms. Taking a cue perhaps from the Europeans, New England settlers strapped garlic cloves to the feet of small pox victims as a cure for the disease. Garlic may well have helped to cure many diseases because it is a potent antiseptic. It was used for that purpose in both World War I and World War II and garlic poultice were placed on wounds, as it is an inexpensive and apparently quite effective replacement for antibiotic. In 1858 Louis pasteur verified garlic antiseptic properties.

**Identification:** It is a perennial herb with underground compound bulbs. The bulb composed of small cloves is identified by its pungent odor. The plant grows to 2 feet with flat long pointed leaves. The flowers (June- July) range from pink to white and usually sterile. The garlic can be cultivated in gardens and fields but requires sunny warm climate. It is cultivated in India and other countries in orient, South Russia, S. E. Europe, Italy, & USA. The plant is a member of the family ***Liliaceae.*** The bulb is used extensively as a spice for chutneys in seasoning vegetables and curries and for flavoring pickles.

**Chemical Constituents:** Garlic contains an acrid volatile oil, which is the active principle allicin. This is produced during crushing and distillation of garlic bulb. It is unstable and by distillation or in the presence of water and oxygen is decomposed into polysulphides which are responsible for the unpleasant smell of volatile oil. Altogether garlic contains three s-alkyl cysteine sulphoxides capable of producing thiosulphinates. Allin or s-2- propenylcysteine sulphoxide is another compound present in the bulb and it constitutes approximately 85% of three sulphoxides. Ajoene is another stable compound discovered after incubation of chopped garlic in methanol and it has antithrombotic effect and the ability to reduce hypelipidaemia (High blood fats).

In addition to organically bound sulphur compounds used traditionally as a nutritional supplement the bulbs are rich in iodine and salicic acid combinations apart from important nutrient and complementary substances containing vitamins of the B group, flavonoids, minerals and trace elements.

**Action & uses**: For centuries garlic has been favored not only as a culinary herb but as a remedy for colds and other respiratory infections, gas pain and intestinal worms.

**Ayurveda & Siddha says-**: It has all rasa except amla
*Root*- katu, *Stem*- kashayam, *Leaf*- tikta, *Top*- lavana
*Bulb*- mathura,
Katu, mathura rasam, katu vipaka, ushna veeryam, snigdham, brahmanam, vrishyam, panchanam, tikshanam, rasayanam, in swasakasam, khustam, krimi, agnimandyam

**Uses in Unani-** Hot3, dry3, paralysis, forgetfulness, tremor, colicky pains of the intestine, internal ulcers of the lungs, secrets semen, chronic fevers. (Nadkarni-vol I p 68)

A German firm (A- Broautigam & Co 29-30, Creman Hamburg 8 ) prepared garlic oil capsules in a cold process without any chemical constituents using only clove of garlic. These capsules renew the blood, cleanse it of all impurities, regulates the digestion and removes all parasites in the intestines and are recommended for diseases of the lungs, arterio-sclerosis, high blood pressure, gout, rheumatism asthma, chronic bronchial catarrah, loss of appetite constipation and worms.

Garlic is applied externally for deafness and pain. Garlic juice mixed with 3 or 4 parts of ordinary or distilled water has been used as a lotion for washing wounds and foul ulcers. ( Nadkarni, Indian Materia Medica, Vol 1, 68, 69)

**Garlic decoction by Chakradatta –** Take of garlic 30 tolas, Water 2 seers, Milk 4 seers: Boil together till the water is evaporated and then strain. Dispensed with milk in small doses in hysteria, flatulence, sciatica and heart problems.

**Svalparasuna pinda –**Take a garlic 12 tolas, asfoetida, cumin seeds, rock salt, sonchal salt, ginger, long pepper, and black pepper each one eighth of a tola: powder them finely and mix. Dose is about 20 grains every morning with decoction of the root of castor oil plant in facial paralysis, hemiplegia, sciatica, paraplegia, and convulsive affections. This medicine should be continued for a month.( Nadkarni)

**Lasunakalka : Sarangadharath**

OFFICE HOURS BY APPOINTMENT

## SRINIVAS S. VASIREDDI, M.D.

***Diplomate American Board of Gastroenterology***

179 Main Street
Wood Bridge, New Jersey 07095
Tel: (732) 634-5442
Fax: (732) 634-5441

2080 Route 35
Holmdel, New Jersey, 07733
Tel: (732) 796-0025
Fax: (732) 796-0024

**Web:** http://www.MyDoctor.com/vasireddi

**ADMITTING and CONSULTATIVE Privileges at**

JFK, Bayshore, Raritan Bay Medical Center (Perth Amboy and Old Bridge), Rahway and Robert Wood Johnson University Hospitals.

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

" Pakva kandhara sonasya gulica nistushee krithaha
patayithvacha madhyastham dhuree kuryata danguram

thadhugra grandanasaya ratrowtakre vinikshipeth
apaneeyacha thanmadya chilayam peshaye tatthaha

Thanmadye panchamamsena churnamesham vinikshipeth
sowvarchalam yavaneecha bharjitham hinghusindavam

katutrikam jeerakascha samabagani churnayeth
ekeekrithya tataswaram kalkam karshapramanathaka

kadhedhagni balapekshi ruthudoshadya pekshaya
anupanam tatakurya deranda srithamanvaham

sarvani kanghajam vata mardischa patantrakam
apasmaram tadhinmada urustambascha gridhaseem

urah prishta kati parsva kuksha peeda krimikshayeth
ajeerna mathapam rosham taptaneeram payogudam

rasonamasnapurusha styejedeta nirantharam
madyam mamsam tadamlscha rasam seneta nityasaha".

(Yogaratnakaram- madhyamakandam PP: 581, 365- 373 )

To remove unpleasant smell garlic cloves are kept one night in buttermilk and removed in the morning and ground into paste. Sowrchalavanam, ajawan, fried asafetida, rock salt, trikatukam, (pepper, long pepper, ginger) cumin in equal quantities is taken and powdered. The powder is added to the paste in the ratio of 1:5 (paste 5 parts) and ground well. Karshaka size medicine is taken along with castor root decoction basing on the condition of the patient to cure vata dosha of the entire body, or one part, unconsciousness, madness, diseases of the thigh, sciatica, chest, back & stomach pain. The patients while taking the medicine should not take the food that causes indigestion, avoid strolling in the sun, and should not be excited. The patient should avoid hot water , jaggery, liquor, mutton and acid foods.

The ancient scriptures have mentioned many therapeutic properties of garlic. The lasuna is useful in whooping cough, bronchitis, asthma, fever, facial paralysis, flatulance, colic, constipation, a tonic dyspepsia, helminthiasis, duodenal ulcers, pulmonary and laryngeal tuberculosis, leprosy hysteria, haemorrhoids, sciatica, otalgia, lumbago, swellings, splenopathy, hepatopathy, pneumopathy, arthralgia and dental caries.

*References:*


1. Astangahrdayam, Uttarasthanam. 39
2. Bhavaprakasam
3. Astangahrdayam, Sutrastanam. 6
4. Susrutasamhita, Sutrastanam. 46
5. Charakasamhita, Sutrasatanam.27
6. Dhanvantarinighantu
7. Rajanighantu
8. Saligramanighantu
9. Rajavallabham
10. Kaidevanighantu.


**Role of garlic in Cancer:** Science is beginning to prove the medicinal properties of garlic that our ancestors took for granted. Recently researchers in Pennysylvannia have shown that by injecting a compound called diallyl disulphide (formed when raw garlic is cut or crushed) that tumors can be reduced by half and that a further compound (S- allylcysteine) can stop cancer causing agents from binding to human breast cells. It is well known that garlic can strengthen the immune system, which is vitally important for fighting cancer. Scientists have correlated garlic intake with reduced nitrite levels in people and fewer deaths from stomach cancer are recorded. It is not known how garlic protects but it may relate to blocking formation of cancer causing compounds stopping their ability to form tumors or even inhibiting the growth of tumor cells. Prof. Michael Wargovich, University of Texas conducted studies on garlic. His group studied the effect of two major purified compounds of garlic dialyl sulphide, which is soluble in oil, and S-allyl cysteine that is water-soluble .He tested these compounds on two models and found that the tumors could be reduced between 50 and 70%. His results had shown that the administration of well-tolerated garlic products might confer important protection from cancer.

**Garlic as an antibiotic:** Garlic is the only herbal drug that can kill infecting bacteria and protect the body from the poisons that are causing infection. It is known that the most sensitive bacterium to garlic is the deadly 'Bacillus anthracis', which produces the poison anthrox. Even Louis pasteur acknowledged garlic to be as effective as penicillin and later studies showed similar activity to a more modern antibiotic- chloramphenicol. It is also reported that the vapor from freshly cut garlic can kill bacteria at a distance of 20 cms. Mycobacterium tuberculosis (T.B) is sensitive to several of the compounds in garlic.

**Garlic and cholesterol:** There are several studies that confirm that garlic can reduce cholesterol. It is a potent antioxidant good for cardiovascular health. Garlic can reduce LDL or bad cholesterol and is a good blood-thinning agent to avoid blood clots that lead to heart attack or stroke. A 12% reduction in total cholesterol was shown over a placebo and this reduction was normally evident after only 4 weeks treatment. (Silagy C.S, Neil HAW, 1994, The Jr. of the Royal College of Physicians Vol 28 No.1: 39-45)

**Garlic and pregnancy:** Taking garlic during pregnancy can cut the risk preclampsia (raised blood pressure and protein retained in the urine). Studies reveal that garlic may help to boost the birth weight of babies destined to be small. The research was carried out by Dr. D. Sooranna, Ms.J.Hirani and Dr. I.Das in the academic dept. of Osteritics & Gynecology at the Chelsea & Westminster Hospital in London, UK.

**Garlic & Impotence:** Garlic improves blood circulation. An enzyme called "nitric oxide synthase" (NOS) is primarily responsible for the mechanism of erection. Studies have recently shown that garlic in certain farms can stimulate the production of NOS particularly in individuals who have low levels of enzymes. The study clearly gives that folklore is now being proven correct.

**Folk medicine claims of Chittoor DT. Andhra pradesh:**

**Anti-partum treatment:** Paste made from the bulbs is fried using cow's ghee and given to the patient who is having labor pains.

**Cuts & wounds:** The bulb is ground along with capsicum seeds and applied on the affected part and bandaged.

**Ear ache**: Squeezed bulbs are boiled in gingelly oil and filtered. Two to three drops of the oil is instilled in the ear.

**Epilepsy:** Yellow yolk of the boiled eggs (5-10), roasted and oil is squeezed. A spoonful of neem oil, garlic juice and a pinch of saffron is added to the oil that is squeezed. Half a teaspoonful of this preparation is given to the patient.and is continued until cure.

**Yanadi tribe** has another therapy that is entirely different from the village folk. 5 gms of red sulphide is soaked in cow's milk and the juice from the bulb is mixed and boiled. The resulting mixture is made into paste and tablets of green gram size. A tablet is given two times a day for about forty days for complete cure.

**Headache due to stress:** Bulb paste is rubbed on the temples.

**Joint pain :** Bulbs cooked in milk are given daily along with cooked rice for about forty days.

**Night blindness:** Juice of the bulb is dropped in the eyes daily until cure.

**Rat bite:** Opium is applied immediately on the poisonous bite to arrest the spread of poison. Later the fried bulb is made into paste and applied on the affected part.

*Dr. Uma Eyyunni's* "**Tuhina Kanaalu**"

*Launched at Ravindra Bharati, Hyderabad*

*by poet laureate*

*Dr. C. Narayana Reddy*




Venu Ravaalu
Smt. Vedavathi Prabhakar Rao

**Harivillu**
**Smt. S. Janaki**
**B.V. Balasai**

Pranava Nadaalu
Sri. G.V. Prabhakar

**Selected songs are available in 3 audio tapes/CD's**

*http://www.pranavamusic.com*

*Contact: (904) 940-0706 / e-mail: eyyunni@yahoo.com*

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

New Procudures for Advertising in Matrimonials: For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue.

**Coding: 1st ltr: Male/Female; Next two digits : Year, Next two : Month of first ad. Next three: ID; Next digit: No. of times.**

**F0102130**3: Telugu Brahmin parents invite correspondence for their pretty daughter, 24 yrs. old, Masters degree, from US-raised professionals. Please send biodata and photo to lkvr@hotmail.com.

**F0104131**2. Parents invite alliance for their daughter 24, 5'2", pretty, slim, US citizen, 4th yr MD student, from Telugu Brahmin Vegetarian, Non-smoking, US-raised medical or other profressionals, 24 - 29. Reply with biodata and photo the above address.

**F0104132**2 Telugu brahmin parents invite correspondence from either Canadian or US-raised professiona men ( 28 - 31 yrs, at least 5'10" tall) for their beautiful daugher, 26 yrs, 5'4", 110 lbs, working as a Montessori Directress. Canadian Citizen. Innocent divorcee due to 6 weeks of fraudulent marriage; no issues. E-Mail: araj@yesic.com or please call Dr. Raj (416) 497-2797.

**M0102104**3 Seeking alliance from fair and good-looking Arya Vysya bride for a 26 yrs. old, 5'8", fair Telugu speaking Arya Vysya software professional. did his engineering in information systems in India and working on H1B Visa for a reputed telecom company in New Jersey. Please contact: (732) 979-3825 or (732) 516-9162 or ssunku@hotmail.com

**M0102105**3 Requests proposals from good looking vysya girl for a 25 yrs, 5'10", B.E. in Electronics, working as a programmer analyst in the United States. Please all (732) 967-0578 or gajulapalle@yahoo.com.

**Boston based Telugu Vegetarian Family is looking for a live-in/live-out nanny for taking care of 8 months' old infant. Prefer English/Hindi/Telugu/ Spanish speakers only.**

**If interested, please call:**

**(617) 851-6430 (Cell),**
**(781) 209-1704 or**
**(732) 821-4310**

తెలుగు జ్యోతి లో ప్రచురించబడే రచనల గురించి, షత్రిక గురించి మీ అభిప్రాయాల్ని, సలహాల్ని దయచేసి ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయండి.

**Editor, Telugu Jyoti**
**1 Woodlake Drive,**
**Pisacataway, NJ 08854**

**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 TAYLOR RUN, HOLMDEL, NJ 07733
(732) 957-0404

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________ Number Street Apartment No.
__________ City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION:__________ Member __________ Spouse

**I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.**
**(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

**SIGNATURE:** __________ **DATE:** __________

**MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year**
**CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL**

**Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Mr. Thoga Viswam, 826 Inman Ave., Edison, NJ 08820**

**Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.**

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. *US post office do not redirect bulk mail.* When it is returned to us, it costs $0.50 each time. *Please send us your new address everytime you move promptly.*

Effective Date:__________

Name:__________

**New Adress**: Street:__________

City, State, Zip:__________

Phone & E -Mail:__________

**Old Address**: Street:__________

City, State, Zip:__________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

## DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified pediatrician and Associate professor Of Pediatrics at UMDNJ**

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during officce hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.

Dr. VAIDEHI JONNA HAS SPECIAL TRAINING IN ADOLESECENY GYNECOLOGY

*Dedicated & Experienced Associates*

**DR. SUJATHA SHANKER, DR. VAIDEHI JONNA**
**&**
**DR. RAVI CHENNAPRAGADA**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD: | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care insurance Plans Two Fully Modernized offices with State Of Art Diagonostic Equipment and Computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

2 D Auer Court
Williamsburg Commons
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and evening Hours).*
*Separate waiting Room for sick and well care.*
*Best of all we communicate in Indian languages.*

# గౌతమ బుద్ధుడు

ఎన్.ఎస్.ఎన్. మూర్తి, Lexington, KY-40514

అవతార పురుషుడైన గౌతమబుద్ధుడు జన్మించినదీ, బోధివృక్షం క్రింద ఆయనకు జ్ఞానోదయం కలిగిందీ, ఆయన తన భౌతిక దేహాన్ని త్యజించిందీ వైశాఖ పూర్ణిమనాడే. అందుకే వైశాఖ పూర్ణిమను బుద్ధపూర్ణిమ అని అంటారు.

గౌతముడికి సిద్ధార్థుడని పేరు కూడా వుంది. దాదాపు రెండు వేల అయిదు వందల సంవత్సరాల క్రితం కపిలవస్తు అనే ఒక నగరాన్ని శుద్ధోధనుడనే రాజు పరిపాలిస్తుండేవాడు. అతని భార్య పేరు మాయాదేవి. ఆ దంపతులిద్దరు దైవభక్తులు. చాలా మంచివారు. కాని వారికి వివాహమై చాలా కాలమైనా సంతానం కలుగలేదు. చాలా వ్రతాలు చేసి, భగవంతుని దీక్షగా ప్రార్థన చేశాక కొంత కాలానికి మాయాదేవి గర్భం ధరించి లుంబినీ ఉద్యానవనంలో ఒక అందమైన బాలుని ప్రసవించింది. ఆ బాబు పుట్టినప్పుడే అఖండ తేజస్సుతో ప్రజ్వరిల్లేవాడు. ఆ ముద్దులొలికే బాలునికి తల్లిదండ్రులు గౌతముడని నామకరణం చేశారు.

ఆ రోజుల్లోని ఆచారం ప్రకారం రాజు శుద్ధోధనుడు తన కుమారుడి భవిష్యత్తు తెలుసుకోవడానికి గౌతముని జాతకం జ్యోతిష పండితులకు చూపించాడు. ఆ పండితులు బాలుని జాతకం అన్ని విధాలా పరిశీలించి ఆ బాలుడు ఎదిగాక సన్యాసి అవుతాడని, మనుషులు అనుభవిస్తున్న బాధలను తన బోధనలతో నివారిస్తాడని చెప్పారు. ఎట్టి పరిస్థితులలోను రాజ్యపరిపాలన చెయ్యడని కూడా చెప్పారు. దానికి రాజు చాలా బాధపడ్డాడు. తన కుమారుడు సన్యాసి అవకుండా ఉండాలని తలంచి రాజు ఆ బాలునికి మనుషులు పడే కష్టాలు తెలియనీయ కూడదని నిశ్చయించి అప్లైశ్వర్యాలతో ఆ బాలుని అంతఃపురంలోనే పెంచాడు. బాలుని కోటదాటి ఊళ్లోకి వెళ్లకుండా కట్టుదిట్టం చేశాడు.

కొంతకాలానికి గౌతముడు అందమైన యువకునిగా ఎదిగాడు. గొప్ప మంచి గుణాలు కల యువరాజుగా పేరు తెచ్చుకొన్నాడు. సకల విద్యలు నేర్చుకున్నాడు. గౌతముడికి యుక్త వయస్సు రాగానే శుద్ధోధనుడు పొరుగురాజ్యం పరిపాలిస్తున్న రాజు కుమార్తె యశోధర అనే అందమైన యువతినిచ్చి అతనికి వివాహం వైభవంగా జరిపించాడు. కొంతకాలానికి ఆ దంపతులకు ఒక కుమారుడు కూడా జన్మించాడు. యువరాజైన గౌతముడు అపురూప సౌందర్యవతి, మంచికి మారుపేరైన యశోధరతో, ముద్దులొలికే తనయునితో కాలం గడుపుతూ ఆనందసాగరంలో మునిగితేలుతున్నాడు.

ఒకనాడు రాజుకు తెలియకుండా గౌతముడు తన మంత్రితో రథం మీద కోటదాటి పట్టణంలోకి వెళ్లాడు. మొట్టమొదటిసారిగా రథం పురవీధుల లోంచి పోతున్నది. అతనికి అక్కడ అంతా కొత్తగా కనిపించింది. ఇంతలో ఒక ముసలివాడు నడుము వంగి, ఒక కర్ర ఊతంతో నడుస్తూ కనబడ్డాడు. గౌతముడికి ఆశ్చర్యం వేసింది. మంత్రిని, ఎందుకు ఆ మనిషి అలా వున్నాడు. శరీరం ముడతలు పడి, జుట్టు తెల్లపడి, వణుకుతూ కర్ర సహాయంతో నడుస్తున్నాడు-అని ఆశ్చర్యంతో గౌతముడు అడిగాడు. అందుకు మంత్రి జన్మించిన ప్రతి మనిషికి బాల్య, యవ్వన, కౌమార, వృద్ధాప్య దశలు ఉంటాయనీ ఆవ్యక్తి బాల్య, యవ్వన, కౌమార దశలు దాటి ఇప్పుడు వృద్ధాప్యంలో ఉన్నాడని అని చెప్పాడు. ఈ విషయం గౌతమునికి కళ్లు తెరిపించింది. అతనిని జీవితం దాని గమ్యం గురించి ఆలోచించేలా చేసింది. అంటే మనిషి ఎల్లకాలం యవ్వనదశలో ఉండడని, ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుందని అతనికి బోధపడింది. గౌతముని రథము కొంత దూరం పోయాక నలుగురు మనుషులు నిద్రపోతున్నట్లు కనబడే ఒక మనిషిని పాడెకుకట్టి మోసుకుని పోతున్న దృశ్యం కనబడింది. ఆ దృశ్యాన్ని ఆశ్చర్యంతో చూసిన గౌతముడు "అదేమిటి? ఆ మనిషిని అలా మోసుకొనిపోతున్నారు" అని అడిగాడు. దానికి మంత్రి "ఆ మనిషి మరణం చెందాడు. అతని కట్టెలో ప్రాణం లేదు. ఆ భౌతిక దేహాన్ని కాటికి తీసికొని పోయి కాల్చివేయకపోతే అది ఒకటి రెండు రోజుల్లో కుళ్లిపోయి, దుర్వాసన కొట్టి ప్రజల ఆరోగ్యాన్ని భంగపరుస్తుంది" అని చెప్పాడు. దానికి గౌతముడు ఆశ్చర్యపడి ప్రతి మనిషి అట్లా అవుతాడా అని అడిగాడు. సమాధానంగా మంత్రి "జాతస్యమరణం ధృవం" అంటే పుట్టిన ప్రతి జీవి ఎప్పుడో ఒకప్పుడు మరణించక తప్పదు. అనే జీవిత సత్యాన్ని చెప్పాడు. "అయితే నేనుకూడా వృద్ధుడనై అలాగే మరణిస్తానా?" అని అడిగాడు గౌతముడు. "నువ్వు, నేను, మీ తండ్రి, తల్లి, బంధుమిత్రులు పుట్టిన ప్రతి ఒక్కరు ఒకనాడు మరణించక తప్పదు"అని మంత్రి బదులు చెప్పాడు. దానితో గౌతముడికి తల తిరిగింది. అంటే ఈ జీవితం అశాశ్వతం. తను అనుభవిస్తున్న భోగభాగ్యాలు అన్నీ మాయ అని ఆలోచించడం మొదలుపెట్టాడు. వెంటనే తన రథాన్ని కోటలోనికి తీసుకొని పొమ్మని రథసారధికి ఆజ్ఞ ఇచ్చాడు. రాజభవనంలో ఒంటరిగా కూర్చుని కొన్ని గంటలు దీర్ఘమైన ఆలోచనతో గడిపాడు.

మానవజీవితం పరమార్థం తెలుసుకోవాలి అన్న జిజ్ఞాస అతనిలో జనించింది. జనన మరణ రహితమైన ముక్తి చెందాలన్న ఆశయం అతనిలో చిగిర్చింది. దీనిని ఏ విధంగా సంపాదించాలన్న తపన ఉద్భవించింది. దానితో తన రాజ్యాన్ని త్యాగం చెయ్యడానికి నిశ్చయించు కొన్నాడు. తపస్సు చేసైనా ఆ జ్ఞానాన్ని పొందాలని తీర్మానించుకొని ఆ రాత్రి తన పక్కలో నిదురపోతున్న తన భార్య యశోధరను, ఏడాది నిండని తన అనుంగు పుత్రుని వదలి కోటదాటి నడుచుకొంటూ వెళ్లిపోయాడు. ఉత్తర హిందూస్థానంలో చాలా ప్రదేశాలు సందర్శించాడు. ఎక్కడ చూసినా ప్రజలు కోరికలతో అలమాడుతున్నారు. జీవితాన్ని దుఃఖభాజనం చేసుకొంటున్నట్లు అతనికి కనబడింది. అతనికి కావలసిన జ్ఞానాన్ని ఏ గురువులు ప్రసాదించలేక పోయారు. ఆఖరుకు ఇప్పుడు బీహారు రాష్ట్రంలో వున్న గయ అనే ఊరు చేరుకున్నాడు. అక్కడ ఒక బోధివృక్షం క్రింద (రావిచెట్టు) కూర్చుని చాలా రోజులు ధ్యానంలో గడపిన తర్వాత ఆయనకు వైశాఖ పూర్ణిమ రోజున జ్ఞానోదయం కలిగింది. బోధివృక్షం క్రింద జ్ఞానం పొందినవాడు గనకే ఆయనకు "బుద్ధుడు" అనే పేరు వచ్చింది. ఆ వృక్షం ఉన్న స్థలం 'బుద్ధగయ'గా ప్రసిద్ధి గాంచింది. అందుకే మనకు రావిచెట్టు అంత పూజ్యమైనది.

జీవితం దుఃఖభాజనమైనది. కాబట్టి విజ్ఞులు జనన మరణరహితమైన 'నిర్వాణం' (ముక్తి) కోసం ప్రయత్నించాలని గౌతమబుద్ధుడు (క్రీపూ. 566-486) బోధించాడు. దుఃఖాలకు కారణం కోరికలని, ఆ కోరికలను వదులుకొన్నట్లయితే, కర్మబంధం తొలగి 'నిర్వాణం' ప్రాప్తిస్తుందని ఆయన తన శిష్యులకు బోధించాడు. బుద్ధుడు 84,000 విషయాల మీద తన అభిప్రాయాలను వెలిబుచ్చాడు. అయితే ఆయన బోధనలు ఆయన కాలంలో లిఖితబద్ధం కాలేదు. కాని బౌద్ధ పండితులు బుద్ధుడి బోధనలను జ్ఞాపకం వుంచుకొని తమ శిష్యులకు బోధిస్తూ వచ్చారు. బుద్ధుడి మరణానంతరం రెండు వందల సంవత్సరాల తర్వాత అశోక చక్రవర్తి బౌద్ధ పండితులను పిలిపించి, వారిచేత బుద్ధుడి బోధనలను క్రమబద్ధం చేసి రాయించాడు. బుద్ధుడి బోధనలను వినయపిటకం, సుత్రపిటకం, అభిదమ్మపిటకం అని మూడు భాగాలుగా సంకలనం చేశారు. అందుకే వాటిని త్రిపిటకాలు అని అంటారు. 'పిటకం' అంటే గంప అని అర్థం.

ఆధ్యాత్మిక సంఘానికి అవసరమయ్యే నైతిక నియమాలను వినయపిటకం తెలియజేస్తుంది. 'నిర్వాణం' లక్ష్యంగా గలవాళ్లు ఆచరించవలసిన జీవిత విధానాన్ని 'సుత్తపిటకం'అభిదమ్మ పిటకం వివరిస్తాయి. ఈ మూడింటిలో ప్రధానమైనది. దీని నుంచి గ్రహించిన 423 సూత్రాలే 'దమ్మపధం' అనే గ్రంథంగా ప్రసిద్ధి గాంచింది.

'త్రిపిటకాలు' ఆనాడు వాడుకలో ఉన్న పాళీ భాషల్లో రాయబడింది.

# LIVINGSTON PEDIATRICS

**RAMALAKSHMI YERRAMILLI**
**M.D., F.A.A.P.**

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff
(hindi, tamil, telugu and spanish)

ఇప్పుడది కొందరు పండితుల వరకే పరిమితమైన భాషగా మిగిలిపోయింది. త్రిపిటకాలలోని సూత్రాలు లయబద్ధమైనవి. అవి గంభీర భావ గర్భితాలు. ఉదాహరణకు రెండు ఇక్కడ చెప్పడమైనది. "ద్వేషం ఎప్పుడూ ద్వేషంతో అంతం కాదు, అద్వేషంతోనే ద్వేషం అంతరిస్తుంది!" "పూలవాసన, వీచేగాలికి ఎదురు నిలువజాలదు. కాని నిజాయితీపరుడి పరిమళం (ప్రభావం) వడిదుడుకులను ఎదురు నిలబడి దశదిశలా వ్యాపిస్తుంది!"

బౌద్ధమతానికి త్రిపిటకాలు ప్రధానమైనవి. వాటితోపాటు బుద్ధ జాతక కథలు కూడా ముఖ్యమైనవే. ఇవి బుద్ధుడు పూర్వజన్మలో బోధిసత్వుడుగా వివిధ జన్మలను, ఒక్కొక్కసారి జంతు జన్మలను కూడా ఎత్తిన వైనాన్ని కథలుగా వివరిస్తాయి. ఇన్ని రకాల జన్మలెత్తడం ద్వారా భూమి మీది జీవితం ఎటువంటిదో అనుభవపూర్వకంగా తెలుసుకొనే అవకాశం ఆయనకు కలిగింది. బోధిసత్వుడు నీతి, నిజాయితీలకు ప్రతీకగా నిలిచి మానవులకు ఉత్తమధర్మాన్ని ఆచరించి చూపిన కథలను ఇవి వివరిస్తాయి.

బౌద్ధమతం ప్రచారం చేసిన వారిలో మౌర్య సామ్రాజ్యం పరిపాలించిన అశోకచక్రవర్తి ముఖ్యుడు. అతని జీవితంలో జరిగిన ఒక ముఖ్యసంఘటన అతనిని బౌద్ధమతం స్వీకరించేలా చేసింది. అశోకుడు బలమైన రాజు. రాజ్యకాంక్షతో కళింగరాజ్యంపై దండెత్తాడు. యుద్ధంలో వేలాది సైనికులు మరణించారు. రక్తం వరదలై పారింది. అది చూసిన అశోకుని మనస్సు చలించి పోయింది. తనవల్ల జరిగిన ఘోరమైన మారణహోమానికి శోకతప్త హృదయుడయ్యాడు. అందుకే బుద్ధుడు బోధించిన సూత్రాలలో ముఖ్యమైన "జీవహింస చేయకూడదు" అన్న బోధనకు దాసుడై యుద్ధాలు చెయ్యడం విరమించుకొన్నాడు. బౌద్ధమత ప్రచారానికి కంకణం కట్టుకొన్నాడు. దేశదేశాలకు బౌద్ధమత ప్రచారకులను పంపించాడు. బౌద్ధమత ప్రచారం కోసం తన కుమార్తె, సంఘమిత్రను కూడా శ్రీలంకకు పంపాడు. ఆమె తన వెంట బుద్ధగయ నుంచి ఒక రావికొమ్మను తీసికొనిపోయి క్రీ.పూ. 288వ సంవత్సరంలో శ్రీలంకలోని అనూరాధాపురంలో నాటింది. దాదాపు 2200 సంవత్సరాలకు పూర్వం నాటిన ఆ వృక్షం ఇప్పటికి సజీవంగా ఉంది.

ప్రస్తుతం బౌద్ధమతం ప్రచారంలో ఉన్న దేశాల్లో ముఖ్యమైనవి-ఇండియా, టిబెట్, జపాన్, శ్రీలంక, తాయిలాండు, తైవాన్, కాంబోడియా మొదలైనవి.

అశోకుడు బౌద్ధమతం స్వీకరించిన తర్వాత చాలా మంచి రాజుగా మారాడు. ప్రజోపకరమైన అనేక పనులు చేశాడు. దేశంలో అనేక రోడ్లు వేయించాడు. ప్రజలకు ప్రయాణం చేస్తున్నప్పుడు నీడ కావాలని రోడ్ల కిరుప్రక్కల చెట్లు నాటించాడు. త్రాగడానికి ప్రయాణీకులకు మంచినీటి వసతి కల్పించాడు.

తల మీద బరువు సామాను పెట్టుకొని ప్రయాణించేబాటసారుల సౌకర్యార్థం రోడ్డు ప్రక్కన కొన్ని నియమిత ప్రదేశాలలో బరువు దించుకోడానికి ఎత్తైన రాతిదిమ్మలు కట్టించాడు.

ఈ క్రింద ఉదహరించిన బౌద్ధమత సూత్రాలను రాతి స్తంభాల మీద, రాతి పలకల మీద, ఇనుప స్తంబముల మీద చెక్కించి రాజ్యములో అనేక చోట్ల పాతించాడు.

- జీవహింస చేయరాదు.
- సత్యమునే పలుకవలెను.
- దొంగతనం చేయరాదు.
- ధర్మమునే ఆచరించవలెను.
- ఇతరులపై కరుణ చూపించవలెను.
- కోరికలనేకములుండరాదు.
- జనన మరణ రహితమైన 'నిర్వాణం' కోసం ప్రతివారు ప్రయత్నించాలి.

అశోకుడు పాతించిన ఇనుప స్తంభం ఇంకనూ ఢిల్లీలో చెక్కు చెదరక ఉన్నది.

దక్షిణ హిందూదేశంలో బౌద్ధమత ప్రచారం చేసిన బౌద్ధ గురువులలో నాగార్జునుడు ముఖ్యుడు. అతడు నివసించిన కొండను నాగార్జున కొండ అని పిలుస్తున్నారు. ఆ సమీపాన కృష్ణానది మీద కట్టిన ఆనకట్టను నాగార్జునసాగర్ అని పేరు పెట్టారు. తవ్వకాలలో దొరికిన బౌద్ధమత అవశేషాలను అక్కడ ఒక మ్యూజియంలో ప్రభుత్వం వారు భద్రపరిచారు.

హిందూమతంలో ఉన్న కులసంస్థ బౌద్ధమతంలో లేదు. అందుకే మన సంఘంలో కుల, వర్గ భేదాలతో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు చూసి మనసు విరిగి, వేసారి మన రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టరు అంబేద్కర్ పండితుడు బౌద్ధమతం స్వీకరించాడు.

"బుద్ధం శరణం గచ్ఛామి "

## త్వమేవ శరణం మమ !

పంచభూతాల మిశ్రమం ఈ విశ్వం
నీరు, అగ్ని, భూమి, వాయువు, ఆకాశం
వీటినుండే జనించింది మానవాళి,

ఓ దేవదేవుని కాంతి పథం
శ్రీ సాయిరాముని రామబాణం
వెన్నంటి నడిపిన సాయిస్మరణం

రాయలసీమ రతనాల సీమ ఆనాడు
శ్రీనాథ కవి నోట నానినవేల ఓనాడు
'సిరిగలవానికి చెల్లు - పదినారువేల ఆడవాండ్రు
తిరిపమునకు ఇరువురేల పార్వతి చాలు
'గంగని' విడువుమన్న కవిసార్వభౌముని
హృదయార్తి - అంతరంగమున
మెదలిందొక్కక్షణం
రెండు పదుల సంవత్సరాల వెనుక
బొక్కెననిండని వనితల
కన్నుల్లో కావేరి - గోదారుల వెల్లువలు
గొడ్డూ - గోదా, బిడ్డా - పాపల గొంతులు తడిపే
దారిలేక గొల్లుమన్న వారి వెతలు
గుండెల నిండా చిమ్మచీకట్లు - సర్కారుపుటల
కెక్కని బక్కజీవుల ఆవేదనల చిట్టాలు
నిర్మల వినీల ఆకాశాన మబ్బు తునకయి
మెరుపుల తొలి చిరువెలుగయి - తొలకరి
చినుకులు తానయి, దివినుండి భువికి దిగివచ్చె
గంగమ్మను తలకెత్తిన శ్రీ సాయి 'భగీరథుడయి'
అభయంకరుడయి సదాశివ శంకరుడయి
పల్లవి తా ఊపిరి పోసిన లీలామానుషునికి
నమోవాకమిదే ఆనందార్చనమిదే
మహాదేవ - మహానుభావ
గంగాధరా, పుట్టపర్తీశా ! .......
అన్యధా శరణం నాస్తి.........
త్వమేవ శరణం మమ ! .........

- ధనికొండ వెంకటేశ్వరి
Hyderabad, AP

# S. V. Tech Inc.

**SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES**
**143-02 45 Avenue, Flushing, NY 11355-3536**
**Tel: (718) 886 4077 Fax: (718) 886-7007**
**E-mail: svt2001@aol.com**

- **Hiring Skilled & Experienced Software Consultants**
  with more than one year Project experience in:
  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.

- We also Conduct Review / Fresh up Classes for **Interview Preparation and Placement** in some of the Technologies above.
- Competitive compensation with broad range of benefits **Including in-house training and continuing education.**

- H 1B - Visa processing.
- H 1B transfers / conversion to H 1 B for the qualified.
- **Green card** processing for right candidates.
- Attractive referral fee.
- **Self-starters** may earn over 70% of the billing.

> This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU

# American Express Financial Advisors Inc.

## Personal Financial Advice offered in the area of:

1. Estate Planning

2. Asset Management

3. Tax Management

Call today to arrange for a complimentary consultation to discuss your situation.
*Financial advice for changing times.*


**Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU**
61 South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**


AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

Member ASTA American Society of Travel Agents

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**
**Email: shanthitravel@hotmail.com**

**Hyderabad Office Relocation**
U.S. Tours & Travels, Street No. 5, 2nd Floor
Himayatnagar, Hyderabad - 500 029, India
P: (040) 658-9002, F: 9112, email: ustt1@aol.com
Shashidhar Sirkonda, Managing Director

AUTHORIZED AGENT FOR AIR INDIA, DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY, COURTEOUS & FULLY COMPUTERIZED SERVICE

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

Hours
Mon - Fri: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative